ఆంధ్రసచిత్రవారపత్రిక

2-5-80
[illegible]0 పైసలు





చుట్టాలున్నారు జాగ్రత్తలో
కృష్ణ. కవిత

సులభంగా జీర్ణమయే బియ్యపు సీరియల్ మీ పాప ఆహారానికి తెస్తుంది కొత్తదనం



మీ పాపకి 4 నెలలు వస్తే, అతని ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టండి అతనికి మొట్టమొదటగా ఉపయోగించతగిన ఘన పదార్థం నెస్టమ్ బేబీ సీరియల్, రైస్


జీర్ణం చేసుకోవడం సులభం

బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది

పలురకాలు

పాలతో నెస్టమ్‌ని యివ్వడం ప్రారంభించండి పాప పెరుగుతూ వుంటే ఆహారంలో నెస్టమ్‌ని ఉడకబెట్టిన పండ్లు, పండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు పప్పులతో పలురకాలుగా ప్రవేశ పెట్టండి

నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్



తయారుచేయడం సులభం!



ముందుగ మరిగిన వెచ్చని పాలు పోయండి	నెస్టమ్ చేర్చండి కలపండి.	తినిపించుటకు తయారు

NESTLE

SAA/FSL/N/1554/TEL



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938 – 1972]

శుక్రవారం : 2–5–'80

రవుద్రినామ సం. వైశాఖ బ విదియ

సంపుటము 73 : సంచిక 36

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 49-40


ఆరు మాసాల చందా రు. 24-70

విడి ప్రతి వెల 90 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



పాపం, దీనికి అమ్మా, నాన్నా లేరు
మనం పెంచుకుందామా!
టింకూలాంటి బాబు మీకు ఉన్నప్పుడు బట్టలు ఎంతోకాలం
ప్రకాశవంతముగా ఉండవు. అయినా ఫరవాలేదు. రీగల్ ప్రతి
ఉతుకుతో మీ బట్టలు ఎక్కువ ప్రకాశవంతముగా వుండేలా చేస్తుంది.
Regal
DETERGENT CAKE
రీగల్‌కు గల అధిక తెల్లదనాన్నిచ్చే
శక్తి మీ బట్టలను తళతళలాడే
తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా
చేస్తుంది రీగల్‌కు గల అధిక
నురుగునిచ్చే శక్తి బట్టలలోనికి
చొచ్చుకొనిపోయి ఎంతటి మురికినైనా
తొలగిస్తుంది రీగల్‌కు గల పొదుపు
శక్తి ఏ యితర డిటెర్జెంట్ సబ్బుకన్న
ఎక్కువ ఉతుకులు యిస్తుంది. రీగల్‌ను
మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా
చేసుకోండి
రీగల్
ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు

ముఖచిత్రం

4—4—80 తేదీ వెలువడిన మీ [మా] అందాల అభిమాన ఆంధ్రపత్రికను చూడగానే, మా ఇంటిల్లిపాది సంతోషించాము ముఖ చిత్రమునందు మీకుగల శ్రద్ధను బుజువు చేసుకొన్నారు.

పద్మావతి, మవులి, మధు, ఉమ, సుగుణ, వేణు, శీను, సుజాత, సరోజ, మాధవి [తాడిపత్రి]

కథలు

ఈ వారం [18—4—1980] పత్రిక ముఖ చిత్రమైన చంద్రమోహన్, కృష్ణ కుమారిల జంట పాటక లోకానికి కన్నులపంట. కథలలో హార్స్‌సెన్స్, మధురక్షణాలు కథలు చాలా బాగున్నాయి స్వయమవరం సీరియల్ వారం వారం పత్రికకై ఎదురు చూసేట్లు చేస్తోంది తిరుమల రామచంద్రగారి హైదరాబాద్ నోట్ బుక్ వారం వారం ఎన్నో విషయాలనుచెబుతోంది ఉపశ్రుతి ఒక్కోసారి కార్టూనిస్టుల కార్టూన్ల కన్న కూడా బాగా నవ్వు పుట్టిస్తున్నది సెంటర్ పేజి ఫోటో, ఈ వారం స్పెషల్, చాల బాగుంది.

టి. వి. శ్రీనివాసరావు, టి సత్యప్రసాద్ [అండలూరు]

• • •

ఉద్యోగం చెయ్యను చిన్న కథే అయినా దానిలో భావం మాత్రం చాలా బాగుంది డిగ్రీలుండి నిరుద్యోగులుగా బ్రతికేకన్నా, కుటుంబ భృతి కోసం, తనకాళ్లమీద తాను



నిలబడటం కోసం కిళ్లీ కొట్టు పెట్టుకున్నా ఫర్వాలేదు ఈ వారం కలర్ స్టిల్స్‌లో శ్రీదేవి స్టిల్ బాగుంది అది ముఖచిత్రంగా వేస్తే చాలా బాగుంటుంది డాక్టర్ దాశరథిగారి ముక్తకాలు కవిత చాలా బాగుంది సైన్స్—హేతువాదము—నాస్తికత్వము వ్యాసంలో విషయాలను ఇంకా విపులీకరించి వ్రాస్తే బాగుండేది ఈ వారం ముఖచిత్రంపై పత్రిక పేరు వ్రాసిన తీరు బాగాలేదు

వల్లభనేని హనుమయ్యచౌదరి [వడాలి]

• • •

18—4—80 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక చూస్తున్నకొద్దీ చూడాలన్నట్లు ఉంది ఈవారం మూడు కథల్లో మధురక్షణాలు, హార్స్‌సెన్స్ చాలా బాగున్నాయి వారం వారానికి జి వి జి గారి సినిమా విశేషాలు అద్భుతంగా, చూడముచ్చటగా ఉండి మా హృదయాల్ని దోచుకుంటున్నాయి

సుశీలాబుచ్చిబాబు,, దేవిరాజేశ్వరరావు [వరంగల్ జైల్]

11—4—80 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయముగా ఉన్నది రేపట్టిభయము, మలుపు కథలు చాలా బాగున్నాయి పాలాక్షునిడైరీ చదవాలనిపించింది సీరియల్స్ కూడ చాలా ఆసక్తికరముగా ఉన్నవి


పి లీలమ్మ బృందం [తాడిపత్రి]

శీర్షికలు

వూహలోని కొన్ని భాగాలని కానీ, పూర్తి విషయాన్నికాని అందుబాటులో ఉన్న విజ్ఞానంతో తప్పో, రైటో తేల్చడం అన్నింటా, అన్ని వేళలా సాధ్యపడకపోయినా ఆ వూహను సైన్స్ తప్పని నిరాకరించదు, ఒప్పు లని స్వీకరించదు అని కవనశర్మగారు రాశారు ఆ మాటలు యదార్థమే! కాని నాకు తెలిసి,, నేను గమనించిన ఒక యదార్థాన్ని చెప్తున్నాను ఇది వూహ మాత్రం కాదు అయితే ఇందులో నిజానిజాలు పరిశీలించడానికి, ప్రయోగాలు చెయ్యడానికి నాకు ఆర్థిక సహాయంలేదు. నేను గమనించిన విషయం— వెన్నెల రాత్రి మబ్బులుండకూడదు ప్రశాంతమైన వాతావరణంలో చంద్రుణ్ణి, సూక్ష్మదర్శిని [సంయుక్త] ద్వారా చూస్తే అతి స్వల్పంగా కదలికలుండడాన్ని గమనిస్తాం! ఇది దృష్టిదోషం కాదని నేను చెప్పగలను కావాలంటే ఇలా ఎవరైనా చూడవచ్చు! ఆ కదలికలకు కారణమేమిటి? శాస్త్రజ్ఞులు చంద్రుడి గమనాన్ని పరిశీలించారా? లేదా?

కె సత్యమూర్తి, అగ్రహారంవీధి [వీరఘట్టం]

(58వ పేజీ చూడండి)



ముద్దు తెచ్చిన ముప్పు !

• అమెరికాకు చెందిన ఇల్లినాయిస్ నగరంలో ఒకామెను ఓ యువ కాముకరాజు బలాత్కారంచేయబోతూ, ఆ చర్యలో ప్రథమ అధ్యాయంగా ఓ ఘాటైన ముద్దు పెట్టుకునే యత్నంలో వీధి కుక్కలా నాలిక పొడుగ్గా చాపి, విజృంభించేసరికి ఆ కోమలాంగి చప్పున్న అతని నాలుక ముక్క వూడేలా కొరికేసి, తప్పుకున్న వుమ్మేసిందట. మయకంలో పడి పోయిన ఆ కాముకరాజుని ఆసుపత్రిలో చేర్పి, అతని నాలుక ముక్కను తెచ్చి నేసి అతుకేసి, కుట్టేరట డాక్టర్లు— మరి ముద్దంటే మజాకా కాదు. యువకులారా! బీ కేర్‌ఫుల్!!

ఫాలాక్షుని డైరీ

కారు చౌక !

ఇంగ్లండుకు చెందిన ప్లిమత్ నగరంలో ఒక ఆసుపత్రిలో రోగుల నుంచి రక్తపు పరీక్షార్థం తీసిన రక్తాన్ని పరీక్ష కోసం కొన్ని మైళ్ళ దూరంలో వున్న ఒక పరిశోధన కేంద్రానికి పంపుతున్నారట. ఇలా పంపడంలో ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల చాలా ఆలస్యమవుతోందని పావురాలను పెంచి, ఆ పావురాల కాళ్ళకు పరిశోధన చేయాల్సిన రక్తాన్ని చిన్న సీసాలలో పోసి, ఆ సీసాలు కట్టి పంపుతున్నారట. ఇలా చేయడం వల్ల వేగంగా పని కావడమే గాక, చాలా చౌకగా కూడా అవుతోందట— నిజమే కదా !! కారుకి బదులు పావురాలయినప్పుడు కారు చవకే !!

టెన్నిస్ ఆటగాని ఆదాయం !

అమెరికాకు చెందిన టెన్నిస్ ఆటగాడు జాన్ మెకన్రో అనే అతను తన ఆట వల్ల పోయినేడు, రెండు కోట్ల రూపాయలు ఆదాయం చేసుకున్నాడట. అయ్యో! చదువుకు తప్ప ఏ కళకయినా కళను బట్టి కాసులు కురుస్తాయి. చదువుకున్నవాడికి జీతం కొలమానమే!! డోన్ట్ బీ డెస్పరేట్!!

అస్థిపంజరాల ఎగుమతి !

మన దేశం ఏడాదికి నాలుగు వేల అస్థిపంజరాలు, ఐదువేల కపాలాలు విదేశాలకు ఎగుమతి చేస్తోందట. అమెరికా, ఆస్ట్రేలియా వంటి రాష్ట్రాలు మన దేశపు అస్థిపంజరాల మీద, కపాలాల మీదా పిచ్చ మోజు చూపిస్తున్నారట. మనదేశపు మనుష్యుల కన్నా అస్థిపంజరాలూ, కపాలాలూ ఎక్కువ అందంగా వుండవచ్చునా?

చీర కట్టిన ఆర్. ఐ !

కండియూరు అనే వూర్కులో రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పని చేస్తున్న ఆరుమైలాజర్ అనేఆయన్ని తంజావూరుకు చెందిన ఓ గ్రామానికి బదిలీ చేశారట. జనవరి 23 వ నాడాయన ఆ వూరిలో డ్యూటీలో చేరారట. ఆయనకు జనవరి జీతం, ట్రాన్స్ఫరు బిల్లు వగైరాలు ఎన్నిసార్లు రాసుకున్నా రాలేదట. దాంతో కొత్త వూరిలో కుటుంబం నడపడం కష్టమై ప్రభుత్వానికి తన నిరసన తెలుపుతూ ఆఫీసుకి చీర కట్టుకుని, భార్యను, ముగ్గురి పిల్లలను కూడా ఆఫీసుకే తీసుకు వెళ్లి కూర్చో పెట్టుకుని, జీతం వచ్చేవరకు ఇంతే అన్నాడట దాంతో ఆ ప్రదేశపు తాసిల్దారు గారు కలుగజేసుకుని వెంటనే అయనకు రావాల్సిన డబ్బులు లెక్క చూసిచ్చేసి, "బాబ్బాబూ చీర విప్పి నీ బట్టలు వేసుకో!" అన్నారట.

అరబ్బులలో కన్యాశుల్కం !

అరబ్బు దేశాలలో పుత్రరత్నాలను కన్నతల్లి దండ్రులు కుమిలి పోతున్నారట. వారికి పెళ్ళిళ్ళు చేయలేక అక్కడి సంప్రదాయం ప్రకారం పెళ్ళికి మగపిల్లవాని తండ్రి కట్నం ఇచ్చుకోడమే గాక, నాలుగురోజుల పెళ్ళి ఖర్చు కూడా భరించాలిట. ఆ తాహతు లేని తలిదండ్రుల కొడుకులు విదేశ స్త్రీలను గబగబ పెళ్లాడేస్తున్నారట. అబూదాబి అనే వూరిలో ఇలా కట్నాలు మరీ పేట్రేగిపోతున్నాయట. అక్కడ ఇరవై ఏడు వేల డాలర్లు కట్నంగా ఇచ్చి నాలుగురోజులు పెళ్ళికే సుమారు మరింత ఖర్చు పెట్టాలట. దాంతో ఇండియా, పాకిస్తాను దేశపు అమ్మాయిలకక్కడ మంచి గిరాకీ పుడుతోందట.

లేడీ డాక్టర్‌కి జైలు !

సౌత్ ఢిల్లీలో కిరన్‌శర్మ అనే ఓ ఎమ్మే విద్యార్థిని తనకు గర్భస్రావం చేయమని డాక్టర్ గోజియా అనే ఆవిడను కోరితే, ఆవిడ ఒప్పుకుని అంత పనీ చేసిపోయి, కుదరక, పరిస్థితి విషమించిన సమయంలో ఆమెను రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలిస్తూ వుండగా చనిపోయిందటా కిరన్‌శర్మ. ఈ కేసును విచారించిన చట్టం, డాక్టరు గోజియాకు రెండేళ్ళ కారాగార శిక్ష, ఆమెను ఆసుపత్రికి తీసుకువచ్చిన ఇద్దరు వ్యక్తులకు చెరో ఏడూ శిక్ష విధించిందట.

తైవాన్ ఆధిక్యత !

ప్రపంచదేశాలలో అధికంగా సినిమాలు చూసే దేశం తాయ్‌వాన్‌అట. అక్కడతేలిన లెక్కల ప్రకారం ప్రతిఒక్క పౌరుడూ [ఆడవాళ్ళు కూడా పౌరులలెక్కే కదా!] సంవత్సరానికి అరవై ఆరు సినిమాలు చూస్తాడట. కనీసం నెలకు ఐదు సినిమాలకన్నా ఎక్కువే!!

ఎవరికి చెందాలి !

మద్రాసు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుపని చేసే సరోజ అనేఆమెను ఆమె భర్త శేఖర్ పుద్యోగం మానేసి తనతోనే వుండమన్నాడట. అతను జోలారు పేటలో రైలు ఇంజను డ్రయివరుగా వున్నాడట. వారికి ఏళ్లార్ధం పిల్ల కూడా వున్నదట. ఆమె చక్కని ఉద్యోగం వదలి రావడం వివేకంకాదని చెప్పినందువల్ల అతను కోపంతో విడాకుల దర్ఖాస్తు పెట్టి పిల్ల తనకి చెందాలని కోరితే, మేజిస్ట్రేటు కోర్టులో అతని పరాన్నే తీర్పు వచ్చిందట. దాంతో ఆమె హైకోర్టుకు దాఖలు చేసుకుంటే జడ్జి గారు కేసు విని, ఆ పిల్ల తల్లితోనే వుండాలని తీర్పు ఇచ్చారట.

సీరియల్

జీవనగంగ

సుధాగౌతమ్

(10 సంచిక తరువాయి)

ఇంట్లో పరిస్థితులు రాను రాను విషమించిపోయి మరీ అసహ్యమనిపిస్తున్నాయి అపర్ణకు.

రవినీ, రజనినీ చీటికీ మాటికీ కించపరచడం, చీదరించుకోవడం, దెప్పిపొడవడం ఎక్కువైంది శ్రీధర్‌కి. అసలు వారి పొడే అతనికి గిట్టేదికాదు 'వారి నెలాగైనా బయటికి తరిమెయ్యాలని అతను చేస్తున్న చర్యలు' అని అపర్ణకు జరిగే సంఘటనల ద్వారా బానే అర్థమవుతోంది.

శ్రీధర్ మనసంతా గుప్పెడు తన సంపాదన మీదుంది తన 'జీతాన్ని' తను అతని చేతిలో తెచ్చిపడవేస్తే ఏవగొతుంది? తను మొదట్నే చెప్పిందిగా, రవీ, రజనీల చదువయ్యేదాకా, డబ్బు తనకు కావల్సి ఉంటుందని అప్పుడు తను కట్నం కానుకల కోసంగానీ, తన సంపాదన కోసంగానీ చేసుకోవడం లేదన్నాడే! ఆ కబుర్లు తను నమ్మింది.

ఇప్పటి అతని ఈ ప్రవర్తనకి అర్థం ఏమిటి?

పెళ్ళయినాక కిక్కురుమనకుండా, ఆడది కాబట్టి పడి ఉంటాననా? తన అధికారం చెలాయించవచ్చుననా?

'ఆడదాని 'ఆత్మ' కొద్ది కొద్దిగా 'మేల్కొని' స్వంతంగా ఆలోచించుకుని నిర్ణయాలు తీసుకునే స్థితికి వస్తున్న కాలమిది' అనే సత్యం శ్రీధర్‌కి తెలియదా?

చీరలు మార్చినట్టు, విదేశాల్లోలాగా భర్తల్ని మార్చెయ్యలేకపోయినా, కనీసం భర్త పెట్టే బాధల్ని సహించలేక, తమను తాము వంచించుకోలేక, 'విడాకులు' కోరి బంధవిముక్తి పొందుతున్నారు మన దేశపు స్త్రీలు ఇప్పటికైనా ఆ విషయం తెలియని వాడా అతడు. తెలిసీ యిలా చేస్తున్నాడంటే అతని భావనేమిటి? ఇన్నాళ్ళూ ఊరికే ఉన్న అపర్ణలో ఏదో నిర్ణయం చోటు చేసుకొంటోంది ధర్మాధర్మాల్నూ, న్యాయాన్యాయాలూ, స్వార్థం. కర్తవ్యం, ఒకదానితో ఒకటి పోటీలు పడి ఆమెలో తుఫాను రేపాయి. ఆమె హృదయం, ఆమె మనస్సూ ఏ నిముషానైనా బ్రద్దలయ్యే లావాతో నిండిన అగ్నిపర్వతంలా ఉన్నాయ్.

* * *

అంతవరకూ మౌనం వహించిన 'అపర్ణ' ఇప్పుడు అడపా దడపా మాటా మాటా అంటోంది. ఒక్కొక్కప్పుడు చినికి చినికి గాలివానలా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్ని కలకాలం భరించడం కష్టమనిపించింది.

శ్రీధర్ నడవడి తన మనసును పూర్తిగా

జరిగిన కథ-: 4 గులాబీకి ముళ్ళుందుకుంటాయి' అన్నసమస్యను డాక్టర్ సిలిష్, సిస్టర్స్ దీనా, పాతివ్రాలతో అపర్ణ చర్చిస్తూండగా, ఆబార్షన్ అయిన ఒకామెను ఆమె తల్లి అక్కడకు తీసుకువస్తుంది. కట్నం బాకీవడ్డ కారణంగా ఆమె భర్త తంతే ఆ విధంగా జరిగిందని చెబుతుంది. ఆమెను ఆపరేషన్ చేసికాపాడిన అపర్ణ ఆలోచనలు గతంలోకి పరుగెడుతాయి తాలూకా గుమాస్తా పరంధామయ్య, విశాలాక్షిలకు అపర్ణ, రవి, రజని సంతానం. అన్నింటిలోను ముందుండే అపర్ణను ఉన్నపొలం అమ్మి మెడిసిన్‌లో చేర్పిస్తాడు పరంథామయ్య. అనుకోని విధంగా పరిచయమైన డాక్టర్ శ్రీధర్, అపర్ణ మనస్సులో చోటు చేసుకుంటాడు. అపర్ణ ఆశయాలను, బాధ్యతలను స్వీకరించి, పెండ్లి చేసుకొంటానని ఆమెతో చెప్తాడు శ్రీధర్. శ్రీధర్, అపర్ణల పెళ్ళి అయిన అనంతరం పరంధామయ్య మరణిస్తాడు. ఆ తరువాత శ్రీధర్‌లో వచ్చిన మార్పును చూసి సహించలేకపోతుంది అపర్ణ.

గాయపరచింది తనూ ప్రేమకన్న శ్రీధర్ మూర్తి కొద్ది కొద్దిగా కరిగి పోతోంది. చలువరాతిలో మలచిన గ్రీకు సోల్జర్‌లా, అందంగా ఉంటాడని ఊహించుకుంది అతడి రూపాన్ని కానీ మైనపు ముద్దలా కరిగిపోతూ ఉంది అతని ఆదర్శాల పొరలు. వ్యక్తిత్వపు ప్రభువులు

శ్రీధర్‌ని అంత సామాన్యుడిగా తను ఊహించలేదు. శ్రీధర్‌లోని ఈ అల్పత్వాన్నీ, స్వార్థాన్నీ తను సహించలేదు. అలాంటి శ్రీధర్ జీవితం గడపడానికీ, తోబుట్టువులకు ద్రోహం చేయడానికి మనసు ఒప్పుకోవడం లేదు.

ఇప్పుడు తాను మూడు నెలల గర్భవతి ఇలాంటి మానసిక క్షోభ ఆరోగ్యానికి మంచిది కాదు. శ్రీధర్ స్వార్థపు ఛాయలు నీడ తన బిడ్డపై పడకూడదు

ఇప్పుడు తను చేయవలసింది ఏమిటి? శ్రీధర్‌తో రాజీపడి ఆత్మవంచన చేసుకుని, మనసుకు విరుద్ధంగా, క్షణ క్షణానికీ మానసిక వ్యధకు గురి ఔతూ, తోబుట్టువులను నీడలేని వారిగా గాలిలో వదిలేసిన ఆవేదనను అనుభవిస్తూ, మాట నెరవేర్చుకోలేక తండ్రికిచేసిన ద్రోహానికి కుమిలిపోతూ, క్షణ క్షణానికి నరకయాతన అనుభవిస్తూ శ్రీధర్‌తో యిష్టంలేని సంసారాన్ని ఈదడమా?

లేక తనను మాయమాటలతో వంచించి, ముగ్గురి బ్రతుకులకి అర్థం లేకుండా చేసి, కేవలం తన డబ్బుకోసం తనను పెళ్ళాడిన శ్రీధర్‌లోని స్వార్థాన్ని గుర్తించి, బ్రతుకులో అన్నివిధాలా చెడినా, కనీసం ఆత్మవంచన చేసుకోకుండా తమ్ముణ్ణీ, చెల్లెల్నీ ఓ దరికి చేర్చి, తండ్రికిచ్చిన మాట నిలుపుకుని, ఆ తృప్తితో బ్రతకడమా?

మొదటిది తనస్వార్థం! రెండోది త్యాగం!

లేదు లేదు. ఆత్మవంచన చేసుకోలేదు తను. స్వార్థంతో కళ్ళు గప్పి, కలబొల్లి ఆదర్శాలు వల్లించి, తనను మోసం చేసి, ఆ స్వార్థం కోసం తన ఆదర్శాలనే మరువగలిగాడు. శ్రీధర్ మారిపోగలిగాడు. కాని అదే స్వసుఖం కోసం, స్వార్థపరుడైన శ్రీధర్ స్వార్థానికి బలియై తన ఆదర్శాన్ని వదులలేదు తను అది తన స్వభావానికే విరుద్ధం! తను శ్రీధర్ అంతటి బలహీనురాలు కాదు. తను తన

ఆదర్శం, కర్తవ్యం, మాట కోసమే జీవిస్తుంది

*　　　*　　　*

నెల జీతం అందగానే యింటిలో ఎదిరించాల్సిన పరిస్థితుల్ని తలుచుకుంటూ యింట్లో అడుగు పెట్టింది అపర్ణ

అప్పటికే శ్రీధర్ యింటికి వచ్చి ఎక్కడికో ప్రయాణమౌతున్నాడు. అసలు కొద్ది రోజుల్నుంచీ వారిద్దరి మధ్య మాటలు లేవు ఈ మధ్యన శ్రీధర్ రవిపై చేయి చేసుకున్నప్పట్నుంచీ, యింట్లో వాతావరణం చాలా గంభీరంగా ఉంది

ఒకరి మొహాలొకరు చూసుకోవడంలేదు. ఒకరితో ఒకరు మాట్లాడడంలేదు. రజనీ, రవీ శ్రీధర్ కంట బడడం కూడా మాను కున్నారు.

మౌనంగా యింట్లో అడుగు పెట్టిన అపర్ణ, పర్సుతీసి టేబుల్ పై పెట్టి బాత్ రూంవైపు పోబోయింది. ఆ రోజు రెండు ఆపరేషన్లు, అదీ మేజర్ ఆపరేషన్లు అటెండ్ కావడం వల్ల చాలా అలసటగా వుంది.

"అపర్ణా! నాకో రెండువందలు కావాలి. జీతం వచ్చివుంటే యిలా యివ్వు. నేను ఎక్జామినేషన్ డ్యూటీ మీద అర్జెంటుగా మద్రాసు వెళ్ళాలి."

"మీ జీతం వచ్చిందనుకుంటాను" చాలా సాధారణంగా ఉంది ఆమె మాట్లాడిన ధోరణి.

ఆ మాటల్లో అతని 'అహం' దెబ్బతింది.

"అంటే నా జీతం డబ్బులు ఉంచుకుని నిన్నడుగుతున్నాననా మాట" అతడి కంఠం లోని ఉక్రోషాన్ని ఆమె గమనించింది

"నా జీతంతోపాటు మీదీ తప్పక వచ్చి వుంటుందని నాకు తెలుసు శ్రీధర్. వచ్చిందనీ తెలుసు. అలాంటప్పుడు, అంతా మీరే తీసుకెళితే, యిల్లెలా గడవాలి?"

"ఇంటిమీద అంత అక్కర ఉన్నవాళ్ళు, అడ్డమైన వారినీ యింట్లో చేర్చి సంపాదన నాశనం చేసుకోరు."

"మీరంటున్నది ఏమిటి?" ఆమె కంఠం ఆవేశంతో వణుకుతోంది.

"నేనేం లేనిమాట అనలేదు అపర్ణా! నువ్వెవాడైతే నానాని వయ్యావో ఆనాడే నీకు సంబంధించిన సమస్త వస్తువులమీదా నాకు హక్కూ, అధికారం ఉన్నాయి. నన్ను రెచ్చగొట్టక జీతం యిలా యిచ్చెయ్..." ఏ తొణుకూ లేకుండా అన్నాడు.

అపర్ణకి ప్రపంచమంతా ఆగకుండా గిరి గిరా తిరుగుతున్నట్టయింది.

"నేను యివ్వకపోతే?" సవాలు చేస్తున్నట్టుంది ఆమె కంఠం.

సర్దుతున్న సూట్ కేస్ ని అలానే వదిలేసి... "యివ్వకపోతే ఎలా తీసుకోవాలో నాకు తెలుసు" అంటూ ఆమె పర్సు తీసి నోట కట్టను తీసుకొచ్చి సూట్ కేస్ లో వేశాడు.

అపర్ణ క్షణం స్తబ్ధురాలై పోయింది. అప్రతిభురాలై నిలబడి పోయింది. తను చూస్తున్నది శ్రీధర్ నేనా? అతడు చేసిన పనేమిటి?

అపర్ణకి చాలా అసహ్యం వేసింది.

శ్రీధర్ యింత హీనమైన పని చేశాడు. ఏ పురుషుడూ చేయరాని హేయమైన పని! చివరికి యిదీ శ్రీధర్ నిజస్వరూపం! తా నెటువంటి వాణ్ణి నమ్మింది? ఇక వాళ్ళ తరం ఏమిటి?

ఇన్నాళ్ళుగా మానసికంగా క్రుంగిపోతూ, హృదయ సంఘర్షణకు లోనౌతుంటే రవీ రజనీల దీన పరిస్థితి చూసి కూడా సహించి వడివుంది. కనీసం శ్రీధర్ ఏనాటికైనా మారకపోడని. కానీ రోజు రోజుకూ పరిస్థి



తులు వినమిస్తున్నా కాని, చక్కబడే సూచనలు కనబడ్డం లేదు

ఇలా ఒకరొకరు అర్థం చేసుకోనప్పుడు, ఒకరి భావాలకు మరొకరు గౌరవం యివ్వనప్పుడు, కనీసం ఒకరినొకరు మనుష్యుల్ని మానవత్వంతో చూడలేక పోయినప్పుడు, మనుష్యులు బావిలోని కప్పలలాగా దూరదూరంగా వున్నప్పుడు కలిసి వుండడంలో అర్థం లేదు ఇలా వున్నా అది 'అతుకు' ఔతుందే కానీ తాను కోరిన 'బ్రతుకు' కాదు ఆమెలో ఆవేశం కట్టలు తెంచుకుంటోంది తను అతనితో రాజీకి రాలేదు వచ్చినా, తనను 'డబ్బు సంపాదించే యంత్రం'లా చూస్తూ, తన సరదాలు విలాసాలు చూసుకుంటాడు కానీ, తానుమాత్రం సంతోషంగా వుండలేదు. తోడబుట్టినవార్ని దిక్కుమాలినవారిగా చేసిన తనకు సంతోషం ఎలా వస్తుంది?

శ్రీధర్‌లో 'స్వార్థం' పెరుకుపోతోంది. స్వార్థమనేది మనిషి హృదయంలో తొంగి చూడకూడదు. చూపిందా, అది ఎలాటి కరాళ రూపాన్ని తీసుకుంటుందో, ఎంత మందిని బలి తీసుకుంటుందో చెప్పడం కష్టం తను శ్రీధర్‌ని మానవత్వాన్ని, మంచి హృదయాన్ని ప్రేమించింది. కానీ, అతనిలో ఇంత స్వార్థం, కసాయితనం ఉందని తెలిసి వుంటే యింత అనర్థం జరిగివుండేది కాదు తనుకన్నకలలు పూర్తిగా చెదిరిపోయింది. తను కట్టుకున్న ఆశలు ముక్కలై పోయాయి.

తను శ్రీధర్ యొక్క ఈ వికృత రూపాన్ని జీవితాంతం భరించలేదు.. అన్ని విధాలా మనోవ్యధకు గురియైన ఏ ఆత్మహత్యో చేసుకుని తీరుతుంది తన సెంటిమెంట్స్ దెబ్బతిన్నాయి ఇక అతనితో తనకు పనిలేదు. శ్రీధర్ స్వార్థానికి మూడు నిండు ప్రాణాలు బలి కాకూడదు. ఇక తన నిర్ణయం మారదు.

"శ్రీధర్, మీకు ఆ డబ్బు ముఖ్యమో, మేము కావాలో తేల్చుకోండి. మీరు మారకపోరనే ఆశతో యిన్నాళ్ళు ఈ అవమానాలూ, అంతీయూ భరిస్తూ వచ్చాను. యిక నాలో ఓపిక నశించింది నేను ప్రేమించింది... ఈ శ్రీధర్‌ని కానేకాదు ..." ఆమె కోపంతో ఊగిపోతోంది.

"ఇప్పటికైనా మించిపోయింది లేదు. మీరు మనసు మార్చుకునేలా వుంటే ఆ డబ్బు మీరే పర్సులో పెట్టెయ్యండి జరిగింది మరచిపోయి మామూలుగా జీవిద్దాం. కొత్త అధ్యాయం ప్రారంభిద్దాం..." ఆమె చెప్తూ పోతూవుంది "చివర మీరు నా కిచ్చిన మాటలు మరచిపోకండి. మీరు చదువూ, సంస్కారం లేనివారు కారు. వివేకం లేనివారు కారు. మీరిలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు..."

శ్రీధర్ ఉలుకూ పలుకూ లేకుండా, అపర్ణ చెప్పింది తనకు కానట్టు, హోల్డాల్ సర్దడానికి పూనుకున్నాడు.

అపర్ణలో ఆవేశం కట్టలు తెంచుకుంది. ఒక్క అంగలో సూట్ కేస్ దగ్గరకు చేరుకుని అందులోని డబ్బుల తీసుకుంది. అంతే! ఆమె చెంప ఛెళ్ళుమంది! ఆమె అపర కాళిలా విజృంభించింది.

"శ్రీధర్, నీవు యిన్నాళ్ళూ స్వార్థంగా ప్రవర్తించినా, మనిషివే ననుకున్నాను. ఈనాడు నీలోని 'పశువు' బయటపడ్డాడు. నాకీ పశువుతో కాపురం చేసే ఖర్మగంగా నేను మారలేను. కట్టుకున్న దానిమీద చేయి చేసుకునే భర్తతో కుక్కిన పేనులా గత్యంతరంలేక, ఏ దిక్కూలేని ఆడది కాపురం చేసుకుని బానిసలా పడి ఉంటుందేమో కానీ, చదువూ సంస్కారం గల ఏ ఆడదీ, అతణ్ణి భర్తస్థానాన నిలుపుకుని గౌరవించలేదు. ప్రేమించలేదు

ఇన్నాళ్ళు నా సహనాన్ని పరీక్షించావు.. చిన్ని హృదయాన్ని గాయ పరిచావ్.. స్త్రీ భర్త తోడిదే లోకమనుకునే రోజులు పోయాయి శ్రీధర్! ఆమెలోని 'ఆత్మాభిమానం' దెబ్బతిని మేల్కొనాలే కానీ... ఇక అడ్డేమీ ఉండదు..." ఆమె ఆయాస పడుతోంది.

"ఇక నేను నీతో కలిసి జీవించలేను శ్రీధర్. నీ దారి నీది నా దారి నాదీ. ఇది ఉద్రేకావేశంలో నేను చెబుతున్న మాటలను కోకు ఇన్నాళ్ళుగా ప్రతి నిముషమూ, ఆలోచించి తీసుకున్న నా తుది నిర్ణయం. ఈ నాటితో నీకూ నాకూ సంబంధం తీరిపోయింది. ఇక ముందు నీ జీవితానికి నేనే విధంగానూ అడ్డురాను.

నేను వెళ్ళిపోతున్నాను శ్రీధర్ ఇద్దరు పసివాళ్ళకు బ్రతుకు బాట చూపడానికి, ఇద్దరి భవిష్యత్తులకు జీవం పోయడానికి పోతున్నాను. నా కర్తవ్యం వైపు, నా ఆదర్శాలవైపు పోతున్నాను. ఇక నీకు పుట్టబోయే 'బిడ్డ'మీది హక్కులు నిర్ణయించుకోడానికే మనం కలుసుకునేది. కాన్నీ ఏ విధంగానైనా మళీ వస్తానని మాత్రం కలలో కూడా అనుకోకు..." విసుక్కున తిరిగి వెళ్ళిపోయింది.

ఇదంతా గుమ్మం వెనకాల నిలబడి చూస్తున్న రవి రజనిల గుండెలు భయంతో కొట్టుకోసాగాయి. అక్క పరిస్థితికి కన్నీరు కారుస్తున్నారే గానీ... ఏమీ చేయలేని నిస్సహాయులు.

* * *

తను చేసిన పని పెద్ద పొరపాటుగా అనిపించలేదు అపర్ణకి శ్రీధర్ యిలా తన ఫీలింగ్స్‌తో, సెంటిమెంట్స్‌తో చెలగాట మాడతాడని తను కలలో కూడా భావించలేదు.

శ్రీధర్ చర్యలని నిప్పడప్పుడు మరచిపోయి, రవి, రజనీలని సర్దుకునేలా చెప్పాలని భిన్నమార్గ ప్రయత్నించింది ఆమె. పాపం వాళ్ళు ఏ తప్పూ చేయకుండానే శ్రీధర్ మాటల్నీ, అవమానాల్నీ సహిస్తూనే ఉన్నారు. వాళ్ళకేమని చెబుతుంది తను? చెప్పినా వారి హృదయాలు ఎంత గాయపడతాయి. చేయని తప్పులకు వారు మానసికంగా శిక్ష అనుభవిస్తున్నారు

శ్రీధర్ విషయంలో తనెంత పొరపాటుగా అర్థం చేసుకుంది. మొదట్నుంచీ అతడు తన భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తూ, చిలిపి కానీ తననుండి ఆశించనట్టు నాటకం ఆడి, తన తండ్రికి సంతోషం కలిగించేలా తనను పెళ్ళాడాడు. తన తండ్రిని మోసం చేశాడు.

అలా అనవసరంగా డిసిషన్ తీసుకుని పెళ్ళాడకుంటే బాగుండేది. అపర్ణ ఆలోచిస్తూనే ఉంది,

అసలు రవి చదువూ, ఉద్యోగం సెటిలో ఐన పిమ్మట తను వివాహం చేసుకోవాలనే అనుకుంది. రజని విషయం అప్పుడు రవి చూసుకుని ఉండేవాడుకానీ, శ్రీధర్ తీయటి మాటలకీ కల్లబొల్లి ఆదర్శాలకీ మోసపోయి తొందరపడి పెళ్ళాడింది.

ఆ తర్వాతనే శ్రీధర్ స్వరూపం బయట పడజొచ్చింది.

తన చెల్లెలు, తమ్ముడి విషయంలో అతడి ఆదరణా, ఆప్యాయతా రోజు రోజుకీ మాయమై పోతూవచ్చాయి. తండ్రిపోయిన తర్వాత, రజనీ, రవిల ఉనికినే భరించలేనివాడుగా తయారయ్యాడు. కట్నం జోలికి పోని శ్రీధర్ తన సంపాదనంతా అతని చేతిలోనే పెడతాననుకున్నాడు. మొదట్లో వొద్దని నాటకమాడినా, తర్వాత భార్యగా అణగి పడివుండి, ఇక చేసేదిలేక, వేరు గత్యంతరం లేక అతడు చెప్పినట్టే పడి ఉంటా ననుకున్నాడు. కానైతే, ఏ ఆశతో తండ్రి తనను శ్రీధర్ చేతిలో పెట్టాడు? ఏ ఆశతోటే తన ప్రాణాలు వదిలాడు?

ఈనాడు రజనీ, రవిలను మధ్యలోనే తను వదిలేస్తే వారి గతేమిటి? తండ్రికి తనిచ్చిన మాట విలువేమిటి?

శ్రీధర్ మారిపోయాడు. తనెందుకు మారాలి? తన ఊహల్లో మలచుకున్న ఉన్నత సంస్కారవంతుడైన శ్రీధర్ రూపం లోంచి ఈనాడిన్ని మచ్చలు బయటపడుతుంటే తను భరించలేదు ఆత్మవంచన చేసుకుని, తండ్రికి యిచ్చిన మాట మరచి, యిద్దరు పసివాళ్ళని వాళ్ళ బ్రతుకులమీద వదిలెయ్యలేదు తను.

బర్త్ డే

నిజంగా
చావంటే నా కెంత ప్రేమ!
నా చావు
కోలాహల కలకలంతో వస్తుంది.
పుష్పకంత అందంగా నవ్వుతుంది
హఠాత్తుగా తటిత్తులా మెరుస్తుంది.
చల్లగా వ్యాపిస్తుంది.
మీలాగా
అడుగడుక్కీ
దినం దినం క్షణం క్షణంగా రాదు.
కన్నీళ్ళూ, నిట్టూర్పులూ ఉండవు.
కమనీయ
తపనీయ కావ్యం
ఆఖరు పేజీలా ముడుచుకుంటుంది.
క్యాలెండర్లు
నా జన్మదినాన్ని ప్రకటిస్తాయి.

— ఎస్. గోపి

కాంచనగంగ

తన చదువుకోసమే, వారికున్నదా కాస్త ఆస్తిగా వుండే రెండెకరాల భూమినీ, యింటినీ అమ్మేశాడు తండ్రి. ఎందుకని? అక్కగా ఆదుకుని వారినేదో ఉద్ధరిస్తానని. ఈనాడు తను వారికి విలువ నీడా, ఆధారం లేకుండా చెయ్యడం, ఏలాటి న్యాయం?

సంఘం దృష్టిలో, భర్తనీ, సంసారాన్నీ వదులుకుని పోవడం అహంకారమే కావొచ్చు. కానీ ఆ సంఘం ఈనాడు అనాథలయిన తన తోబుట్టువులకు నీడ నివ్వగలదా?

తను శ్రీధర్ నుండి వేరు రావడం తప్పేం కాదు. తనను తను సమర్థించుకుంది అపర్ణ.

తను వచ్చేస్తుంటే చీమకుట్టినట్టయినా లేదు అతనికి. అందులోనూ తను గర్భిణి. అందుకైనా మెత్తబడలేదా మగ మనసు అలాంటప్పుడు, అలాంటి వాడిని పట్టుకుని వ్రేలాడ్డం నిరుపయోగం. ఎంతసేపూ తన సంపాదనని ఆశిస్తూ, లెక్క కడుతూ ఉండే వాడు తనకేమాత్రం విలువ నివ్వగలడు? తనవర్థం చేసుకునే మనసే ఉంటే, అర్థం చేసుకున్ననాడు తప్పకుండా తన జీవితంలోకి మరలా తన్ను కోరుకుంటాడు. లేకపోతే ఎవరిదారి వారిదే!

ప్రతిరోజూ మీరా జవాబు కోసం ఎదురు చూస్తూ వుంది. తనే మీరాకి వ్రాసింది. మీరా తన క్లాస్‌మేట్ బెంగళూరులో నర్సింగ్ హోం రన్ చేస్తూంది. భర్త హెచ్. ఎమ్. టి. లో చీఫ్ ఇంజనీరు. తన పరిస్థితులన్నీ వ్రాసి, తనకేదైనా జాబ్ చూడమంది కొద్ది కాలమైనా శ్రీధర్‌కి దూరంగా ఉండాలన్న అభిప్రాయంతో అలా చేసింది.

మీరా తన పరిస్థితులకి సానుభూతి చూపుతూ ఉత్తరం వ్రాసింది. బెంగళూరు లోనే సెంట్ మార్తాస్ హాస్పిటల్లో టెంపరరీగా ఉద్యోగం చూసింది. ఆ తర్వాత కావలిస్తే పర్మనెంట్ చేసుకోవచ్చని వ్రాసింది. చివరకి తన పలుకుబడి నుపయోగించి ఉద్యోగం సంపాదించింది. ఇక తన నిర్ణయానికి తిరుగులేదు!

రజనీ, రవిల పరీక్షలు కూడా ముగిశాయి కనుక, చదువు మధ్యలో ఆటంకం కలుగుతుందన్న బాధలేదు.

* * *

బెంగళూరు వచ్చిన అపర్ణ, మీరా యింటోనే వారం రోజులుంది. మీరా అన్ని విషయాలూ తెలుసుకుని చాలా బాధ పడింది.

అపర్ణ ఉద్యోగంలో చేరింది. రజనీ, రవీ కూడా చదువులు కంటిన్యూ చేస్తున్నారు.

ఆరు నెలలు గడిచిపోయాయి. శ్రీధర్ తన తప్పు తెలుసుకుంటాడనీ, మరలా తనని రమ్మని వ్రాస్తాడనీ, రోజూ ఎదురు

చూసేది. మీరా ఏదో పనిమీద వెళ్ళినప్పుడు హైదరాబాద్‌లో శ్రీధర్‌ని చూసిందట. చెప్పింది అతడిలో ఏ మార్పూ లేదనీ ఖుషీగానే ఉన్నాడనీ, అసలు విషయం పొరబాటున కూడా ఎత్తలేదనీ చెప్పింది.

అలాంటి వ్యక్తి కోసం బాధపడడంలో అర్థంలేదు. శ్రీధర్ తన కమలాకర బంగారు చిలక కోసం గాలం వేస్తూ ఉండవచ్చు. తనపట్ల చేసిన పొరపాటు మరి చేయడు. ఈసారి అంతా ముందే రాబట్టుకునే తర్వాత పెళ్ళి చేసుకోవొచ్చు. ఎందుకో ఆలోచించినంతా అసహ్యం వేస్తోంది అతన్ని.

బాబు పుట్టాడు అప్పుడే. బాబు తన జీవితంలోని ఆశాకిరణం. బాబుని తను ఉన్నత సంస్కారవంతుడిగా తీర్చిదిద్దాలి. వాడు తన తండ్రిలా కాకూడదు. అదే తన ధ్యేయం.

అంతవరకూ తనకు చేయూతనిచ్చిన మీరా, భర్తతోపాటు అమెరికా వెళ్ళిపోతోంది.

మీరా కలవారి బిడ్డ. భర్త యింకా డబ్బున్నవాడు. ఇద్దరూ కలిసి పై చదువులకై అమెరికా వెళ్తున్నారు. వీలు కుదిరితే అమెరికాలోనే సెటిల్ ఐపోవొచ్చు. అందుకే తన నర్సింగ్‌హోంని అవర్లకి వదిలివెళ్ళింది, బిల్డింగూ, ఎక్విప్‌మెంటుతో సహా. మీరా తనకు ఈనాటి జీవితాన్ని ప్రసాదించింది.

వృత్తి విషయంలో మాత్రం తనను దురదృష్టం వరించలేదు. నర్సింగ్ హోం నడిపిన సంవత్సరంలోనే, సిటీలో మంచి చేయివాసి ఉన్న డాక్టరుగా పేరు సంపాదించుకుంది. ఎంత పెద్ద ఆపరేషన్ ఐనా విజయవంతంగా చేస్తుందనే పేరు సంపాదించుకుంది తను. మధ్యలో యం. యస్. కూడా ముగించుకుంది.

ఇప్పుడు తను పేరుమోసిన డాక్టర్. పేరుతోపాటు చేతినిండా సంపాదన! తను చాలా తెలివైనదనీ, అలా సంపాదించే రోజు వస్తుందనేమో కట్నం వద్దని పెళ్ళాడేడు తనని శ్రీధరరావు.

శ్రీధర్ నుండి ఏలాంటి పిలుపూ, కనీసం అతని వార్తా తెలియలేదు. కనీసం బాబును చూడడానికైనా రాలేదు.

అదీకాక బాబు పుట్టిన ఆర్నెల్లకి విడాకుల నోటీస్ వచ్చింది అతని నుంచి. తను రిప్లయ్ ఇవ్వలేదు. అలా మూడుసార్లు జరిగింది. ఆ సంఘటనతో శ్రీధర్‌తో తన సంబంధం పూర్తిగా తెగిపోయింది. తనూ, బాబూ వద్దనుకున్న భర్త తనకూ వద్దు. సంఘం ఏమనుకున్నా తనకు పనిలేదు.

రవి, రజని బాగా చదువుకుంటున్నారు. మానసికంగా ఏ వ్యథా లేదు. కాబట్టి ఫస్టుగా పాసౌతున్నారు.

గంటలు రోజులుగా, రోజులు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా దొర్లిపోయాయి; మనుషుల కథలతో, మనుష్య జీవితంతో కాలానికి పనిలేదు. ఎన్ని హృదయాలు ముక్కలైనా, ఎన్ని గుండెలు ఆగిపోయినా, కాలం మాత్రం వారికోసం ఆగదు. పోగా ఆ గుండెలోని గాయాల్ని మాపుతుంది. హృదయానికి కలిగిన గాయాలకి, కాలమే చక్కని మందు.

రవి యింజనీరింగ్ ఫస్టు క్లాసులో పాసయ్యాడు.

రజని కూడా బియస్‌సి పరీక్ష వ్రాసింది.

రవికి ఉద్యోగం దొరికితే, ఇక రవి పట్ల తన బాధ్యత తీరినట్టే. ఇక రజనిది మాత్రం ఉంటుంది.

బాబు రోజురోజుకూ అందంగా, ఆరోగ్యంగా ఎదుగుతున్నాడు. చదువులో, ఆటల్లో కూడా ఫస్టు.

అన్నీ ఉండగా తనకింకేం కొదవని బాధపడాలి? భర్తతోడిదే లోకం అనే కాలం కూడా కాదిది. మహిళల్లో మానసికంగా క్రాంతి కలుగుతున్న యిరవయ్యో శతాబ్దం.

బాబు తన ప్రాణం. రవీ, రజనీ తన రెండు కళ్ళు. ఇక తను దేనికోసమో ప్రాకులాడడంలో, ఏదో లేదని చింతించడంలో, ఇంకా ఎక్కువ ఆశించడంలో అర్థంలేదు.

స్త్రీగా తనది చాలా సంతృప్తికరమైన జీవితం!

తన జీవితంలో శ్రీధర్ లేడనే వెలితి సమాజానికుండవచ్చు.

తనలో లేదు.

త్రాగుబోతూ, తన్నేవాడూ, జూదరి అయిన భర్తను తను సహించగలిగి ఉండేది. వంచకుడూ, వ్యక్తిత్వం లేనివాడూ కాబట్టే తను అతణ్ణి భరించలేకపోయింది.

ఆ బాధ యిప్పుడు తనలో లేదు.

ఆ నిజం కూడా తను బాబు వద్ద దాచలేదు. బాబు పెద్దవాడై లోకం తెలుసుకునే వయసు వచ్చాక, తనకు తండ్రే కావాలంటే తను అడ్డుపడదు. బాబు యిప్పుడు, పేరుమోసిన నర్సింగ్ హోం రన్ చేస్తున్న పెద్ద సర్జన్ కొడుకు. అందుకే అతడి తండ్రి విషయం వెనుకగా 'లోకం' మాట్లాడుకోవొచ్చునేమోగానీ, బహిరంగంగా అడగదు.

ఇదీ 'లోకం పోకడ' అంటే!

/ఇంకా వుంది/



★ వారఫలం ★

2-5-1980 శుక్రవారం మొదలు
8-5-1980 గురువారం వరకు

మేషం చాల కాలంగా నిలచిన ధనం క్రమంగా చేతికందుతుంది మీరు చేసే వ్యాపారంలో చాల బకాయిలుంటాయి గౌరవానికిగాని, మీ మాటకు గాని విలువ తగ్గదు. వృత్తిలో నూతనావకాశాలుంటాయి ఉద్యోగంలో మార్పులేదు స్త్రీలకు ఆదాయమున్నది ప్రయాణం కలదు.

వృషభం మీరు ముందుగా ఆలోచించిన కార్యక్రమాలకు మార్పురాగలదు. మిత్ర బాంధవ అభిమానముంటుంది. ఆరోగ్యములో పంలేదు. క్రీడా రంగంలో మీకు విజయమున్నది. స్త్రీలకు : ఆరోగ్యం బాగుంటుంది. గృహంలో కార్యభారం, వ్యయం అధికం

మిధునం సాహిత్య క్షేత్రరంగంలో, గౌరవపద పులనలంకరించటంలో, సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనటంలో కాలం వ్యయించగలరు మీతాలాకు వస్తువులు పోవచ్చు జాగ్రత్త! మీ వ్యాపారం అంతా విధిగా సాగిపోతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలిసికోగలరు. స్త్రీలకు కార్యభారం అధికం. ఉద్యోగంలో మార్పులుండగలవు

కర్కాటకం ఆదాయమున్నది అవకాశాలనేకంగా ఉండగలవు మీరు రచయితలయితే అనేకావకాశాలున్నాయి మీరు వ్యాపారస్తులైతే అధికారుల మూలాన బాధ సంభవం మోసగాండ్రు మిత్రుల వలె చేరబోతారు గమనించండి, వాహన ప్రమాదముంటుందేమో! క్రీడా రంగంలో మీకు శ్రమ మాత్రమే మిగులగలదు స్త్రీలకు ఆనందోత్సాహాలుంటాయి.

సింహం మీ కార్యక్రమాలకు మార్పు లుండగలవు మీ ప్రయత్నాలకు ఆటంకాలుంటాయి ఉద్యోగంలో గౌరవం సంభవం వృత్తిలో అనుకూల మార్పులుండగలవు పెద్దలు, అభిమానుల, మిత్రుల సలహాలను పాటించండి వ్యాపారంలో అమిత జాగరూకత వహించాలి. స్త్రీలకు వివిధ రంగాలలో అవకాశాలుండగలవు ఆరోగ్యం బాగుంటుంది

కన్య : వృత్తిలో ఆదాయం బాగుంటుంది అనేక అవకాశాలు ఉద్యోగ నిర్వహణలో లాభదాయకమైనవి ఉండగలవు. అధికారుల వలన జరుగవలసిన పనులు బాగుంటాయి ద్రవ్యాదాయం సంభవం. అయినా రుణబాధ కూడా అధికమే స్త్రీలకు సంఘ గౌరవం,ఉద్యోగంలో అనుకూలత చెప్పదగియున్నది

తుల : వృత్తిలో ఆదాయం, ఉద్యోగంలో అభివృద్ధి, వ్యాపారంలో లాభం సంభవమయ్యే వారం. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన మిత్రులతో పరిచయాలుంటాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గగలదు. స్త్రీలకు : కుటుంబ వ్యవహారాలు ఆనందదాయకంగా ఉంటాయి. ఆర్థికంగా స్త్రీలకు బాగుండేవారం

వృశ్చికం ఆరోగ్యం బాగుంటుంది బంధు ప్రీతి ఉంటుంది మిత్రుల సహాయమున్నది ఆర్థిక లాభమున్నది దాచుకోదగినంత ద్రవ్యాదాయముంటుంది శుభ కార్యాన్ని గూర్చిన ఒత్తిడి ఉండగలదు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారం మీకు లాభదాయకంగాదు స్త్రీలకు సుఖ సంతోషాలు, బంధు సమాగమం, శుభ కార్యాలోచనలు గలవని చెప్పదగిన వారం ఆరోగ్య లోపం కనిపించగలదు

ధనుస్సు ఉద్యోగం అనుకూలం వృత్తి వ్యాపారాలు బాగుంటాయి రావలసిన డబ్బు అందుతుంది. మీ మాట చెలామణి కాగలదు. మీకు గౌరవ పదవి లభించగలదు మీ క్రీడారంగ ప్రతిభ ప్రకాశింపగలదు స్త్రీలకు : కుటుంబ వ్యవహారాల్లో శ్రమ, స్వల్పాదాయం, మీస వస్తుసేకరణకై ధనవ్యయం చెప్పదగిన వారం

మకరం స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. లగ్నమరాశిలో గల గ్రహాల మూలాన, ఆరోగ్యం మార్పు రాగలదు. సాహిత్య రంగంలో కొంత మార్పు, అనుకూలంగా సూచించు గ్రహస్థితిగలదు రచయితలకు అనుకూల వారం స్త్రీలకు ఉద్యోగ వృత్తులలో ప్రశాంతత చిక్కుతుంది బంధు సమాగమం చెప్పదగినవారం

కుంభం ముఖ్య విషయాలను గూర్చి, ఎదురు చూసే వార్తలందగలవు వ్యాపారంలో అనుకూల మార్పులుండగలవు బాగా న్యాయంగా సంచరించటం అవసరం అలాగాకపోతే ప్రభుత్వ పరంగా మీకు ఇబ్బంది రావచ్చు చలనచిత్ర రంగంలో విహరించే వారికి అనుకూలవారం స్త్రీలకు అంతటా శుభమే.

మీనం, సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు ఉద్యోగంలో కార్యభారం అధికం మీ వ్యాపారం యధా విధిసాగుతుంది నూతన ప్రణాళికలు అమలు పరచుటకు ఇంకా అనుకూల కాలం రాలేదు స్త్రీలకు . కార్యభారం, స్వల్పాదాయం, సాహిత్య చర్చలుండగలవు గౌరవం అతిశయింపగలదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

న్యాయం నీకొకటీ-నాకొకటీ

వైశాఖి



"శ్రీనివాస్ ఎవరు ?" కఠినంగా ధ్వనించింది రావు కంఠం.

ఆఫీస్‌నుంచి అప్పుడే వచ్చిన భర్తకు కాఫీ అందించబోతున్న సుజాత అతని నోటి నుంచివచ్చిన ప్రశ్నకు అలాగే బిగుసుకు పోయింది. చేతిలోని కప్పు జారి, ముక్కలైంది.

భీతహరిణిలా నిలబడ్డ సుజాతను అసహ్యంగా చూస్తూ మరోసారి రెట్టించాడు రావు "మాట్లాడవేం" అంటూ

ఉలిక్కిపడింది సుజాత. అయినా ఏం చెప్పాలో తెలియనిదానిలా చూస్తూ మౌనం వహించింది. వదలలేదు రావు "పోనీ విన్న పాయం కాలం ఇక్కడకు వచ్చిన జలజ అయినా తెలుసా ?"

గొంతు పెగుల్చుకుంది సుజాత "మీ పిన తల్లిగారమ్మాయని, మీ బావగారికి వారం క్రిందటే ఈవూరు ట్రాన్స్‌ఫరై వచ్చారని మీరేగా చెప్పారు" – 'వాళ్ళు తమ యింటికి దగ్గర్లోనే యిల్లు అద్దెకు తీసుకున్నారుట. తనను పరిచయం చేయటానికి భర్త తీసుకువచ్చినపుడు, ఆమెను చూడగానే ఎక్కడో, ఎప్పుడో చూసినట్లు అనిపించింది. అయితే వాసును గురించి అడుగుతూ, ఈమెను కలపటంలో అంతరార్థం ఏమిటి?' ఆలోచిస్తూంది సుజాత.

"ఓహ్ ! ఏం తెలివితేటలు ! అద్వితీయంగా నటిస్తున్నావు" క్షణం ఆగి అన్నాడు రావు, "అయినా అయిదేళ్ళ క్రిందటి సంఘటన నిజంగానే మర్చిపోయావేమో. పోనీ, నేనే చెప్తాను విను. శ్రీనివాస్ ఎవరో, జలజ ఎవరో గుర్తులేకపోయినా, హైదరాబాద్‌లో ఇందిరా నర్సింగ్‌హోమ్ నీకు గుర్తుండే వుంటుంది"

'ఇందిరా నర్సింగ్‌హోమ్ !' ఛెళ్ళుమని చరిచినట్లయింది సుజాతకు. 'భగవాన్ ! ఈ జన్మలో తాను ఏదైతే మర్చిపోవాలనుకుంటోందో, దేన్నుంచి దూరంగా పారిపోవాలనుకుంటోందో ఆ జ్ఞాపకమే తనను తరిమి, తరిమి వేధిస్తూంది.'

"రహస్యం ఎలా బైటపడిందా అని ఆలోచిస్తున్నావా?" వికటంగా నవ్వాడు రావు. "జలజ అప్పుడా నర్సింగ్‌హోమ్‌లో నర్స్‌గా చేసింది. పెళ్ళయ్యాక మా బావకు యిష్టం లేదని ఆ ఉద్యోగానికి రిజైన్ యిచ్చింది.

వాళ్ళకీపూరు బ్రాస్తున్నారె వుండకపోతే, నీరహస్యం యింతత్వరగా బయటికి వచ్చేది కాదు పాపం.'' వెక్కిరింతగా అన్నాడు. చేతులతో ముఖం కప్పుకుంది సుజాత. కాసే పాటి అన్నాడు రావు, "పెళ్ళికిముందే కడుపు వస్తే ఇందిరా నర్సింగ్‌హోమ్‌లో అబార్షన్ చేయించుకున్నావని జలజ చెప్పగానే వెంటనే నమ్మలేదు నేను. కానీ అనుకో కుండా నిన్నరాత్రి నీడైరీలో కన్పించిన ఈ ఫోటో చూశాక, దీనివెనకాలరాసినది చది వాక నమ్మక తప్పలేదు.'' జేబులోంచి శ్రీని వాస్ ఫోటోతీసి వెనక్కితిప్పి చదివాడు. "విత్ ఎవర్‌లాస్టింగ్ మెమొరీస్ – శ్రీని వాస్'' ఫోటో ఆమెమీదికి విసిరేసి, ప్యాంట్ జేబుల్లో చేతులు పెట్టుకుని అసహనంగా అటూ యిటూ పచార్లు చేశాడు రావు. సుజాత గోడకానుకుని నిలబడివుంది అలాగే. కళ్ళవెంటనీరు ధార కట్టింది. కాసేపటికి పచార్లుచేయటంఆపి కటువుగా అన్నాడు, "అడిగినదానికి ఏమీ చెప్పకుండా అలా ఏడుస్తూ నిలబడితే నాగి, నాగి నోర్మూసు' కుంటానని నీ అభిప్రాయం కాబోలు. అలాంటి ఆశలేం పెట్టుకోకు. పెళ్ళికి ముందే ఈ విషయం చెప్పివుంటే పరిస్థితి ఎలావుండేదో కానీ, నిజం తెలిశాక మటుకు నీతో కాపురంచేస్తూ, పదిమందిచేతవేలెత్తి చూపించుకోలేను. విడాకులు యిచ్చేస్తాను. నీరహస్యం నాగుప్పిట్లో వుంది. కోర్టు కెక్కినా తేలికగా నే పని అయిపోతుంది. కాదూ, పదిమందిలోనూ కోర్టులో నిలబడి, గతమంతా దండోరా వేసుకోవటం యిష్టం

న్యాయం నీకొకటి నాకొకటి

లేకపోతే, మనం విడిపోవటం, నేను మరో పెళ్ళి చేసుకోవటం నీకిష్టమేనని కాగితం మీద వ్రాసివ్వు. ఆలోచించుకో. ఏంచేస్తావో నీయిష్టం.'' విసురుగా వీథితలుపుతీసికొని బయటికి వెళ్ళిపోయాడు రావు.

నిలబడ్డచోటునే కుప్పకూలి పోయింది సుజాత. 'విడాకులు! పెళ్ళయి ఆర్నెల్లు తిరగకుండానే విడాకులు. అయి పోయింది. తను అనుకున్నంతా జరిగింది.' కుమిలికుమిలి ఏడ్చింది సుజాత. 'నాజీవితం సర్వనాశనమైపోయింది నీవల్ల వాసూ! ఏం చేస్తున్నావు? ఎక్కడున్నావు వాసూ?' ఆక్రోశించింది ఆమె అంతరంగం

* * *

పైనవెన్నెలచల్లగా వుంది కొబ్బరాకుల మాటునుంచి చందమామ దాగుడు మూతలు ఆడుతున్నట్లు తొంగిచూస్తున్నాడు. డాబా మీద చల్లగాలిలో పడుకుని, వెన్నెలలో తడు స్తున్న ప్రకృతి అందాలను తిలకిస్తున్న వాసు దగ్గరకు, తమలపాకుల పళ్ళెంతో వచ్చింది కృష్ణవేణి. చిలకలుచుట్టి అతని నోటికి అందిస్తూ, నెమ్మదిగా అంది, "నేనొకటి అడుగుతాను. కోపగించుకో కుండా చెప్తారుకదూ!''


"అంత కోపమొచ్చేది అయితే అడగకు'' చిరునవ్వుతో తళతళలాడాయి వాసుకళ్ళు. లోలోపలే నవ్వుకుంది కృష్ణ.


"మాటలతో దాటెయ్యకండి. అసలు మీనుంచి తెలుసుకోవలసిన విషయం మరొ కరిద్వారా వినటం నాకు చిన్నతనంగా వుంటుంది.'' మృదువుగా అంది.

గంభీరంగా చూశాడు వాసు, 'ఏమిటది' అన్నట్లు.

"మీరు ఒకసారి మీదగ్గరున్న ఆల్బమ్ మొదటిపేజీలో సుజాతఫోటో చూపించి చెప్పారు. స్నేహితురాలని మొన్న సంక్రాం తికి మనం మీయింటికి వెళ్ళినపుడు నాతో శారద అక్కయ్య అంటే మీ చిన్నాదిన, "మీరు ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలను కున్నారనీ, మీ పెద్దవాళ్ళకు ఇష్టంలేక వదులుకున్నారనీ చెప్పారు'' ఒక్కక్షణం ఆగి అంది, "మీరు ఆ అమ్మాయిని ప్రాణాధికంగా ప్రేమించారని మీ ప్రవర్తనను బట్టి అనుకుంటున్నాను. అంతే నన్నేదో తేలికగా చూస్తున్నారని కాదు. నాతో ఎంత చనువుగా మసులుతున్నా- మీ మనసెక్కడో వున్నట్టు యిన్నాళ్ళూ అనుకునేదాన్ని. యిప్పుడే అర్థమైంది నావూహ నిజమే నని.'' ఆమె కంఠం రుద్ధమైంది. ఆమె అన్న చివరిమాటలు వినలేదు వాసు. ఏదో ఆలోచిస్తూ, "అసలు మీ మధ్య సుజాత ప్రసక్తి ఎందుకువచ్చింది?'' అడిగాడు.

కృష్ణవేణి మొహం ఎర్రబడింది కాసేపు తటపటాయించి; నెమ్మదిగా అంది "మనం హనీమూనుకి మద్రాసు, బెంగుళూరు వెళ్ళి వచ్చినపుడు తీసిన ఫోటోలుచూస్తూ ఆవిడ 'నాకు పెళ్ళయిన ఏడాదితిరక్కుండా రమ పుట్టింది. మీపెళ్ళై ఏణ్ణర్ధం కావ స్తున్నా యింకా ఏం విశేషం లేదేమిటి' అని అడుగుతూ, 'వాసు నీతో సరిగ్గా వుంటు న్నాడా' అని అడిగారు. నాకెందుకో ఆ ప్రశ్నలో ఏదోదాగివున్నట్లనిపించి, 'ఎందు కలా అడుగుతన్నారు' అని నొక్కి అడి గాను. ఆవిడ తత్తరుబడి, 'అబ్బే, ఏం లేదు. పెళ్ళికి ముందు బొత్తిగా పెళ్ళే యిష్టం లేనట్లు మాట్లాడితే అలా అడిగాను' అంటూ సర్దుకోబోయారు. నాకు పట్టు దల పెరిగింది. అవిడమనసు కనిపెట్టాలని చిన్ననాటకం ఆడాను. 'మీరు అడిగారు కనక చెప్తున్నాను. యింతవరకూ ఎవరి దగ్గరా నోరు జారలేదు. ఆయన మనసు ఎవరిమీదో వుందనిపిస్తోంది. రాత్రి పది దాటేదాకా యింటికిరారు. మా పెళ్ళయి యిన్నాళ్ళయినా ఆయనదగ్గర నాకు సరిగ్గా చనువులేదు.' అంటూ గొంతులోకి పొద్దు





అనారోగ్యులు అభాగ్యులు

మీకు విశాలమైన ఛాతీ, దృఢమైన శరీరం మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగ వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే...! జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.

కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద సీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరంలేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.)

వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **18/-**)

సెల్‌బాయిల్ మరియు సెల్కో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే

వెల : రు. **24-00** (ఉభయులకు)

స్కిన్ టిక్స్ : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా నుంచును.

వెల : రు. **20-00**

క్రింది చోట్ల యందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎన్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4—4–293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణు మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : పి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మినీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్టుల లింగప్రసాదరావ్ మైన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్‌సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్స్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు. అనకాపల్లి : కాపుమంచి అప్పలరాజు. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్‌సూర్య నివాస్— 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికింద్రాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. పరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జమ్మలమడుగు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ సుగుణ ఆయుర్వేద ఆలయం. రేపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, పోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సుమిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తరిగొండ మెడికల్స్, 247–బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్ కాలని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో—ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్, రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మైన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మైన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మైన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ వంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మైన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : వేడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మైన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాప్టీయన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మైన్ బజార్. పామిడి : ఎస్. సి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మనిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అధికృత విక్రయందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలనగర్, హైదరాబాదు—37, ఫోన్ : 269490.

పైపేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కెంప్రిడ్జి రోడ్డు, అలుసూరు, బెంగుళూరు-560 008.

మైనంత విచారాన్ని తెచ్చుకుని చెప్పాను. దానికి ఆవిడ చెప్పినవిషయం నాకు యింకా నమ్మబుద్ధికావటంలేదు.'' వాసు వంక చూడకుండా, మొహంపక్కకు త్రిప్పుకుని అంది, "ఆ సుజాతతో మీచనువు చాలా దూరంపోయిందనీ, ఆమె హాస్పిటల్లో చేరి అబార్షన్ చేయించుకుందనీ......'' పెదిమలు కొరుక్కుంది కృష్ణవేణి. తర్వాత ఎలా మాట్లాడాలో తెలియనిదానిలా ఆగిపోయింది.

శ్వాస బిగబట్టి అంతవరకూ వింటున్న వాసు నిట్టూర్చాడు. "నువ్వు విన్నది నిజమే కృష్ణా.'' అతని మాటలకు ప్రక్కనపిడుగు పడ్డట్లు ఆదిరిపడింది కృష్ణవేణి. అపనమ్మకంగా చూసింది.

"ఇంత వరకు నీకు ఈ విషయం చెప్పకపోవటం నా తప్పే. పాస్ట్ యీజ్ పాస్ట్. గతం తిరిగిరాదు. దాన్ని మళ్ళీ తవ్వుకుని, మరొకరికి చెప్పుకుని బాధను పంచటంలో అర్థంలేదు. అందుకే నీకు చెప్పలేదు.'' కొంతసేపటివరకు మాట్లాడలేదు కృష్ణవేణి. నెమ్మదిగా అంది, "మీరు చాలా పొరపాటు చేసారు. మీరు ఎమ్. ఏ. ప్యాసయ్యారు. మీ సంస్కారం యింతేనా? ప్రేమించిన అమ్మాయిని, అందునా ప్రెగ్నెంట్ అయిన ఆడపిల్లను విడిచిపెట్టి, మరోపెళ్ళి ఎలా చేసుకోగలిగారు? యిలా అడుగుతున్నందుకు క్షమించండి. మీ పెళ్ళి మీ యిష్టప్రకారమే జరుగుతుంది కదా! ఆమెనే చేసుకుంటానని మామయ్యకు గట్టిగా చెప్పలేదా?''

న్యాయం నీకొకటీ నాకొకటీ


నిర్వేదంగా నవ్వాడు వాసు. "నేను నాన్నగార్ని అడగకుండా ఏ ప్రయత్నమూ చేయకుండానే ఊరుకున్నాననుకుంటున్నావా? ఎంత పిచ్చిదానివి! ఏటికి ఎదురీదాలనుకోవటం ఎంత అవివేకమో— జీవితంలో మనం కోరుకున్నవన్నీ పొందగలం అనుకోవటం అంతే అవివేకం. నేను పూర్తిగా ఓడిపోయాకే, సుజాతను వదులుకున్నాను.'' అతని కళ్ళలో నీటిపొరలు.

"కృష్ణా, ఈరోజు నన్ను కదిలించకపోతే అసలెప్పటికీ నీకు ఈ విషయం చెప్పేవాణ్ణి కాదేమో. అయినా ఏమని చెప్పను? ఎలా చెప్పను? గతంలోని నా హీనచరిత్రను, నా పిరికితనాన్ని నేనే ఎంతగానో అసహ్యించుకుంటున్నాను. నేను చేసిన తప్పుకు నిష్కృతి లేదని నాకుతెలుసు. కానీ ఏం చేయను? నా జీవితం నాదికాదు. నాకు జన్మనిచ్చి, పెంచి యింతవాణ్ని చేసిన నా తల్లిదండ్రులది. నా సుఖంకోసం వారిని బాధపెట్టి, ప్రాణాలు తీసే కిరాతకుణ్ని కాలేకపోయాను.'' కాసేపాగి అన్నాడు, "ప్రేమించిన అమ్మాయిని విడిచిపెట్టి, మరోపెళ్ళి ఎలా చేసుకోగలిగావని అడిగావు కదూ! ఆమె నాకు దూరమయితే, అసలు జీవితంలో పెళ్ళే చేసుకోకూడదనుకున్నాను. నాకా అర్హతే లేదనుకున్నాను. ఎందుకో తెలుసా! సుజాతను అబార్షన్‌కి ఒప్పించినది నేనే కనుక!''

కృష్ణవేణి ముఖం పాలిపోయింది. "నిజమా" గొణిగినట్లు అంది. గంభీరంగా అన్నాడు వాసు, "అసహ్యించుకుంటున్నావు కదూ, యిటువంటివ్యక్తిని పెళ్ళిచేసుకున్నందుకు. నాకు ఆ సమయంలో అంతకన్నా గత్యంతరం లేకపోయింది. ఎందుకంటే అప్పటికే చిన్నన్నయ్య శేఖర్‌కూ, వసంతక్కకూ పెళ్ళిళ్ళు కుదిరి, ముహూర్తాలు కూడా పెట్టారు. రెండునెలలే టైం వుంది. ఈ సమయంలో ఈవార్త పైకి వస్తే, ఆ రెండు పెళ్ళిళ్ళూ ఆగిపోవచ్చు. యింకా ఏటువంటి దుష్పరిణామాలు వస్తాయోనని భయపడ్డాను. పైగా అప్పుడు నేను యింకా ఎమ్. ఏ. ఫైనల్ చదువుతున్నాను. ఉద్యోగం సంగతలావుంచి, చదువైనా పూర్తికాలేదు. సుజాతను పెళ్ళి చేసుకోవటం నాబాధ్యతఅని నాకు తెలుసు. బాధ్యతకోసం కాకపోయినా ప్రేమించినందుకైనా, పెళ్ళి చేసుకోవాలనుకున్నాను. కానీ ప్రేమంటే ఎన్నో అడ్డంకులను అధిగమించటం అని తెలియని పిచ్చివాణ్ణి!'' కనుకొలకుల్లో నిల్చిన నీటిని ఆమె చూడరాదని కన్నులు మూసుకున్నాడు వాసు.

"నేను తనకు చేసిన అన్యాయం గురించి సుజాత ఒక్కరిముందు కూడా పల్లెత్తుమాట అనలేదు. నర్సింగ్ హోంలో చేరినరోజున ఆమె అన్నమాటలు నేను జీవితంలో మర్చిపోలేను 'ఈ పనికి ఒప్పుకుని, నా జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నానని నాకెందుకో పదేపదే అనిపిస్తోంది' అంది. ఆమాట లెంతనిజం. ఆమె అబార్షన్ చేయించుకున్నందునే నేను ఆమె చేతుల్లోంచి జారిపోయాను. అలాకాక ఆమె తల్లిఅయి వుంటే— నా పాపను, నా బిడ్డ తల్లిని దూరం చేసుకోగలనా? 'పిచ్చిగా ఆలోచించకు' అంటూ అప్పుడు ఆమె మాటలు త్రోసిపుచ్చాను. 'నువ్వు నాదానివే. చదువు పూర్తయి, ఉద్యోగం రాగానే నిన్ను పెళ్ళి చేసుకుంటాను. నామాట నమ్ము' అంటూ మాట యిచ్చాను. నా వాగ్దానం చెల్లించుకోలేకపోయాను. ఆమె దృష్టిలో, యిప్పుడు నీ దృష్టిలో ఎంత దుర్మార్గుడిగా నిలబడ్డానో తల్చుకుంటే— నామీద నాకే అసహ్యం వేస్తోంది. ఉద్యోగం వచ్చాక నా పెళ్ళి ప్రసక్తి వచ్చినప్పుడు సుజాతనే చేసుకుంటానని యింట్లో చెప్తే పెద్ద రాద్ధాంతం అయింది. మేనరికం


(50వ పేజీ చూడండి)



(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



స్వయంవరం

సీరియల్ — చివుకుల పురుషోత్తం



'తాతయ్య ప్రేమ లీలలు'లో గీత

29

(గత సంచిక తరువాయి)

సంధ్య ఇంట్లో కాలుపెట్టగానే భ్రమరాంబ ఎదురుగావచ్చి, సంధ్య రెండు చేతులూ పట్టుకొని, "రా! అమ్మా, రా! బొత్తిగా నల్లపూసవైపోయావేమ్మా!" అంటూ భ్రమరాంబ, సంధ్యను వంటింట్లోకి నడిపించుకుని పోయింది. మల్లిక వాళ్ల వెంట రాబోతుంటే, భ్రమరాంబ, "ముందు గదిలో కూర్చో మల్లికా! మేం మాట్లాడుకోవాలి" అన్నది. దాన్తో మల్లిక, 'ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి' అనుకుంది. ఆరోజే మల్లికకు తెలిసింది, తన అన్నయ్య, సంధ్యారాణీ ప్రేమించుకుంటున్నారని. మల్లికకు చాలా రోజులుగా ఆ అనుమానం వున్నా, హరికృష్ణ, సంధ్య బెల్లంకొట్టిన రాళ్లలాగా వుండడంతో కాదేమోనన్న అనుమానం వచ్చింది. ఈరోజుతో సంధ్య, హరికృష్ణల ప్రేమ సంగతి తెలియడంతో మల్లిక బ్రహ్మానందభరితురాలైంది.

ఇంతలో హరికృష్ణ ఇంట్లోకి వచ్చాడు, "సంధ్య ఏది?" అనుకుంటూ.

"అత్తాకోడళ్ళు వంటింట్లో ఏంటో రహస్యాలు చెప్పుకుంటున్నారు" అన్నది మల్లిక.

హరికృష్ణ మౌనంగా కుర్చీలో కూర్చున్నాడు.

వంటింట్లో భ్రమరాంబ, సంధ్యతో అన్నది– "అమ్మా! హరి ఏంటో అంటున్నాడు నిజమేనా?"

సంధ్య తలవంచుకుని, కాలి బొటనవ్రేలితో నేలను పొడుస్తున్నది.

భ్రమరాంబ, సంధ్య చుబుకాన్ని పట్టుకుని, ముఖం పైకెత్తి, "చెప్పమ్మా! సిగ్గెందుకు?" అన్నది లాలనగా.

సంధ్య మళ్ళీ తలవంచుకుని, "వారే ప్రేమించాను అన్నారు. ఏ సంగతీ చెప్పమని ఒత్తిడిచేశారు. మీ అమ్మగారు సమ్మతించందే ఏ సంగతీ చెప్పనన్నాను" అన్నది, చాలా సౌమ్యంగా.

"నాతల్లే! నాతల్లే! అయినింటి పిల్లవు గనుక, మర్యాదా తెలుసు గనక అనవలసిన మాటే అన్నావమ్మా! నిజంగా నీలాంటి పిల్ల కోడలిగా రావడం నా అదృష్టం! నా పిల్లలు యిద్దరూ

జరిగిన కథ – 18 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటంవలన రోజాకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడను కొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది. గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది. ఆ కథను చదివిన సంధ్య బాధపడి, దాని ఆఖరు పేరాను కొంచెము మార్చి వారపత్రికకు పంపిస్తుంది. హరికృష్ణ, స్వరూపరాణిని పెండ్లి చేసుకోవటానికి ఇష్టపడడు. అతను సంధ్యకు పెండ్లి అయిందో లేదో తెలుసుకోవటానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటాడు. హరికృష్ణను తనవాడిగా చేసుకోవటానికి కృషి చేస్తూంటుంది సంధ్యారాణి. ఆదర్శభావాలు గల యువకుడు గిరిబాబు. కట్నం లేకుండా ప్రేమించి పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. అతనికి ప్రేమించే విధానంతోపాటు కొన్ని పథకాలను కూడా సూచిస్తుంది సంధ్యారాణి. పత్రికలో పడిన గిరిజ కథ చదివి నలుగురూ నానారకాలుగా అనుకుంటున్నారని విని, ఆమెతోపాటు బాధపడుతుంది సంధ్య. మధు మల్లికల మధ్య రహస్య ప్రేమాయణం సాగుతూంటుంది. మధు కోరికమీద అతను నేర్చుకునె టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరుతుందీ మల్లిక. గిరిబాబు, మల్లికలు ప్రేమించుకొనేట్లుజేస్తే, తను హరికృష్ణకు చేరువవ్వచ్చునుకొన్న సంధ్య ఆశలు నిరాశలౌతాయి. తన కథను గురించి అభిమానులు పంపిన ఉత్తరాల్లోని ఓ రెండు ఉత్తరాలను సంధ్యకు చూపిస్తుంది గిరిజ. హరికృష్ణ కోరికమీద విజయవాడలోని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలను చూపిస్తుంది సంధ్య. తన కథ చదివి నేరుగా పెండ్లి చేసుకొంటానని వ్రాసిన గిరిబాబు ఉత్తరాన్ని సంధ్యకు చూపించి, ఆమె సలహా తీసుకుంటుంది గిరిజ. లోలోన ఒకరినొకరు పరస్పరము ప్రేమించుకొంటున్న హరికృష్ణ, సంధ్యలు మల్లిక పెండ్లి చేసి, తాము వివాహం చేసుకోవాలని అమరావతిలో నిర్ణయించుకుంటారు. గిరిబాబు గిరిజల మధ్య ప్రేమ, లేఖలద్వారా సాగుతూంటుంది.

నన్ను అర్థంచేసుకోలేదు వాడి పెండ్లికి కట్నం గుంజాలని నేను అనుకుంటున్నానని వాడు అనుకుంటున్నాడు నాకు డబ్బులెందుకు తల్లీ! వంటరిదాన్ని, దిక్కులేనిదాన్ని గనుక అబ్బాయి పెండ్లికొచ్చిన కట్నం డబ్బులతో అమ్మాయి పెండ్లి జరిపించాలనుకున్నాను తల్లీ! అదీ కలిసిరాలేదు నీవు మా ఇలవేల్పులాగా తటస్థపడ్డావు అమ్మాయి మల్లికకు గూడా సంబంధం చూశావటగా? ఆ మల్లికను అడిగితే చెప్పడం లేదు."

"సంబంధం అంటూ నేను చూడలేదనుకోండి! ఆ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒక మంచి కుర్రాడున్నాడు మల్లిక అంటే అభిమానం చూపిస్తున్నాడు వాళ్ళిద్దరికీ పరిచయం చేశాను అంతే!"

"మా అమ్మగదే! మంచిమనసున్న పిల్లవు గనుక, ఈ యింటి బాగోగులు పట్టించుకున్నావు. అది సరేనమ్మా! ఆ టైప్ ఆఫీసులో ఆ అబ్బాయి వివరాలేంటి?"

సంధ్య, మధుబాబు వివరాలన్నీ చెప్పింది

"అయితే, ఆ అబ్బాయి మనింటి ఎదురింటి అబ్బాయేనా?"

"అవునండీ!"

"చాలా సంతోషం అమ్మా! అమ్మా సంధ్యా! ఏదో పెద్దదాన్ని చెప్పాను అనుకోక నా మాటలు విను తల్లీ! నాకు నీవు కట్నాలు తేవద్దు! కానుకలు తేవద్దు! కానీ, ఒక్కమాట ఇవ్వు తల్లీ!"

"చెప్పండి!"

"అమ్మా! మా కుటుంబానికి మావాడి మేనమామ శనిలాగా దాపురించాడు తల్లీ! వాడు ఈ పెండ్లిండ్లు జరగకుండా చేయాలని చూస్తున్నాడు. ఏ పరిస్థితులలోనూ నీవు మానుండి దూరం కాకూడదు మరోమాట! ఏ పరిస్థితులలోనైనా మల్లికను నీ స్వంతబిడ్డలాగా చూసుకుని, దాన్ని కాపాడుతానని మాట ఇవ్వు తల్లీ?" అంటూ చేతిని చాచింది భ్రమరాంబ, కళ్ళలో నీరు తిరుగగా

సంధ్య, భ్రమరాంబ మౌన వేదనను ఆశ్చర్యంగా చూసి అన్నది – "అత్తయ్యగారూ! మీరు నాకా సంగతి వేరుగా చెప్పాలా? అయినా, మీ అబ్బాయిగారు మల్లిక అంటే ఎంత ప్రాణంగా చూసుకుంటారో మీకు తెలీదా?"

"తెలుసమ్మా! తెలుసు! అయినా మగపిల్లలు పెండ్లయ్యాక, కొన్ని పరిస్థితులలో తల్లక్రిందులుగా మారిపోతారు. నాకు వాడిమీద కంటే నీమీదే భరోసా జాస్తి నాకా మాట ఇవ్వమ్మా" అంటూ చేతిని అలాగే చాచి వుంచింది.

"అలాగేనండీ, అత్తయ్యగారు! మల్లిక సుఖంకోసం ఏమైనా చేస్తాను. దైవసాక్షిగా చెబుతున్నాను నమ్మగలరా?" అన్నది సంధ్య గంభీరంగా, భ్రమరాంబ చేతిలో చెయ్యివేస్తూ

భ్రమరాంబ సంతోషంగా సంధ్యను కౌగిలించుకుంది కొద్ది క్షణాలు అలాగే సంధ్యను కౌగిలిలో వుంచుకొని, "పదమ్మా! ముందు గదిలోకి పద, టిఫెన్ తీసుకునివస్తాను" అన్నది భ్రమరాంబ

"నాకివ్వండి తీసుకెళ్ళి ఇస్తాను" అన్నది సంధ్య

భ్రమరాంబ ఆనందంగా సంధ్యను విడిచిపెట్టి, మూడు ప్లేట్లలో ఉప్మాను వడ్డించింది సంధ్య ఆ మూడు ప్లేట్లనూ లాఘవంగా ముందు గదిలోకి తీసుకునివచ్చి, టేబుల్‌మీద పెట్టింది

మల్లిక సంధ్యను ఆశ్చర్యంగా చూస్తూ, "ఓహో! వదినెగారు అప్పుడే డ్యూటీలో ప్రవేశించినట్లున్నారే?" అన్నది సంధ్య ముసిముసి నవ్వులతో మల్లిక వంక చూసింది

హరికృష్ణ మల్లికతో అన్నాడు – "మల్లికా! మంచినీళ్ళు తీసుకునిరా!" అని

"ఏమండీ! వదినెగారూ! మంచినీళ్ళు తెమ్మంటారా?" అని నక్కవినయంతో అడిగింది మల్లిక

"నేను తెస్తానులే మల్లికా! నీవు కూర్చో."

"మల్లికా! నీవు తీసుకునిరా మంచినీళ్ళు" అన్నాడు హరికృష్ణ

సంధ్యతో ఏకాంతంగా మాట్లాడడానికి అన్నయ్య ప్లాన్ వేస్తున్నాడని గ్రహించి, సంగతి గ్రహించినట్లుగా వాళ్ళకు తెలీడానికి పెద్దగా నవ్వుకుంటూ, వంటింట్లోకి వెళ్ళింది మల్లిక.

"ఊఁ! సంధ్యా! మరి డ్యూటీలో నీవు ఈరోజునుండే ప్రవేశించినట్లు అనుకోవచ్చా?" అన్నాడు హరికృష్ణ, కొంటెగా సంధ్యను తినేట్లుగా చూస్తూ.

సంధ్య హరికృష్ణ భావాన్ని గ్రహించినా, "ఏం డ్యూటీ?" అని అడిగింది, తెలీనట్లు.

"అదే! పెళ్ళాం డ్యూటీ!"



స్వ యం వ రం

"పెళ్లాం డ్యూటీ, పెళ్ళయ్యాక మొదలౌతుంది"

"ఊఁ! సంధ్యా! యు ఆర్ అన్ రొమాంటిక్! శృంగార భావాలు శూన్యం! మొద్దురాచిప్పవి!"

"ఆహాఁ! అలాగా? పెండ్లైన నాలుగో రోజున అనండి ఆ మాట! అవుసరం అనిపిస్తే!"

"అబ్బో! అంత గొప్ప శృంగార, రసాధి దేవతవా?"

"వెయిట్ ఎండ్ సీ" అన్నది సంధ్య, నవ్వుతూ

మల్లిక నడిం గదిలో నుండి అన్నది — "మంచినీళ్ళొచ్చేస్తున్నాయి! తెమ్మంటారా? కాస్సేపాగి రమ్మంటారా?"

"రా మల్లికా!" అన్నది సంధ్య

మల్లిక గ్లాసులూ, మంచినీళ్ల జగ్గూ తెచ్చి టేబుల్ మీద పెట్టింది

"మల్లికా! చిన్న రిక్వెస్టు!"

"చెప్పు వదినా?"

"మీ అమ్మను అడగాలి — మనం ముగ్గురం సినిమాకు వెళ్తాం అని"

"ముగ్గురా! నేనెందుకు మధ్యన? పానకంలో పుడకలాగా?"

"నీవూ రావాల్సిందే! అసలు ఈ ప్రోగ్రాం నీకోసమే! మనం ముగ్గురం హాలు దగ్గర కెళ్తాం! నాల్గు టికెట్‌లు కొంటాం!"

చటుక్కున మల్లిక, కరెంటు తీసేసిన ఆటబొమ్మలాగా సిగ్గుగా, మౌనంగా వుండిపోయింది.

సంధ్య వంక ప్రశ్నార్థకంగా మాస్తున్న హరికృష్ణకు సంధ్య చెప్పింది — "ఈరోజున మధుబాబును మీకు పరిచయం చేస్తాను"

"వెరీగుడ్!" అన్నాడు హరికృష్ణ ఉత్సాహంగా

"ఊఁ! పోయి అడుగు మల్లికా!" అన్నది సంధ్య

"ఊహూ! నేనడుగను! నాకు భయం" అన్నది మల్లిక

"ఏంటే మల్లికా! భయం అంటున్నావు?" అనుకుంటూ కాఫీ గ్లాసులతో భ్రమరాంబ, ముందు గదిలోకి వచ్చింది.

"చూడమ్మా! మల్లిక ప్రాణం తీస్తున్నది. ఈరోజు తనకెంతో సంతోషంగా వుందట! మనం ముగ్గురం సినిమా కెళ్దాం అని ఒకటే పేచీపెడుతున్నది" అన్నాడు హరికృష్ణ

మల్లిక కంగారుగా, బేలగా తల్లి వంక చూసి, కోపంగా హరికృష్ణ వంక చూసింది

భ్రమరాంబ నవ్వుతూ, "పోయిరండినాయనా! ఏమంత భాగ్యం! మల్లికకు సంధ్యారాణి అంటే ప్రాణం" అని అన్నది

సమస్య సులువుగా పరిష్కరింపబడడంతో ముగ్గురూ సంతోషంగా టిఫెన్, కాఫీలు సేవించారు

సంధ్య, మల్లికలు త్వరత్వరగా తయారై సినిమాకు బయలుదేరారు. హరికృష్ణ సైకిల్ వేసుకుని వెళ్ళి రిక్షా పిలుచుకుని వచ్చాడు. సంధ్య, మల్లికలు రిక్షా ఎక్కారు హరికృష్ణ సైకిల్ మీద బయలుదేరాడు.

ముగ్గురూ సినిమాహాలు ముందు దిగి, హాలు దగ్గర కిటకిటలాడుతున్న జనాన్ని చూసి, నివ్వెరపోయారు తమకు టికెట్ దొరుకుతుందా, దొరికినా అందరికీ ఒకేచోట దొరుకుతుందా? అని ఆశ్చర్యపోయారు. హరికృష్ణ జనంలో పరిశీలనగా చూస్తున్నాడు, మధుబాబు కోసం.

"నమస్కారం అండీ! సంధ్యారాణిగారూ!" అంటూ మధుబాబు, సంధ్య దగ్గరకు వచ్చి నిలబడ్డాడు

"ఆఁ! నమస్కారం! వచ్చేశారన్నమాట! వెరీగుడ్! హరికృష్ణ! వీరు మధుబాబుగారు టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో పార్ట్ టైంఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నారు"

"నమస్తే!" అన్నాడు మధుబాబు, చేతులు జోడించి

"వీరు హరికృష్ణగారు మల్లిక అన్నగారు"

"నమస్తే! మనం ఇంతకుముందు కలుసుకున్నాం. అయినా ఇప్పుడే నిజమైన పరిచయాలు కలిగాయి" అంటూ షేక్‌హేండు కోసం చెయ్యి చాచాడు మధుబాబు, హరికృష్ణ చేతిని సంతోషంగా పట్టుకుని, చాలాసేపు షేక్‌హేండ్‌ను ఇచ్చాడు. వారిద్దరి మధ్య మాటలకన్నా, ఎక్కువగా మమకారం ప్రవహించడాన్ని ఆనందంగా చూసింది మల్లిక

"ఆఁ! మల్లికా! మీరిక్కడ మాట్లాడుకుంటూ వుండండి. నేను వెళ్లి టికెట్స్ తెస్తాను" అని హరికృష్ణ బయలుదేరబోయాడు.

"హరికృష్ణగారూ! టికెట్స్ నేను తీసుకున్నాను. సీట్స్ గూడా రిజర్వు అయిపోయాయి పదండి, వెళ్దాం" అన్నాడు మధుబాబు

"అరెరె! మీరు టికెట్‌లు తీసుకున్నారా?" అంటూ నొచ్చుకున్నాడు హరికృష్ణ

"పర్లేదులెండి! హాలు వాళ్ళు నాకు తెలును. రష్‌గా వుంటే నాలుగు టికెట్లు తెప్పించాను"

నలుగురూ హాలులోకి నడిచారు. సంధ్య, మల్లికలు ప్రక్క ప్రక్కగా కూర్చున్నారు. హరికృష్ణ సంధ్య ప్రక్కన, మధుబాబు మల్లిక ప్రక్కన కూర్చున్నారు. వారు కూర్చున్నదే తడవుగా ఒక కుర్రాడొచ్చి, నాలుగు కూల్‌డ్రింక్స్ ఇచ్చాడు నలుగురికీ

ఈ కూల్‌డ్రింక్స్ డబ్బులు గూడా మధుబాబు ఎక్కడ యిస్తాడోనని హరికృష్ణ ఒక చేతితో కూల్‌డ్రింక్‌ను పట్టుకొని, రెండో చేత్తో జేబులో నుండి పదిరూపాయల కాగితాన్ని తీసి, కూల్‌డ్రింక్స్ తెచ్చిన కుర్రాడికి ఇవ్వబోయాడు కుర్రాడు డబ్బులు తీసుకోక, "అయ్యగారిచ్చారు" అని మధుబాబు వంక చూపాడు.

కూల్‌డ్రింక్స్ నలుగురూ త్రాగగా, కుర్రాడు ఖాళీసీసాలు తీసుకుని వెళ్లిపోయాడు మల్లిక

పెండ్లికూతురిలాగా తలవంచుకుని కూర్చున్నది. మధుబాబు ఎటు చూడాలో అర్థంగానట్లు టెన్షన్‌గా వున్నాడు.

"మధుబాబు చాలా స్మార్ట్!" అన్నది సంధ్య, రహస్యంగా హరికృష్ణతో.

"ఊఁ!" అంటూ మూలిగాడు హరికృష్ణ.

"మీకంటే చాలా స్మార్ట్!"

"నాకంటేనా ?!"

"అవును! మీరు ఇంటికొచ్చిన పిల్లను ప్రేమించారు. అతను ఇంటెదురుగావున్న పిల్లను ఆకర్షించి, తన దగ్గరకు రప్పించుకున్నాడు."

"ఊఁ!" అంటూ సన్నగా దీర్ఘంతీశాడు హరికృష్ణ.

సినిమా జరుగుతున్నంతసేపూ సంధ్య, హరికృష్ణలు గుసగుసలాడుతుంటే, మధుబాబు, మల్లికలు మౌనంగా సినిమా చూశారు.

సినిమా కాగానే, ఎవరెవరు ఎటు వెళ్లాలా అన్న సమస్యను లేవనెత్తాడు హరికృష్ణ.

"మధుబాబు, మల్లికను ఇంట్లో దిగబెడ్తారు. మీరు నాతో బస్‌స్టాండుకు రండి" అన్నది సంధ్య.

ఇక ఎవ్వరూ, ఏం మాట్లాడకపోవడంతో "మధుబాబూ! మల్లికా! గుడ్‌నైట్!" అని, సంధ్య బస్‌స్టాండువైపుగా నడుస్తున్నది. హరికృష్ణ, మధుబాబుకు గుడ్‌బై చెప్పి, సంధ్య వెంట సైకిల్‌ను నడుపుకుంటూ వెళ్తూ,

"సంధ్యా! మల్లికను మధుబాబువెంట పంపడం సేఫ్ అంటావా ?" అన్నాడు భయంగా.

"ఏం పర్లేదు! మీరు నావెంట రావడంకన్నా, మల్లికవెంట మధుబాబు పోవడం చాలా క్షేమం!"

"ఏయ్ సంధ్యా! నేనంత పోకిరీవాడ్నా, నీ అభిప్రాయం ?"

"మీరు పోకిరీ అనుగాని, మధుబాబు జంటిల్‌మన్! నిజానికి మల్లికవెంట మధుబాబును పంపాలంటే సేఫ్ అవునా? కాదా? అని నా భయం."

హరికృష్ణ, సంధ్య నెత్తిన మొట్టికాయ వేయబోయాడుగాని సంధ్య చివాలున దూరంగా జరిగింది గలగల నవ్వుతూ.

30

గిరిజ మళ్లీ వారపత్రిక వచ్చేదాకా, అభిమానుల ఉత్తరాలు ఈ తడవ పత్రికలో ఎన్ని పడతాయోనని కలలు కన్నది. ప్రతిరోజు కొత్తగా కొన్న చీరలను ధరించి, ట్రిమ్‌గా అలంకరించుకుంటున్నది రచయిత్రి అన్న గ్లామర్ తోడుకాగా, ఫ్యాషన్‌బుల్‌గా అలంకరించుకోవడంవల్ల గిరిజ అనాకారి అని ఏకగ్రీవంగా తీర్మానించిన చాలామంది తమ నిర్ణయాలు సరియైనవా, కాలదోషం పట్టినవా, అని పునఃపరిశీలించుకున్నట్లుగా — 'ఏమోయ్! గిరిజా! నీకీ రంగుచీర బాగా నప్పిందోయ్! ఆ గాగుల్సు పెట్టుకుంటే, ఏంటో హుందాతనం వచ్చిందోయ్' అనడం మొదలెట్టారు.



సంతోషం సగం బలం అన్న లోకోక్తి, మూఢనమ్మకం, అన్న భావంపోయి, ఆ భావం ఆధునిక శాస్త్ర సమ్మతమైన అందం అభివృద్ధి చేసుకునే సాధనంగా కూడా గుర్తింపబడింగి ఏ బ్యూటీ ట్రీట్‌మెంటు క్లినిక్‌కు వెళ్లినా - ఎల్లప్పుడూ నవ్వుతూ, త్రేలుతూ, సంతోషంగా ఉండు, దిగుళ్లు మర్చిపో, అని సలహా ఇస్తారు తనను అంతా మహారచయిత్రి అంటుంటే, గిరిజ దేహంలోని ప్రతి అణువూ పులకించి నూత్న ప్రాణాన్ని పుంజుకుంటున్నాయి

స్వయంవరం

ఈ వారం రోజులలోనూ గిరిబాబు ఉత్తరాలు సౌమ్యంగా వస్తున్నాయి అది ఎరో సంతోష కరమైన విషయం

ఒకనాడు గిరిజ నీట్‌గా డ్రెస్ చేసుకుని, ఎనిమిదింబావుకల్లా స్టేషన్‌కు చేరి, నేరుగా బుక్‌స్టాల్ కెళ్లి, ఆనాడే వచ్చిన వారపత్రికను కొని, హడావిడిగా అభిమానుల ఉత్తరాల పేజీలు చూసింది రెండు వాక్యాలు చదువగనే బిత్తర పోయింది గిరిజ నవలమీద రెండే రెండు ఉత్తరాలు పడ్డాయి ఒక ఉత్తరం సారాంశం—నవల పరమ అసహ్యంగా ఉందని, రెండో ఉత్తరం సారాంశం నవల బోర్, అని

నెత్తిన జంట పిడుగులు పడ్డట్లుగా బాధ పడింది గిరిజ హడావిడిగా పత్రికను మడిచి బ్యాగ్‌లో పెట్టుకుని, బండిలోకి ఎక్కింది అయితే అక్కడ ఓ అమ్మాయి, అదే వారపత్రికను పట్టుకుని వుంది — దాదాపు ఏడుపుముఖంతో ఆ అమ్మాయికి ఎదురుగా కూర్చున్న సరోజిని విప్పారిన ముఖంతో చాలా అందంగా వుంది సరోజిని ప్రక్కన సంధ్య దిగులుగా కూర్చునివుంది గిరిజను చూసిన సరోజిని "రా! రా! గిరిజా! నీకోసం ఎదురుచూస్తున్నాము" అంటూ గిరిజను చెయ్యిపట్టిలాగి, తన ప్రక్కన కూర్చోబెట్టుకుంది

"ఆc! అమ్మాయ్! ఇక చదువు! ఆ ఉత్తరాలు!" అన్నది సరోజిని

ఆ అమ్మాయి చదవడం మొదలెట్టింది

"ఆశావాదం అన్న నవల పరమ అసహ్యంగా వుంది రచయిత్రికి బొత్తిగా సామాజిక స్పృహ లేదు ఆశావాదం అంటే ఏంటో, అత్యాశలు అంటే ఏంటో ఈ రచయిత్రికి తెలీదులా వుంది హీరో హీరోయిన్ల నడుమ నడుపబడిన ప్రణయం సరిగాలేదు అంతగా కింకెంతలెండి కుమారి గిరిజాకుమారి పాత్రల్లో రొమాన్సుంటుందని అనుకోవడం ఎంత తెలివితక్కువ అసహజ వాతావరణంతో, అభూత కల్పనలతో నవల అసహ్యంగా వుంది "

ఇట్లు,

— కత్తుల రత్తయ్య, కరీంనగర్

అంత విషాదంలోనూ, అమ్మాయిల ముఖాలలో నవ్వు తాలూకు ఛాయలు దొర్లాయి

సరోజని ముఖంలో ఆనందతాండవం జరిగింది, భీభత్సంగా

"ఆc! రెండోది గూడా చదువు!" హెచ్చరించింది సరోజని

"కుమారి గిరిజా కుమారిగారి 'ఆశావాదం' పరమ బోర్! పేజీకి రెండు ముద్దులూ, అధ్యాయానికి ఓ రేప్ సంఘటన వుంటున్న ఈరోజుల్లో, నాలుగు వారాల కథ జరిగినా హీరోయిన్‌ను, హీరో చిటికెనవేలితో గూడా ముట్టుకోకపోవడం అన్యాయం! అసలు రచయిత్రులకు లైసెన్సు పద్ధతి పెట్టాలి! మొగుడంటే సంపాదించి తెచ్చిపడేసేవాడనీ, పెళ్లాం అంటే నాలుగు మెతుకులు ఉడకేసి పెట్టేదనీ — అన్న అవగాహనలకు మించి ఎదగని, అసలు సంగతి తెలియని ఈ కుమారి రచయిత్రులను బాలల కథలు రాసుకోమని శాసించాలి!"

ఇట్లు,

— బృందావనం మదనమోహనగోపాలకృష్ణ, శృంగారపుపేట

ఎంత విషాదంలో వున్నా, అమ్మాయిలు ఆ ఉత్తరం రాసినవాడి పేరు విన్నాక నవ్వక తప్పిందిగాదు. సరోజని ఫొల్లున నవ్వింది, పైశాచిక వికృతత్వంతో.

గిరిజ, తన చేతిగుడ్డను నోటికి కుక్కుకుని, చివాలున లేచింది వెళ్ళిపోవడానికి. సంధ్య ఆశ్చర్యంగా, భయంగా గిరిజను చెయ్యి పట్టుకుని లాగి సీట్ మీదకు కుదేసింది. గిరిజ అగ్నిపర్వతం లాగా పగిలి, కుళ్ళి కుళ్ళి ఏడ్చింది. కండ్లకున్న గాగుల్సు కిందబడ్డాయి. గిరిజ చేతిగుడ్డను ముఖానికి కప్పుకుని నిర్లజ్జగా ఏడ్చేసింది. సంధ్య, గిరిజను అనునయించలేక తంటాలుపడింది.

అమ్మాయిలు పశ్చాత్తాపంతో విచారంగా ముఖాలు పెట్టారు. సరోజని వంక క్రూరంగా చూశారు.

సంధ్య కోపంగా సరోజనితో అన్నది — "మేడం! విద్యాధికులు అయివుండి, మా అందరి కంటే పెద్దవారై వుండి, ఇదేనా యువ రచయిత్రులకు మీరు చేసే నిర్వాకం?"

"బాగుందమ్మాయ్! నడిమధ్య నామీద ఎందుకు విరుచుకుపడడం? ఆ ఉత్తరాలు రాసింది నేనుగాదు. అది చదివింది నేనుగాదు! అయినా ఉత్తరాలు చూసుకుని విరగబాటును చూపడం మంచిదిగాదు."

నాలుగు వారాలుగా తనలో పేరుకున్న అక్కసును కక్కేశాక, సరోజని ముఖం హాయిగా వుంది. కానీ, అమ్మాయిలంతా క్రూరంగా మేడంను చూస్తూవున్నారు, వీలుంటే సరోజనిని కిటికీలో నుంచి బయట పారేద్దాం అని.

"గిరిజా ఏడవకు. విమర్శలను స్పోర్టివ్‌గా తీసుకోవాలి. అసలు విమర్శలే రచయితలకు మార్గనిర్దేశకాలు!" అన్నది సరోజని.

"చాలించండి మేడం! అవి ఇంగ్లాండులో చెప్పవలసిన మాటలు! ఇండియాలో కూయవలసిన కూతలుగాదు. మనకు విమర్శకులు అంటూ కొందరు ఏడ్చారా? నవలలు వ్రాసి, నడుములు విరిగిన పూర్వపు సినీ రచయితలూ, అచ్చులో పేరు చూసుకుందామనుకునే అర్భకులూ విమర్శకులుగా చెలామణీ అవుతుంటే, వాటికీ ఓ విలువ ఇవ్వాలంటారా? రామాయణం మీది నుండి, రత్తమ్మ నవలదాకా వస్తున్న విమర్శలు చూడ్డంలేదా మనం?" అన్నది సంధ్య, కోపంగా.

గిరిజ గ్లామర్, స్టేచర్ అలా భూపతనం అయి నెత్తురు ఓడుతుంటే, సరోజని మామూలు మనిషి అయ్యింది.

"ఐయాం సారీ! గిరిజా! ఏడవకు. అసలు సంగతి అంతా విడమర్చి చెబుతాను. ఏడవకుండా వినగలవా?"

గిరిజ దుఃఖం కొద్దిగా తగ్గినా, ఇంకా వెక్కుతూవుంది. సంధ్య, గిరిజ ముంగురులు దువ్వి, ముఖాన్ని తన చేతిగుడ్డతో తుడిచి, గిరిజను మందలిస్తూ, బతిమాలుతూ మెల్లగా గిరిజ దుఃఖాన్ని నివృత్తి చేసింది.

"గిరిజా! వింటున్నావా?" అడిగింది సరోజని.

"ఊఁ!" అన్నది గిరిజ.

"నీ నవల తాలూకు పారితోషికం ముట్టి ఎన్నాళ్ళైంది?"

"వారం పైనే అయ్యింది."

"హుఁ! అవును! వాళ్ళా రెండు మూడు రోజులు చూశారు పాపం! నీవు పోలేదు. అందుకే తగిలించారు రెండు బాంబులు!"

"ఏమిటి మేడం? మీరనేది?"

"ఏముందమ్మా? లౌక్యం! ప్రపంచం! ఆ పారితోషికం అందగనే ఆఫీసు కెళ్ళి, ముడుపులు చెల్లించుకోవాలి."

అమ్మాయిలంతా గోలగా అడిగారు — "మేడం! ఏమిటి మీరనేది? రచయిత్రి కావాలంటే లంచాలు ఇచ్చుకోవాలంటారా?"

"ఇచ్చుకోవాల్సిందే! కానీ, నీవు కలెక్టర్ పెండ్లానివైతే అవసరంలేదు. మినిస్టరు చెల్లెలివైతే ఏ ఖర్చూలేదు. నీవు సామాన్య వనితవై, రచయిత్రులు అనబడే వి. ఐ. పి. లిస్టులో చేరాలంటే ఫీజు చెల్లించుకోవాల్సిందే!"

అమ్మాయిలంతా నోళ్ళు వెళ్ళబెట్టుకుని సరోజని వంక చూస్తున్నారు, ఆశ్చర్యంగా.

"మేడం! అన్ని పత్రికలు అంతేనా?" అడిగింది సంధ్య, నిస్పృహగా.

"అన్నీ కాదనుకో! నా దృష్టిలో నాలుగైదు తప్ప, మిగతా అన్నీ అంతే!"

రైలు టకటకమని శబ్దం చేసుకుంటూ వెళ్తున్నా, పిన్‌డ్రాప్ సైలెన్సు ఉన్నట్లుగా ఫీలైంది ప్రతి అమ్మాయీ, ఆశ్చర్యంతో. వాళ్ళకింకా సరోజని చెప్పే కబుర్లు మింగుడు పడడంలేదు.

"జానికమ్మ అని ఓ సీనియర్ రచయిత్రి వుంది. అసలు చక్రం అంతా, ఆమె చేతిలో ఉంటుందట! ఆమె ఎంతోమంది రచయితలను సృష్టించింది. ఆమె పర్మిషన్ లేంది, ఆంధ్ర దేశంలో రచయిత్రి పుట్టదట! ఒకవేళ పుట్టినా, అర్ధాయుష్షు చావు వస్తుందట — గిరిజలా!"

"మైగాడ్! మేడం! ఇది నిజమే నంటారా?!" అడిగింది సంధ్య.

"పచ్చినిజం!"

"మీకెలా తెలుసు?"

"మనం... ఆ రోజుల్లో... కాలేజీ చదివే రోజుల్లో... ఓ కథ రాశాం!... అది అచ్చవడానికి తంటాలుపడ్డాం!... దానివల్ల నాకు రెండొందల యాభై వదిలింది. దాంతో బులపాటం తీరింది!"

సరోజని చెప్పే ప్రతి విషయం, అమ్మాయిలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.


"మరి ఇంతమంది రచయితలూ, రచయిత్రులూ ఉన్నారే? ఒక్కరూ ఈ అన్యాయాన్ని బయటపెట్టరేం?"

"వాళ్ళ ముఖం! వాళ్ళేం బయటపెడుతారు? అచ్చులో పేరు చూసుకోవాలనే యావ అల్పాహాలు తీసుకోవాలన్న యావలో సమానం. ఆ పత్రికల వాళ్ళే — వీళ్ళే విషయాన్ని గురించి రాయాలో, వేటినిగురించి రాయగూడదో నిర్దేశిస్తారు. ఆ రెండు పట్టాల నడుమ రచయిత ఉన్నంత కాలం, రచయితగా వుంటాడు. పట్టాలుతప్పితే...





మార్చి 24 నుంచి 28 వరకు రాజమండ్రి శ్రీరామకృష్ణ మఠం వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన రామాయణ చిత్రకళా ప్రదర్శనలో శ్రీమతి, శ్రీ పిలకా లక్ష్మీనరసింహ మూర్తిగార్ల చిత్రాలు ప్రదర్శించారు. పై చిత్రం : శ్రీ నరసింహమూర్తి సిల్కుపై చిత్రించిన 'కౌసల్యానందవర్ధన.' క్రింది చిత్రం: శ్రీమతి విజయలక్ష్మి చిత్రం "సీతాదేవి శ్రీరామచంద్రునికి కన్పించకుండాదాగుకొనుట". ఈ రెండూ నీటి రంగుల చిత్రాలు.



స్వ యం వ రం

అంతే సంగతులు! ప్రభుత్వాధికారుల లంచగొండి తనాన్ని గురించి రాయమంటారు మినిస్టర్ల ఘాతుకాలను గురించి రాయమంటారు వ్యాపారం చేసేవాడు, ఎంత నిజాయితీగా చేసినా దానిని దోపిడి అనాలి! కూలివాడు ఎంత అన్యాయం చేసినా సమర్థించాలి! పంటలు పండక రూపాయి బియ్యం, రూపాయిపదిపైసలైతే అది అన్యాయం స్టేషన్ దగ్గర దిగినప్పుడు, మేఘాలుపట్టి, సన్నచినుకులు పడుతుంటే, అర్థరూపాయి రిక్షా బాడుగకు, ఐదు రూపాయలు అడిగినా రిక్షావాడు న్యాయవంతుడు వరకట్నాలు, కులమతాలూ, పోవాలని నీవెంత గొంతు చించుకున్నా వాళ్ల కభ్యంతరంలేదు. ఈ దేశం వెధవది! ఈ సమాజం కుళ్లిపోయింది! ఈ దేశస్థులు వెధవలు! వీళ్ళ సంస్కృతి ఛండాలం! వీళ్ల ఫిలాసఫీ నాన్సెన్సు! అని రాసేవాళ్ళకు, అభ్యుదయవాదులు అని పేరు పెడతారు ఇంక వాళ్ళు ఆ పట్టాల మీదే దశాబ్దాలతరబడీ – మన గుంటూరు, విజయవాడ షటిల్ బండ్లలాగా తిరుగుతుంటారు ఎన్ని సంవత్సరాలు ప్రయాణం చేసినా, ఆ పాత స్టేషన్లెతగుల్తాయిగాని, కొత్త స్టేషన్ తగలదు.''

''మాడం! మీకు చాలా సంగతులు తెలుసులా వున్నాయి! మీ మొదటి కథకే రెండొందలయాభై ఖర్చు, అయిందన్నారు! మరి గిరిజ కథ రాసింది దాదాపు సగం నవల అయింది...'' అన్నది సంధ్య.

''అవునమ్మాయ్! అదో పద్ధతి! వాళ్ల దృష్టిలో రచనాపాటవం ఉన్నదనుకున్నవాళ్లను, ఒకటి, రెండు రచనలదాకా ఎదగనిచ్చి, అప్పుడు పడగొడుతారు. ఆ పాటవం లేదనుకుంటే, మొదట్నే మాడుమీద కొడతారు. ఇంకా మీకు తెలియని పాలిటిక్సు అనేకం ఉన్నాయి ఈ పత్రికలలో చాలామంది విదేశాలనుండి రహస్య నిధులు తెప్పించుకుని తింటూ, ఆ దేశాలకు చెక్కభజనను చేస్తారు.''

''ఇన్ని ఘోరాలు జరుగుతుంటే, ఎవ్వరూ ఆపలేరా?''

''ఎవరాపుతారు? ఈ దురన్యాయాలలో కొన్నింటనైనా ఆపుదామని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రయత్నిస్తే, ఆమె పాలనలోని లోపాలను ఒకటికి పదిరెట్లు చూపించి, ఆమెను పడగొట్టారు! ఏ ప్రభుత్వం అయినా ప్రయత్నిస్తే ప్రెస్ ఫ్రీడం పోతుందని గోల చేస్తారు వాళ్లలోవాళ్లే బయట పడకుండా జర్నలిస్టులే ఎథిక్సును సృష్టించు కున్నారు.''

అంతా దిగ్భ్రాంతులై సరోజిని చెప్పే విషయాలను విన్నారు

[ఇంకా వుంది]

ప్రియ మా ఇంట్లోకి వచ్చినప్పటి నుంచీ... మా అమ్మాయికి వంటిల్లే వైకుంఠం!




భోజనాల వేళ అయిందంటే చాలు... నాకు అదొక పరీక్షా సమయంలా వుండేది. దీనికి కారణం మా అమ్మాయే! ఇంతలో ప్రియ మా ఇంట్లో అడుగు పెట్టింది. పెడుతూనే పెద్ద మార్పు తెచ్చింది. ఇప్పుడు మా అమ్మాయి సుష్టుగా భోజనం చేస్తోంది. తిన్న ప్రతిసారీ పళ్లెం ఖాళీ చేస్తుంది.

అధునాతన ఫ్యాక్టరీలో, పరిశుభ్రమైన వాతావరణంలో చక్కని మసాలాలు, ఇతర దినుసులు మేళవించి చేసినవి కనుక ప్రియ పచ్చళ్లు నాణ్యతలో అసమానమైనవి. అది నేను కాదనను.

కాని ఇప్పుడో కొత్త సమస్య వచ్చి పడింది. ప్రియ నుంచి మా అమ్మాయిని దూరం చెయ్యడం రోజు రోజుకూ కష్టంగా వుంది. రోజంతా అది వంట గదికే అంకితమైపోతోంది. ఏదేమైనా అర్ధాకలితో మాత్రం లేవడం లేదు. అక్కడికి అదే పదివేలు! మీరు కోరే పలు రకాల్లో...

● మామిడికాయ ● టొమాటో ● నిమ్మకాయ ● అల్లం ● గోంగూర

ఇవన్నీ వెల్లుల్లితోనూ, వెల్లుల్లి లేకుండానూ అన్ని ముఖ్యమైన షాపుల్లో దొరుకుతాయి.



తయారుచేయువారు;
ప్రియ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్.

Marketed by Margadarsi Marketing PRIVATE LIMITED
Eenadu Compound, Somajiguda,
Hyderabad-500 004. Tel : 223422.



ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ

KIRON/PF/806

** సినిమా విశేషాలు **

—జి.వి.జి

అల్లుడు పట్టిన భరతంలో

బరువు తగ్గడానికి భామ పాట్లు

మాంబా (రమాప్రభ) చెమటలు కక్కుతూ లాన్ చుట్టూ పరుగెత్తుతోంది గొడుగు పట్టుకొని వెంట ఆంథోనీ రొప్పుతూ పరుగెత్తుతున్నాడు

''ఆంథోనీ! ఇదెన్నో గ్రౌండురా?''

''రౌండా, మేడమ్? ఇరవయ్యోదో, అరవయ్యోదో నేను లెక్కపెట్టలేదు ఆరువరకు లెక్కపెట్టి, అయ్యాక అప్పి ఆపేశాను ఇంక రన్నింగ్ ఆపేసి, వెయిట్ చూసుకుందాం, మేడమ్! రోజూ మీరు రన్నింగ్ చేస్తుంటే, భూమి అదిరి క్రాకులిచ్చేది ఇవ్వాళ అంతగా అదరడంలేదు తగ్గినట్టేమరి!'' అంటూ వెళ్లిన ఆంథోనీ వెయ్యింగ్ మెషిన్‌తో కుస్తీపట్టడం గమనించిన మేనేజర్ దాసు ''ఏం చేస్తున్నావ్ ఆ మిషన్‌తో?'' అడిగాడు ''మేడమ్ వెయిట్ చూసుకుంటామన్నారు, సార్ తగ్గకపోతే మరో పది రౌండ్లు పరుగెత్తి, నాచేత పులుసు కార్పించేస్తారు అంచేత దీంట్లో చిన్న అడ్జస్ట్‌మెంట్ చేశాను. ఇప్పుడు దీనిమీద ఏనుగెక్కినా – ఉడతంత బరువే వుంటుంది,'' అంటూ ఆంథోనీ ఆ మెషిన్‌ను తీసుకెళ్లి, మాంబా ముందు పెట్టాడు.

మాంబా బరువు చూసుకుంది. ''ఇదేమిటి, పది లీటర్లు తగ్గానా?''

''లీటర్లు కాదు, మేడమ్. కేజీలు–కేజీలు... పది కాదు, ఇరవై తగ్గారు మేడమ్! నిన్న ఎనభై. ఇవాళ అరవై.''

''ఇరవై తగ్గానన్నమాట? అందుకే గాలిలో ఏమిటో ఫ్లయ్యింగ్ చేస్తున్నట్టుంది. వెయిట్ తగ్గానుకాబట్టి – ఇక ఆమ్లెట్లు, బ్రెడ్‌లు, టోస్టులు – అన్నీ పట్టుకురా!''

మేనేజర్ దాసు దగ్గరగా వచ్చి, ''ఇంక మీరు తగ్గకండి, మేడమ్! ఆ పొడుగుకి, అందానికి ఆ మాత్రం వెయిట్ వుండితీరాలి. ఇప్పుడు మీరు పసితుమ్మెదలా కనిపిస్తున్నారనుకోండి. ఇక్కడ కాస్త సంతకం పెట్టండి,'' అంటూ ఓ ఫైలును అందించాడు.

''నాలో అంత మార్పు కనిపిస్తోందా, దాసూ! నువ్వనేది ట్రూనా?'' మాంబా కొంచెం మెత్తబడింది.

''అమ్మమ్మ! నా కళ్లను నేనే నమ్మలేక పోతున్నాను, మేడమ్! ములక్కాడల్లాంటి మీ వేళ్ళు పెన్సిళ్ళంత చిక్కిపోయాయి. సొరకాయల్లాంటి మీ చేతులు పొట్లకాయల్లా అయిపోయాయి. గుమ్మడికాయంతటి మీ మొహం బుజ్జి టొమేటో పండంత అయిపోయింది. ఇప్పుడు మీరు అందానికి, ఆకర్షణకి మరో పేరులా వున్నారంటే నమ్మండి. ఇక్కడ కూడా ఒక సంతకం పెట్టండి,'' అంటూ దాసు మరో కాగితం అందించాడు



పొగడ్తలతో పొంగిపోయే యజమానురాలికి నయవంచనతో మోసంచేసే మేనేజర్ దాసుగా పి. ఎల్. నారాయణ నటించిన డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ ''అల్లుడు పట్టిన భరతం'' త్వరలో విడుదలవుతుంది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో డి. వి. ఎస్. రాజు నిర్మాత.

''గోలవారమ్మ''

పి. వి. రాజు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రైన్‌బో సినీ ఆర్ట్స్ వారి పై చిత్రం షూటింగ్ మార్చి 25 న కాకినాడలో మొదలైంది. కవిత, సత్యనారాయణ, నరసింహరాజు, నాగభూషణం, కాంతారావు, సారథి, చిట్టిబాబు, మాడా, కె. కె. శర్మ, పొట్టిప్రసాద్, గోకిన రామారావు, భీమరాజు, అప్పారావు, మార్యచంద్రరావు, జయమాలిని పాత్రధారులు. డి. వి. నరసరాజు మాటలు, చక్రవర్తి స్వరకల్పనలో వీటూరి, వేటూరి, జాలాది గీతాలు రాశారు. ఛాయ, శిల్పం, కూర్పు, సహకార దర్శకత్వం, ప్రొడక్షన్‌లను పి. దేవరాజ్, భాస్కరరాజు, ఎం. రామారావు, ఈశ్వరగంటి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. కె.కె.శర్మ నేతృత్వంలో కె.వి.జి. కె. రెడ్డి సమర్పించే ఈ చిత్రానికి శలాటం వెంకటేశ్వరరావు,కొండేపూడిసుబ్బారావునిర్మాతలు



''కాంతయ్య–కనకయ్య'లో ఒక దృశ్యం

మరో ప్రేమ కథలో మనసులను ద్రవింప చేసే వ్యథ

''రవీ! వీధిలో జరిగిన వేడుక సరిపోదని మా ఇంటికే వచ్చారా? ఇంటికి వచ్చిన వాళ్ళను మాట్లాడకుండా పంపించడం మర్యాద కాదనే – మీతో మాట్లాడుతున్నా మీరూ అదే సంస్కారం చూపించాలి'

''రాధా! నన్ను నువ్వు అపార్థం చేసుకుంటున్నావు''

''లేదు నా అనురాగాన్ని అపార్థం చేసుకొని, మీరు నా వెంబడే నీడలా వస్తున్నారు ఇప్పుడు నేను ఇంకొకరి భార్యను''

''అది నాకు తెలుసు''

''తెలిసే నన్నెందుకిలా వెంటాడుతూ వస్తున్నారు? మీ మనస్సులో ఏదో దురుద్దేశం ఏర్పడివుంటుంది అందుచేతనే నాతో ఆటలాడుతున్నారు'

'రాధా! నన్నే అంటున్నావా ఈ మాట? ఆనాటి ఏకాంతంలో కూడా మన అనురాగాన్ని హద్దుల్లో వుంచాము కదా?'

'అనురాగం మనిషిని దేవుణ్ని చేస్తుంది కామానికి కరుణలేదు, నీతిపరుడైన మనిషిని కూడా మృగంగా మారుస్తుంది'

''మరి, మృగంగా మారిన క్రూరుణ్ని – నిన్ను కాపాడ్డంకోసం నేను చేతులారా ఖూనీయే చేశానే – జ్ఞాపకంలేదా, రాధా? ఖూనీకోరనే పేరుతో జైలులో నేను అనుభవించిన బాధలకు, నీ భవిష్యత్తు నాశనం కాకూడదని – నీ జీవితానికి మచ్చ రానివ్వకుండా చేసిన త్యాగానికి, నేను నీ దగ్గర్నుండి ఆశించేదేమిటో చెప్పనా? ఆప్యాయమైన మాట చల్లని లాలన దానిక్కూడా మరి నేను అర్హతలేనివాణ్నయ్యానా?''


రవీ! నాకోసం చేసిన త్యాగాలను నేనెప్పుడూ మరచిపోలేదని తెలుసుకోండి అయితే, ఇలా కలియడం ఇక ముందు జరక్కూడదని కోరుతున్నాను మనమీద సమాజం సందేహించడం ప్రారంభించిందంటే – స్థిరంగా వున్న నా జీవితంలో ప్రళయమే ఏర్పడుతుంది నన్ను మరచిపొండి వెళ్ళండి దయవుంచి వెళ్ళండి''

కమలహాసన్, సుజాత నాయకా నాయికలైన శ్రీ ఆలయమ్మన్ క్రియేషన్స్ ''మరో ప్రేమ కథ'' చిత్రానికి వై వెంకటేశ్వరరావు, వై చిట్టిబాబు నిర్మాతలు ఎస్ పి ముత్తురామన్ దర్శకుడు

రెండు సంస్థల సంయుక్త చిత్ర నిర్మాణం

''సీతామాలక్ష్మి, గోరింటాకు'' తీసిన యువచిత్ర, ''విజయ, బొమ్మరిల్లు, బొట్టు–కాటుక'' వగైరా చిత్రాలు తయారుచేసిన శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ కె. కె మురారి, విజయ బాపినీడు ఆధ్వర్యంలో ప్రారంభించే చిత్రానికి సంగీతం శ్రీనివాసరావు దర్శకుడు









'రాధా మై డార్లింగ్'లో విజయకళ




ధర్మ

ఇల్లే స్వర్గం

"మిడిమిడి జ్ఞానంతో చేతికందిన స్వర్గాన్ని కాదని, ఊహా సౌఖ్యాల కోసం అందని మావిపళ్ళకు అర్రులుచాచి, బతుకును బండలు చేసుకున్న ఒక ఆధునిక యువతి ఒక స్త్రీ నిరాదరణకు లోనై మంటొగ్గకు – మాణిక్యానికి తేడా తెలుసుకోలేక నారీ ద్వేషిగా మారిన ఓ గ్రామీణ యువకుడు చెయ్యని తప్పుకు శిక్షించబడి, హైందవనారి కాంక్షించే పతి ప్రేమకు దూరమైన ఒక అమాయకురాలు ఈ మూడు పాత్రలతోపాటు, మరికొన్ని ఉపపాత్రల చుట్టూ తిరిగే 'అవకాశం జానెడు, ఆశ బారెడు' అనే సామెతను నిరూపించే చక్కని కథ," అన్నారు నటరాజా ఆర్ట్ క్రియేషన్స్ 'ఇల్లే స్వర్గం" చిత్రానికి దర్శకత్వం నెఱపిన గార సత్యనారాయణమూర్తి, బి ఎ (లిట్) చంద్రమోహన్, మాధవి, రోజారమణి, మమత, అల్లు రామలింగయ్య, నాగభూషణం, పద్మనాభం, ఛాయాదేవి, అనిత, పుష్పకుమారి, నిర్మల, పొట్టిప్రసాద్, సాక్షి రంగారావు, ముక్కామల, దాసరి గోపాల్, రవికాంత్ పాల్గొన్నారు బొల్లిముంత శివరామకృష్ణ, రమేష్‌నాయుడు, బాబూరావు, వీరప్ప, అశోక్‌కుమార్, రంగారావు, సీను, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు సాంకేతిక సహకారంతో వేంద్రపు శంకరరావు, నెరుసు సూర్యనారాయణ సమర్పించే ఈ చిత్రం రీ రికార్డింగ్ పూర్తిచేసుకొని, విడుదలకు సిద్ధంగా ఉంది డాక్టర్ చీకటి ఆంజనేయులు, దాసరి గోపాలకృష్ణ, శంభంగి అప్పారావు నిర్మాతలు

"తండ్రీ కొడుకుల సవాల్"

కె ఎస్ ఆర్ దాస్ డైరెక్షన్‌లో డి విజయ కుమార్ నిర్మించే డి వి కె ఫిలిమ్స్ వారి పై చిత్రంలో జయంతి, దీప ఇంతవరకు ఎన్నికయ్యారు యడవల్లి దుర్గాప్రసాద్ నిర్మాణ సారధ్యం వహిస్తారు





తప్పెటలో ప్రభ

'మానవులు–మమతలు'లో జ్యోతిలక్ష్మి

పొదరిల్లులో పన్నీటి జల్లులు

హాల్లోంచి చంద్రం (చంద్రమోహన్) గబగబా తన గదిలోకి వెళ్ళాడు. పుస్తకం చదువుకుంటూన్న జయ (దీప)ను చూశాడు. 'నీకు ఉద్యోగం వచ్చింది జయవల్లనే!'' అన్న బావ – రాజా మాటలు గుర్తుకొచ్చాయి. తను ముందుగా పలకరించడానికి మొహమాటపడి, చిన్నగా దగ్గాడు. జయ తలతిప్పి చూసేసరికి తనూ పక్కకు తిప్పుకున్నాడు. ఏం మాట్లాడాలో తోచక హాలు వైపు తిరిగాడు. వదిన అక్కడ లేదని తెలిసి కూడా 'వదినా!' అని పిలిచాడు.

''ఆవిడ లేదు,'' జయ సమాధానమిచ్చింది.

''నాకు ఆకలేస్తోంది. ఆవిడ లేకపోతే ఇంకెవరూ వడ్డించేవాళ్ళు లేరా?'' తనలో తను అనుకుంటున్నట్లు గొణిగాడు.

జయ వెంటనే వంట గదిలోకి వెళ్ళి, అన్నం వడ్డించి, ''అన్నం వడ్డించాను. తినే వాళ్ళొచ్చి తినొచ్చు,'' అంది.

చంద్రం వస్తూ, ''తినేవాళ్ళం మేమే,'' అంటూ పీటమీద కూర్చున్నాడు. అన్నం తింటూ, ''ఎదుటివాళ్ళు తిన్నారో లేదో తెలుసుకోవడం నా ధర్మం,'' అంటూ నవ్వాడు.

జయ కూడా ఫక్కున నవ్వింది.

డైరెక్టర్ ఎం ఎస్ కోటారెడ్డి ''ఎన్నాళ్ళ నుంచో ఎడమొహంగా వున్న ఆ ఇద్దరూ పన్నీటి జల్లుల్లాంటి ఆ నవ్వులతో ఒకటవుతారు'' అని సందర్భాన్ని వివరించారు.

శంకరరెడ్డి, వి ఎస్ నాయుడు నిర్మించే మధు చిత్ర వారి ''పొదరిల్లు''లో మురళీమోహన్, శ్రీధర్, నాగభూషణం, జయలక్ష్మి, జయమాలిని తెరముందు – సత్యానంద్, జె వి రాఘవులు, పి భాస్కరరావు, రాజగోపాల్ తెర వెనుక కృషి చేశారు.

సినిమా



'మరో ప్రేమ కథ'లో కమల్‌హాసన్, సుజాత

ఎ వి ఎం వారి తాజా చిత్రం

తిరుపతి దగ్గర తొండవాడ గ్రామంలో స్వర్ణముఖి, భీమ, కల్యాణి అనే మూడు నదులు కలిసేచోట శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయం ఉంది ఆ ఆలయం పూజారి (ధూళిపాల) విషనాగు కాటుకు బలి అవుతాడు విలపిస్తున్న అతని కొడుకు రవి (మాస్టర్ వెంకటేశ్వర్లు)ని వినాయకుడు ఏనుగు రూపంలో వచ్చి ఓదార్చి, తొండంతో అతని చేతిని పట్టుకొని నూతి దగ్గరికి తీసుకెళ్లడం, బాల్చీతో నీళ్ళు తోడి అతనికి స్నానం చేయించే సన్నివేశాలను ఎంతో నైపుణ్యంతో డైరెక్టర్ రాజశేఖర్ చిత్రీకరించారు రవి పెద్దయ్యాక నరసింహరాజు, ఇంకా రతి, మేనక, పద్మనాభం, బాలకృష్ణ, మిక్కిలినేని, రామదాసు, విజయన్, బేబీ కాంచన పాత్రధారులు ఎస్ ఆర్ నంది సంభాషణలు, చక్రవర్తి సంగీతం, రావ్‌మూరి సహకార దర్శకత్వంతో కుమరన్, శరవణన్, బాలసుబ్రహ్మణ్యన్ నిర్మాతలు

"ధర్మం దారి తప్పితే"

"ఫస్ట్ కాపీ రెడీ అయింది త్వరలో రిలీజ్ చేయబోతున్నాం," అన్నారు శ్రీ కనకదుర్గా పిసి ఎంటర్‌ప్రైజెస్ పతాకంలో పై చిత్రాన్ని నిర్మించిన ఎస్ శకుంతలాదేవి రంగనాథ్, చంద్రమోహన్, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, సాక్షి రంగారావు, రాజనాల, కె కె శర్మ, కె వి చలం, ప్రభ, ఉషచౌదరి, హలం, జ్యోతిలక్ష్మి, విజయభాను పాల్గొన్నారు భీశెట్టి లక్ష్మణరావు సంభాషణలకర్త ఎం రంగారావు సంగీత దర్శకుడు శ్రీనివాసరెడ్డి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు నిర్మాణత ఎస్ రామనాథం

"మానవులు - మమతలు"

"మా చిత్రానికి 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చారు మే రెండవ వారంలో రిలీజ్ చేయాలను కుంటున్నాం," అన్నారు పై జంగిల్ చిత్రాన్ని నిర్మించిన శ్రీ విజయరాజేశ్వరి ప్రొడక్షన్స్ అధినేత కె బాల అంకిరెడ్డి రకరకాల భాషలూ, మనస్తత్వాలూ గల మనుష్యులతో పయనిస్తున్న ఓ ఓడ నడిసముద్రంలో పెనుతుఫానులో చిక్కుకుంటుంది అది మునిగేలోగానే అందులో ఉన్న వజ్రాలు దొంగిలించిన ముగ్గురు ద్రోహులు, హీరో భరత్, అతని చెల్లెలు భవాని, మరికొందరూ ప్రాణగండం తప్పించుకొని, తీరానికి కొట్టుకొచ్చి పడ్డారు ఆకలిదప్పులతో పక్కనే ఉన్న కారడవిలోకి తలా ఒక దారిగా ప్రవేశిస్తారు అక్కడి నరమాంసభక్షకులైన ఆటవికుల వలలో చిక్కుకుంటారు వాళ్ళను సంస్కరించడానికి భరత్ ఓ వైపున ప్రయత్నిస్తుంటే – మరో వైపున దోచుకున్న వజ్రాలను ఒకరికి దక్కకుండా మరొకరు కాజేసే ప్రయత్నంలో ఉంటారు ద్రోహులు మరోవంక క్రూరమృగాల దాడి మనిషికి మనిషికి మధ్య మమతానురాగాలు ఉండాలే కాని ఈర్ష్యాద్వేషాలవల్ల ప్రయోజనం శూన్యమని చివరికి నిరూపిస్తాడు భరత్ తెరముందు – ఈశ్వరరావు, హరనాథ్, కె వి చలం, సిలోన్ మనోహర్, రామచంద్రారెడ్డి, హలం, విజయలక్ష్మి తెరవెనుక – భరత్, సత్యం, సాయిప్రసాద్, మోహన్, రంగారావు కృషి చేశారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం చంద్ర, శ్రీనివాస్

మిస్టర్ రజనీకాంత్'లో పద్మాఖన్నా




శ్రీ వెంకటేశ్వరా మూవీ క్రియేషన్స్

ఆటగాడు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం: తాతినేని రామారావు

సంగీతం: చక్రవర్తి



లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర



సినిమా

మాయదారి కృష్ణుడులో మాయదారి కేస్‌లు

ఆ ఊరికి కొత్తగా వచ్చాడు కృష్ణ (రజనీకాంత్) ఇన్‌స్పెక్టర్‌గా ఛార్జి తీసుకున్న వెంటనే అతనికొచ్చిన కేసులు

ఒక కానిస్టేబుల్ (బాల్జీ) ఒక పర్సు, ఒక గంగాళం, ఒక బాయిలరు ఈ మూడూ ఊళ్ళోవాళ్ళు పట్టుకొని అప్పజెప్పారు '

ఇన్‌స్పెక్టర్ కృష్ణ ''అంటే, మీరు పట్టుకోలేదన్నమాట! ఇంతకీ, అవి పోగొట్టుకున్న అభాగ్యులెవరు ?''

హెడ్‌కానిస్టేబుల్ (కె వి చలం) 'పర్సు పోగొట్టుకున్న అమాయకుడ్ని నేనే'

జూనియర్ కానిస్టేబుల్ (బాల్జీ) ''గంగాళం మా అత్తగారిది, సార్!''

రైటర్ (కె కె శర్మ) ''బాయిలర్ నా సెకెండ్ వైఫ్‌ది, సార్!''

వాళ్ళవంక విభ్రాంతపోతూ చూశాడు ఇన్‌స్పెక్టర్ కృష్ణ

మేలో విడుదలయ్యే దేవర్ ఫిలిమ్స్ 'మాయదారి కృష్ణుడు' చిత్రానికి సి దండాయుధపాణి నిర్మాత ఆర్ త్యాగరాజన్ దర్శకుడు రావుల అంకయ్య గౌడ్ — వరల్డ్ నెగెటివ్ రైట్స్ హోల్డర్

వాసిరాజు చిత్రానికి దాసరి

'బొమ్మలకొలువు — ఈ నెల 24 న విడుదలవుతుంది 26 నుంచి 'రోజులు మారాలి' రెండో షెడ్యూల్ ప్రారంభమవుతుంది జయశ్రీ చిత్ర పతాకంలో నిర్మించే 'తెలుగు తల్లి' చిత్రానికి దాసరి నారాయణరావు రచన దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు శారద, చంద్రమోహన్ నాయికా నాయకులు ఒక ఆఫ్‌బీట్ ప్రణయగాథను ఇరవై రోజుల్లో ఒకే షెడ్యూల్‌లో హైదరాబాద్‌లో తీయాలని ఉంది ఆ తర్వాత జై ఆంజనేయ' సోషల్ ఫాంటసీ చిత్రాన్ని మొదలెడ్తాను' అంటూ తన పథకాలను వివరించారు నిర్మాత వాసిరాజు ప్రకాశం

ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్

కె ఎస్ ఆర్ దాస్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో గుండు సత్యనారాయణమూర్తి నిర్మించే ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్''లో రజనీకాంత్, కవిత, పండరీబాయి, లీలావతి, విష్ణువర్ధన్, నరసింహరాజు, బొంబాయి శెట్టి, పద్మాఖన్నా పాల్గొన్నారు రాజశ్రీ, సత్యం, ఎస్ ఎస్ లాల్ తెరవెనుక కృషి చేశారు ★

నాగమల్లిలో మల్లిక

సమాజానికో సందేశం

స్టేషన్‌బైట రిక్షా దిగుతూండగా... ఆవిర్లు విడుస్తూ అప్పుడే కదిలి, మరుక్షణంలోనే వేగాన్ని పుంజుకుంటూన్న ట్రైన్ నన్నెంతో నిరాశ పరిచింది. ఎప్పుడూ రైళ్లు లేటే కదాని నేనీవేళ రెండు నిముషాలు ఆలస్యంగా చేరుకుంటే, అలా అనుకోటం తప్పని నిరూపించిందీ రైలీవేళ. చేసేదేంలేక, ఏ ఎస్సెమ్ ఆఫీసుకెళ్ళి కనుక్కుంటే తరువాతిబండి గంటన్నర తర్వాతగానీ లేదనీ, అది ఇరవై నిముషాలు లేటుగా ఎడుస్తూందనీ తెలిసింది. జీవితంలో... దేనికోరకైనా ఎదురు చూడటమంటే...పరమ చికాకు! సగం జీవితం నిరీక్షణలో నాశనమైపోగా, మిగిలిన సగమూ బ్రతకాలన్న కోరిక తీరేందుకు పడే ఆరాటంలో ఆరిపోతుంది. ఆశయాలూ, ఆదర్శాలూ... ఇకవీటి గురించి ఆలోచించేందుకు మిగిలిందేముంది ?

రెస్టారెంట్ వైపు వెళ్తూంటే అప్రయత్నంగా అప్పర్‌క్లాస్ వెయిటింగ్ రూమ్ వైపు నా దృష్టి మరలింది...

ఇందిర !

క్షణకాలంపాటు నా మనసులో ఇందిర రూపం వివిధ భంగిమల్లో విన్యాసం చేసింది.

నాలుగు సంవత్సరాల క్రితం ఆమెను ఒకటి రెండుసార్లు ఎప్పుడైనా చూసిన వాళ్ళు ఇప్పుడు మళ్ళీ గుర్తుపట్టడం కష్టం.

ఆమెతో మాట్లాడాలా వద్దాంటూ మనసు

నటరాజ్ మక్కామల



ఘర్షణ పడుతూంది. లోపల సోఫాలో ఒంటరిగా కూర్చొని ఏదో పత్రిక పేజీలను తిరగేస్తూన్న ఇందిరను అలా బైటనుంచే చూస్తూ నిల్చొన్నాను.

మాట్లాడకూడదన్న పట్టుదలను మాట్లాడాలన్న కోరిక జయించింది.

దగ్గరగా వెళ్ళి నేను పిలవబోయేంతలో తనే తలెత్తి, ఎదుట అలాకనిపిస్తూంది నేనేవాన్నట్లుగా నా వంక ఆశ్చర్యంగా చూసింది. ఆమె మనసులో మెదుల్తూన్న ఆ ఆలోచనలను చదవటానికి ప్రయత్నించాను, కానీ సాధ్యం కాలేదు.

నాకు తెలిసినంతవరకూ ఇందిరను ఏనాడూ ఎవరూ అర్థం చేసుకోలేక పోయారనే నా నమ్మకం. అందుక్కారణం ఆదామెలోని గొప్పతనమో, ఎదుటివారి అసమర్థతో నాకు ఈ నాటికీ అంతు పట్టలేదు.

ఇందిర నన్నలా చూడటంలో ఎంతమార్పు ? ఆమార్పు అర్థాన్ని సరిగా అర్థం చేసుకోలేక పోతున్నాను. నేను పెదవి విప్పబోయేంతలో తనే పలుకరించింది.

"కులాసానా ? ... "నన్ను పలకరించటంలో అంత బాధెందుకో కూడా అర్థంకావటంలేదు.

ఆమెలో కొట్టొచ్చినట్లు కనుపిస్తూన్న అవేక

సమాజానికో సందేశం

మార్పులకు కారణాలను వెదకటానికి ప్రయత్నిస్తూ నవ్వి ఊరుకొన్నాను

"ఈ నాలుగేళ్ళలో విశారంతగా ఏమీ మారలేదు" నవ్వింది

ఇందిర నవ్వినప్పుడు ఆమె అందం ద్విగుణీకృతమయ్యేది ఇప్పుడీ నవ్వులో జీవాన్నే చూడలేకపోతున్నాను బలవంతాన పెదాల్ని కదిలించినట్లుంది

"మీరిక్కడ ఉంటున్నారని ఈమధ్యనే తెలిసింది"

"ఎలా ?"

"ముకుందం చెప్పాడు" అంటూ తలొంచుకుంది

ముకుందం !. ఇంకా ఇందిర నీడనే బ్రతుకుతున్నాడన్నమాట ప్యారసైట్ !

"ముకుందం నన్నింకా విడిచిపెట్టలేదానేకదా మీరాలోచిస్తూంది ?"

తన ఎదుటి మనిషి మనసులో మెదిలే ఆలోచనలను ఇందిర ఇట్టే కనిపెట్టేస్తుంది ఆమె ఆ ప్రత్యేకత కొన్ని సమయాల్లో ఎదుటివాళ్లను చాలా ఇబ్బందుల్లో ఇరికిస్తుంది

"ముకుందానికీ నాకూ పెళ్లయిందంటే మీరు నమ్మలేరేమో !"

"వ్వాట్ ?!"

నన్ను నేను నమ్మలేనట్లుగా వుంది వాళ్ళిద్దరికీ పెళ్ళయిందని ఇందిరే స్వయంగా చెప్తూన్నా నమ్మలేక, అదెలా సాధ్యమవగలదని ఊహలకందక ఉక్కిరిబిక్కిరవుతూన్నాను

తన తల్లిదండ్రులను కాదని ఆ కన్నవారి మమకారానిక్కూడా దూరమయ్యేందుకు ఇందిర సిద్ధపడిందంటే అదామె ఇష్టానికీ, కోరికకూ, ఆమె అంతరాత్మకూ సంబంధించిన విషయం కట్టుకొన్న భర్తను కూడా ఒదిలేసి ముకుందంతో వెళ్లిపోయిందంటే అది ఆమె స్వార్థం తనతో చేయించిన సాహసమే కానీ, ముకుందం మీదున్న ప్రేమాభిమానాలు కాదు ఆమెచేత అలా చేయించింది ముకుందం ఇందిరమీద పెంచుకున్న ఆశకూడా కాదు అందుక్కారణం మళ్లీ పెళ్లి చేసుకోవాలన్న కోరిక తలెత్తినా, ముకుందం లాంటి క్యారెక్టర్‌ను ఇందిర ఎన్నుకున్నదంటే అది ఆమె తన ఇష్టానుసారంగా తీసుకున్న నిర్ణయం మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ కాలేదు ఎలాంటి కారణాలు ఆ పెళ్లికి అనుకూలించాయో ఊహించటంకూడా కష్టతరం ! వాళ్లిద్దరకూ పెళ్లయిందన్నది నిజమని నమ్మబుద్ధి కావటంలేదు.

అదే మాట ఇందిరతో అన్నాను

ముకుందం తన తెలివితేటలతో ఏవో పరిస్థితులను సృష్టించి, ఎలాగో నమ్మించి, కేవలం ఆమెపై అతనెప్పటినుంచో పెంచుకొన్న కోర్కెను తీర్చుకోటానికి అతను విసిరిన వలలో ఇందిర చిక్కుకుపోయింది

"మీ ఇద్దరికీ పెళ్లయిందా ? ముకుందం నిన్ను పెళ్లాడాడా ?" అనడిగాను

నవ్వి, "మీ అంత తార్కికంగా నేను మాట్లాడలేను అలా మాట్లాడగలగడం మీ గొప్పతనమో, మాట్లాడలేకపోవడం నా చేతకానితనమో నాకు తెలీదు" అని ఓ క్షణం ఆగి, "కానీ మా పెళ్లయిందన్నది మాత్రం నిజం" అంది ఇందిర, 'పెళ్లి'ని బాధగా ఒత్తి పలుకుతూ,. ఆ బాధను తనలోనే దాచుకోటానికి ప్రయత్నిస్తూ

"మీ ఇద్దరకూ పెళ్లవటం ముకుందం నిన్ను పెళ్లాడటం ఒకటి కాదు కానీ, నువ్వతన్ని.." ఇందిర నవ్వు మరింక మాట్లాడనీకుండా చేసింది

ఆమె నవ్వు నవ్వొకప్పుడు కొన్ని రాత్రులు నిద్రపోనీకుండా పిచ్చివాణ్ణి చేసేది ఇప్పుడు ఆ నవ్వులో నుంచి తొంగి చూస్తూన్న విషాదం నన్ను పిచ్చివాణ్ణి చేస్తూంది

భారంగా శ్వాస విడుస్తూ,

"నేను నవ్వి ఎన్నాళ్లయిందో" అంది, నీరసంగా

"నువ్వానాడు నన్ను కనీసం ఓ స్నేహితుడిగానైనా భావించుంటే ఈవేళిలా మాట్లాడవలసొచ్చే అవసరం వుండుండేది కాదు" గతాన్నోసారి గుర్తు చేసాను

" నీ కోరికలకు వారధి కట్టాలన్నది కాదు నా ధ్యేయం ! నీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, నీ నిర్ణయం గురించి మరోసారి నిదానంగా ఆలోచించమని నేచేప్పే ఈ రెండు మాటలూ కేవలం ఓ సలహా మాత్రమే మనిద్దరి మధ్యా ఎలాంటి సంబంధమున్నా నీ జీవితాన్ని శాసించే అధికారం నాకులేదు ఆ మాటకొస్తే, ఎవరూ ఎవర్నీ ఆదేశించలేరు అసలు ఎవరిమీద వాళ్లకే అధికారం లేనప్పుడు మరో వ్యక్తిని ఆదేశించటం మూర్ఖత్వం ! కానీ, మంచి చెడ్డల గురించి ఆలోచించగలిగే నీ మనస్సాక్షి నీ మేలే కోరుతుంది కనుక దానినే అనుసరించటానికి ప్రయత్నించు నీ మనసుకు బాగోగుల గురించి స్థిమితంగా ఆలోచించే సమయాన్ని కల్పించిం తర్వాత నువు తీసుకొనే నిర్ణయం నీ భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది ."

నాలుగేళ్లక్రితం మేం వేసిన 'ఓ నాటకం'లోని హీరో డైలాగులివి !

ఇందిర హీరోయిన్, నేను హీరో, ముకుందం విలన్‌గా మా కళాసమాఖ్య ఎన్నో నాటకాలను ప్రదర్శించింది ఆ మా ట్రూప్ ఆంధ్రదేశంలోనే కాక, ఎన్నో చోట్ల ఎంతో ఘనతను సంపాదించుకుంది ఇది నాలుగేళ్లనాటిమాట ఆ తర్వాతి సంవత్సరంలో కొన్ని సంఘటనలు మా జీవితాలనే మార్చివేసాయి ఓ సంవత్సరం తర్వాత మేం విడిపోవాల్సొచ్చింది

ఇద్దరి మధ్యా చోటు చేసుకున్న మౌనం మేం ఇప్పుడు పరాయివాళ్లమన్న భావనను గుర్తు చేస్తూండడం భరించలేనట్లు, తెగిపోయిన సంభాషణను తిరిగి అతుకుపెట్టింది ఇందిర

"జీవితం ఎంత విచిత్రమైంది ? కొన్ని బ్రతుకుల్లోని రవ్వంత సుఖానిక్కూడా నోచుకోని దురదృష్టపు జీవితాలెందుకు సృష్టిస్తాడో ఆ భగవంతుడు ?"

"కలల్నీ, కథల్నీ నిజమనుకొని వాటిని అనుభవించాలని భ్రమించేవాళ్లు ఆ ప్రయత్నంలో మోసపోయి, ఓటమిని అంగీకరించే శక్తిలేక తమ మూర్ఖత్వాన్ని నిందించుకొనే ధైర్యంలేక, తమ తప్పులన్నింటినీ మరొకడి మీద మోపటానికి దేవుడనేవాణ్ణి సృష్టించుకుంటారు అటువంటి వాళ్లంటే నాకు ఎలాంటి గౌరవమూలేదు"

"నేనన్నానూనా ?"

"నువ్వూ అటువంటి దానివయితే ! "

"కాకపోతే ? '

"నువ్వినాడింత విచిత్రంగా భగవంతుడనేవాణ్ణి తల్చుకోవలసి వచ్చుండేదికాదు"

మరో సమయంలో ఐతే ఆమె ఆ సజల నేత్రాలను ఓ క్షణం ముద్దాడి ఇందిరను గుండెలకు హత్తుకొని ఊరడించాలనిపించి వుండేది

"ఇప్పుడు మీ కాపురం మద్రాసులోనా ?" ఈసారి సంభాషణను మళ్లీ పట్టాలమీదకెక్కించటం నా వంతయింది

"నా కాపురం మద్రాసులో ముకుందం అప్పుడప్పుడు ఒస్తూంటాడు" తనలో చెలరేగుతూన్న తుఫాన్ను ఏమాత్రం బైటపడనీకుండా వుండాలని ప్రయత్నిస్తూ, నా మాటలను సవరించింది ఇందిర

"అఫ్‌కోర్స్ అది నేనూహించగల్ను ! నీ జీవితం ఎలా గడుస్తూంది ?"

ఓ క్షణం సందేహించి,

"చెబితే బాధపడరు కదూ ! " అంటూ ఇందిర నావంక చూస్తూంటే, ఆ చూపులో ఎంతో స్పష్టంగా వ్యక్తమవుతూన్న ఆవేదన నన్ను అంతకన్నా ఎక్కువగా కలవరపరుస్తూంది

"బాధపడేందుకేముంది ?" చెప్పమన్నట్లుగా చూసాను

"నేను ఆడదాన్ని !..." ఎంత ఆపుకోవాలని ప్రయత్నించినా, ఆమెలోని దుఃఖమంతా ఒక్కసారిగా బైటకు పెల్లుబికింది ఆనాటి తన కోరికలు ఈనాడు కరిగి, కన్నీరుగా మారి, అందం ఇనుమడించుకుపోతూన్న ఇందిర చెక్కిళ్లమీదుగా నదులై ప్రవహిస్తూన్నాయి

నా మనసంతా అల్లకల్లోలంగా వుంది సిగరెట్ వెలిగించుకున్నాను


నా చేతిలోని ఆరిపోబోతూన్న అగ్గిపుల్లమంటవైపే చూస్తూ,

"నా జీవితానికీ, ఈ అగ్గిపుల్లకూ ఎలాంటి భేదమూ లేదిప్పుడు అవసరం తీర్చుకున్న వాళ్లందరూ నన్నూ కాళ్లకింద పడేసి రాసి నలిపేసారు " అంతులేదేమోననిపిస్తూన్న ఆ కన్నీటి ప్రవాహాన్ని అరికట్టడానికి ఎలాంటి ప్రయత్నమూ చేయకుండా, "సినీతారాపథంలో మిరమిట్లు గొలిపే కాంతితో వెలగాలన్న కోరికకు నేనే ఆహుతినైపోయాను . లెక్కలేనంత డబ్బుకు తోడుగా కొన్ని కోట్ల జన్మలకు సరిపడేంతగ దుఃఖాన్నీ కూడబెట్టుకోగలిగను " అంటూ కొండలను సైతం కరగించేలా ఇందిర అలా ఏడుస్తూంటే ఎలా ఊరడించాలో అర్థంకాక, మా ఇద్దరినీ ఎవరైనా గమనిస్తూన్నారేమోనని



అయితే సహజమైన కోకో, పాలు, మాల్ట్, పంచదారగల రుచికరమైన న్యూట్రామల్ తాగటం మొదలెట్టండిక

టిన్నును ఒక్కసారి వెనక్కితిప్పి చూడండి. ఏమిటి, కృతకమైన రుచిగల పానీయాన్ని తాగుతున్నారా ? ఆ టిన్నుపైన 'Artificially Flavoured' అనిగనక వుంటే, అది మీ కుటుంబపు ఆరోగ్యానికి అది తగిందా అని ? ప్రకృతి సహజమైన ఆరోగ్యాన్నిచ్చే పానీయాన్ని తాగి, ఆ అసలైన ఆనందాన్ని పొందండి- న్యూట్రామల్. న్యూట్రామల్‌లో రుచికరమైన కోకో, మాల్ట్, పాలు, పంచదార మాత్రమే ఉన్నాయి. ఇందులో కృతకమైనది ఏమీ లేదు. అందుకే, న్యూట్రామల్ తాగండి—అసలైన ఆనందాన్ని పొందండి. న్యూట్రామల్—అమూల్ వారిది.



అమూల్ వారి

న్యూట్రామల్

ప్రతి కప్పూ మీకు పోషణను ఇచ్చు

daCunha GCM/6 TEL

వెనక్కుతిరిగి బైటకు చూసానోసారి ఆ ప్రాంతాల్లో ఎవరూ కనుపించలేదు

ఆ దుఃఖానికి హద్దుల్లేనట్లుంది ఆమెను చూస్తూంటే.

ఒణుకుతూన్న చేత్తో ఇందిర భుజాన్ని బలంగా అదిమిపట్టి నొక్కాను

ఆ బాధనో, నా స్పర్శనో . భరించలేనట్లుగా, తన కళ్లలో నింపుకొన్న బాధనంతా నా కళ్లలోకి ప్రసరింపజేసింది కొంచెం దూరంగా జరిగి, మళ్లీ కుర్చీలో సర్దుక్కూర్చుంటూ, సిగరెట్ పొగను బలంగా లోపలకుపీల్చి, ఉంగరాలుగా బైటకొదిలాను

''గతాన్ని గుర్తుచేసుకొని ఇప్పుడెంత బాధ పడినా, ఆ పశ్చాత్తాపం నాకు మళ్లీ ఆ అందమైన ఆనందపు పాత జీవితాన్ని ప్రసాదించలేదని నాకు తెలుసు! కానీ, ఆశ '' విపరీతమైన దగ్గుతెర ఇందిరను ఉక్కిరిబిక్కిరి చేస్తూంది ఆమె అలా మెలికలు తిరిగిపోతూ అంతబాధకు గురవుతూంటే నాహృదయాన్నెవరో రంపంతో కోస్తూన్నట్లుంది

కాసేపయ్యాక, ఇక ఆ సంభాషణ మార్చాలన్న ఉద్దేశ్యంతో,

''నీ కళారాధన ఎంతవరకూ వొచ్చింది ?'' అనడిగాను

''హృదయాన్ని మీ ముందు విప్పివరచినా, ఇంకా హేళన చేసి నన్ను మరింత గాయపరిచేంతటి క్రూరంగా మారిందా మీ హృదయం ? '' అన్న భావం . బాధ రెంటినీ మిళితంచేసి, నాకళ్లలోకి చూసింది ఇందిర

ఇది నటన మాత్రం కాదు!

ఇందిర స్వతహాగా ఎంతో గొప్పనటి అసలు ఆమె పుట్టింది ఈ నటనకోసమేనా అనిపిస్తూంటుందొక్కొక్కప్పుడు నటనే ఇందిర . ఇందిరే నటన! నటనే ఆమె సర్వస్వం! అందుకే, ఆకళకు అంకితమైపోయి, జీవితంలో ఎవరినీ, దేనినీ లెక్క చేయలేదు మనుష్యుల్లో అందునాఆడవాళ్లలో అంతటి తెగింపు చాలా అరుదు నటనకే తన జీవితాన్ని హారతివివ్వాలన్నతపన తల్లితండ్రులతో, భర్తతో తనకుగల సంబంధాలన్నింటినీ తెంచేసింది తన వాళ్లను కాదని, తన ధ్యేయాన్ని నెరవేర్చుకోవాలన్న పట్టుదల ఇందిర జీవితాన్ని ఓ నరకంగా, ఆ హృదయాన్ని ఓ అగ్నిగోళంగా మార్చిందీనాడు

ఇందిర ఈ స్థితికి ముకుందమే ముఖ్య కారకుడు

ముకుందం స్వభావానికి సరిపడ్డవే అతని పాత్రలూనూ మా ట్రూపులో అతన్ని ఎవరూ ఆదరించకపోయినా, ఎవరికీ అతనంటే స్నేహభావం లేకపోయినా, అతని నటనా ప్రతిభ ఎవరినీ అతని గురించి చెడుగా బైటకు మాట్లాడనీకుండా అందరి నోటినీ కట్టేసేది అతణ్ణే వదులుకుంటే, ఆ లోటును భర్తీ చేయడం ఎంతో కష్టమని అందరికీతెలుసు స్వలాభంకోసం, ఎంతటి వాణ్ణయినా తన మాటల్తో తనకు అనుకూలంగా మలచుకోటం ముకుందం ప్రతిభల్లో అన్నిటికన్నా గొప్పది అందరిలా ఇందిరా కూడా అతణ్ణే మొదటనుంచీ ద్వేషిస్తూన్నా, అతని నటనాశక్తిని

సమాజానికో సందేశం

మాత్రం ప్రశంసించకుండా వుండగలిగేదికాదు

మాటలతో గారడీ చేసే అతని సమర్ధతతో ఇందిర రానురాను ఎంతో నమ్మకాన్ని పెంచుకోసాగింది ఆ నమ్మకమే ఆమెను అతనిముందు తలొంచేట్లు చేసింది అతనిద్వారా తనకోరికనూ ఆశయాలనూ నెరవేర్చుకోవాలని, జీవితంలో తనకు తానుగా అంతకుముందు ఏర్పరుచుకున్న ఎన్నో హద్దులను మీరింది ఇందిర

వెండితెర మీద మోజు బంగారు జీవితాన్ని బలిచేసుకున్నాక, మూర్ఖత్వాన్ని ఇప్పుడు నిందించి ఏం ప్రయోజనం ?

అసలు,

'నాన్సెన్స్ సినిమా వేషాలు వేస్తేనే కళా పోషణా ?'అని మొదట్లో ఎంతో వాదించే ఇందిరను,

'నీ నటనా ప్రతిభను చూడగలిగే ఓద్చిపెట్టానికి నోచుకోని కోట్లాది సినీ ప్రేక్షకుల ఎంతటి దురదృష్టవంతులోనని వాళ్లు తెలుసుకుంటే ఎంత కుమిలిపోతారో నీకు తెలీదు! ఎన్నో అర్హతలున్న నీకు రజాల కిరీటాన్ని అలంకరించలేక పోతూన్నామని నీ అందం, టాలెంట్ ఎంత విలపిస్తూన్నాయోనని నువ్వెప్పుడైనా తెలుసుకోటానికి ప్రయత్నించుంటే, ఇలాగే ఈ రంగస్థలమే నీ సర్వస్వమని తృప్తిపడుతూ కూర్చోవు! కొంచెం కులుకు తెలిసిన ప్రతీ వయస్సు పిల్లా నటనలో అ ఆ లయినా తెలీకుండానే కళాసేవంటూ అందరినీ మోసగించటానికి ప్రయత్నిస్తూంటే, ఆ కళామతల్లి హృదయం ఎంతటి మూగవేదనను అనుభవిస్తూందో తెలిసికోటానికి ప్రయత్నించుంటే, ఒక ఆర్టిస్ట్‌గా నీ బాధ్యతేమిటో నువ్వు గుర్తించి వుండేదానివి! ' అంటూ ఆమెను పూర్తిగా మార్చివేసాడు ముకుందం! తనతో వస్తే ఖ్యాతిని ఆమె కాళ్లమీద పడేటట్లు చేస్తానని సవాలు చేస్తూ, ఇందిరలో ప్రవహించే రక్తాన్ని ఉడికించాడు

ఎంతో గొప్పవాళ్లమనీ, ఎంతటి శక్తికీ లొంగనివాళ్లమనీ వొళ్లు విరుచుకున్నవాళ్లెంత మంది పొగడ్తలకు తలవంచలేదు ?!

ఇందిర మామూలు మనిషి!

పిల్లిద్దరూ వెళ్లిపోయాక మా ట్రూప్ రెప్యుటేషన్ చాలా దెబ్బతిన్నా, నేను స్థాపించిన 'కళా సమాఖ్య'నే నేను అంటిపెట్టుకునివుంటూ, ప్రజల్లో మామీద పోయిన అభిప్రాయాన్ని మళ్లీ సంపాదించాలన్న ప్రయత్నంలో నా శక్తులన్నింటినీ కూడదీసుకొని శ్రమిస్తున్నాన్నీ రెండేళ్లనుంచీ అయినా, ఇందిర ముకుందం లేకుండా అది అసాధ్యమనిపిస్తూంది యువ కళాకారులలో నటనలో ఉత్సాహం తప్ప, అందులో పరిపూర్ణత పొందాలన్న ఆసక్తి అందుక్కావలసిన సాధనా లోపించినట్లు కనుపిస్తూంది

చాలాసేపటికి ఇందిర మళ్లి మామూలు మనిషిగా మారి, నా గత స్మృతులకు అంతరాయం కలిగించింది

''మీ కార్యకలాపాలు ఎలా వున్నాయి ?''

''నిజం చెప్పాలంటే మీ ఇద్దరూ లేకుండా నేనీ సమాఖ్యను బ్రతికించలేకపోతూన్నాను కానీ, నా ఆశయాలు నీకు తెలుసు! '' ఇంతవరకూ, అసలు ఇందిర ఇక్కడకు ఎందుకు వచ్చిందో అడగటమే మర్చిపోయానని ఇప్పుడు గుర్తొచ్చింది

''నిజం చెబితే నమ్ముతారా ?''

''అబద్ధం చెప్తే నీకు ఒరిగేదేమీలేదుగ!''

''మిమ్మల్ని చూడాలని ఎన్నాళ్లనుంచో హృదయం ఆరాట పడ్తోంది రాత్రి ప్రదర్శించిన మీ నాటకం ఇంతకుముందు ఎన్నో చోట్ల ప్రశంసలను అందుకున్నదని విదివాను ఈ ప్రదర్శన చూడాలన్న కాంక్షతో ప్రయాణమయ్యాను ''

'లేకపోతే ముకుందం ఒప్పుకోడా ? ''

''నెలరోజులనుంచీ అతనెక్కడ ఉంటూన్నాడో నాకే తెలీదు! ఇన్నాళ్లనుంచీ మిమ్మల్ని ఎన్నోసార్లు చూడాలనిపించినా ఆకోరిక తీర్చుకోలేక పోవటానికి కారణం మీ ముందు నిలబడే అర్హతను పోగొట్టుకున్నాననే బాధ! ' అని ఓ క్షణమాగి, ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ''మీరు బంగారు కప్పను అందుకుంటూంటే నా ఆనందానికి అవధుల్లేవు ఆ క్షణంలో మీ వెంత చేరి . '' అని అంటూండగా, మళ్లీ దగ్గుతెర ఇందిరను మళ్లీ మాట్లాడనీకుండా చేసింది కాసేపు

''మీతో ముఖాముఖీ మాట్లాడేందుకు ధైర్యం చాలకపోగా, తెలిసిన వాళ్లెవరయినా మనిద్దరం కలసుండగా చూస్తే మీ గురించి ఏమైనా అనుకుంటారేమోనన్నభయం నన్ను వారించింది మిమ్మల్ని కనీసం చూడనైనాగలిగానన్న తృప్తిని గుండెల్లో దాచుకొని మద్రాసు తిరిగి వెళ్తూన్నాను ఈ ట్రైన్‌లో రిజర్వేషన్ దొరికింది ''

ఇందిరకు నామీద ఇంకా ఇంత అభిమానం ఉన్నదంటే నమ్మటం కొంచెం కష్టంగా వున్నా ఎంతో ఆనందంగా వుంది

కొంచెం సేపట్లో రైలు రాబోతూన్నట్లు గంట మోగింది

''ఇలా అప్రయత్నంగా తటస్థించిన ఈ కలయిక ఆ మధురమైన గతానుభవాలను గుర్తు చేస్తూ నా జీవితాన్ని వెక్కిరిస్తూంది ''

ఆమె కళ్లలోకి చూసాను

ఆవేదన.. నిరాశ!.. ఈ రెండే ఆ అందమైన రెండు కళ్లల్లో రెండు ఆరిపోయే దీపాల్లా మిణుకు మిణుక్కుమంటూన్నాయి

నాతో ఇంకా ఏదేదో మాట్లాడాలనీ, నా నుండి ఏవేవో వినాలనీ, తనలో రగులుతూన్న మంటలను నా సన్నిహిత్యంలో ఆర్పుకోవాలని ఇందిర గుండెల్లో ఈ క్షణంలో ఎన్నోకోరికలు గూడుకట్టుకొన్నాయి కానీ తన కోర్కెలను బహిర్గతం చేయటానికి సందేహిస్తూన్నట్లుగా వుంది తనలో ఇంకా ఎంతో మిగులున్న బాధనంతా నాముందు వెళ్లగక్కాలని ఆరాటపడుతూంది కాని ఒక్కమాటా మాట్లాడలేక పోతూంది

నేనూ ఇందిరతో అంత్రప్తీగా మాట్లాడలేక పోతూన్నాను

ఎలాగైనా, ఇప్పుడు మేం ఇద్దరం ఒకరి - కొకరం పరాయివాళ్ళమే

రైలొస్తూన్నట్లు గణగణమంటూ గంట మోగింది

"మీకు రిజర్వేషనుందా?" అనడిగింది ఇందిర, వెయిటింగ్ రూమునుంచి బైటకొస్తూ

లేదన్నట్లుగా తలూపాను

ఎదురుగా వస్తూన్న కండక్టర్ దగ్గరకెళ్ళి మాట్లాడి వచ్చి, "పదండి, నాతోపాటు కూర్చోటానికి మీకు అభ్యంతరమున్నా ఈ ఒక్కసారికీ నా కోరిక కాదనకండి!" అంటూ అభ్యర్థనగా నావైపు చూసింది

నేనా కోరికను తిరస్కరించలేకపోయాను

ఆ ఫస్ట్‌క్లాస్ కూపేలో మేం ఇద్దరమే... పరాయివాళ్ళలా మౌనంగా కూర్చున్నాం

"మీరెంతవరకూ వెళ్తున్నారు?" అనడిగింది, ట్రైన్ కదిలాక

చెప్పాను

"అంటే షుమారు ఓ గంటసేపు మాత్రమే మనిద్దరం కలిసి ప్రయాణం చెయ్యొచ్చనను కుంటాను. నాతో మద్రాసు వరకూ రాకూడదూ?" బ్రతిమాలింది, వరం కోరుకుంటూన్నట్లుగా

"సారీ ఇందిరా! మనిద్దరి గమ్యాలూ వేరు!"

"గమ్యం!? నాకే గమ్యమూ లేదు. నేనిప్పుడు గాలి ఎటు వీస్తే అటు ఎగిరిపోయే గడ్డిపోచను! ఒకప్పుడైతే, మనిద్దరి గమ్యం జీవితాంతం ఒకటిగా ఉండి ఉండేది కానీ, ఇప్పుడది అసాధ్యం! అవునా?" మెరిసిన ఆశ ఆ కళ్ళనుండి మరుక్షణంలో మాయమైంది

ఇందిరలో ఇంకా ఆ ఆశ ఎలా ఊపిరి పీల్చుకుంటూందో తెలీక, ఆశ్చర్యాన్ని అణచుకోలేక అలాగే, ఆమె కళ్ళలోకి చూస్తూ ఉండిపోయాను చాలాసేపటివరకూ

"నాకు తెలుసు, అది అసంభవం! నేనేనాడు మీ సలహాను తిరస్కరించానో ఆ క్షణంనుంచీ మనిద్దరి జీవితాలూ రెండు సమాంతర రేఖలయ్యాయి కానీ, నేను మోజుపడ్డ ఈ త్రోవ నిండా ఇన్ని ముళ్ళుంటాయని నా మూర్ఖత్వం ఆనాడు ఊహించలేకపోయింది. నా గమ్యం చేరేందుకు దారిపొడుగునా ఇంతమంది రాబందుల నోట పడవలసొస్తుందనీ, ఈ జీవితం ఆ తర్వాత ఇంత ఎందుకూ పనికిరానిదిగా మారుతుందనీ నేనూహించలేదు. నా మొండితనం మూర్ఖత్వం మనిద్దరి జీవితాలనూ వేరుచేసాయి. అవి మళ్ళీ కలుసుకోటం మీ దృష్టిలో అసంభవం! ఈ అసంభవాన్ని సంభవంగా మార్చే శక్తి పవిత్రత నాలోనూ లేవు!" తలొంచుకొని ఏడుస్తూంది ఇందిర!

నేను ఆమెను ఓదార్చలేను!

ఎరిగెత్తుతూన్నట్లున్న టెలిఫోను వైరు స్తంభాలను లెక్కపెడుతూ, అలాగే కిటికీలోనుంచి బైటకు చూస్తూ కూర్చున్నాను

నే దిగాల్సిన స్టేషన్ దగ్గరకొస్తూంది

"మీనుండి ఓ కోరిక కోరుకునే అర్హత నాకుందా?" చాలాసేపటి తర్వాత, నావైపు ఎంతో దీనంగా చూస్తూ అడిగింది ఇందిర

"తీర్చమని బలవంతం చేస్తే అది నాకు సాధ్యమవుతుందో, లేదో?"

కాసేపటి మౌనం తర్వాత,

"నేను చనిపోయేలోగా, మీరు నన్నొక్కసారి మనసారా 'ఇందిరా' అని పిలిచి, దగ్గరకు తీసుకొని నన్ను ముద్దు పెట్టుకుంటే ఈ జన్మలో నాకు మరో కోరికంటూ మిగలదు" అంది, ఆ కోరిక తీర్చుకోడం కోసమే తనిన్నాళ్ళూ బ్రతికున్నట్లుగా

నేనేం మాట్లాడలేదు

"నేనంతటి అస్పృశ్యురాలిననుకుంటాను!" ఆమెగొంతు జీరబోయింది

"నీ కోరిక తీర్చేందుకు నాకు అభ్యంతరం లేదు..." ఇందిర బాధను చూడలేక, ఇష్టంలేకపోయినా నేను అందుకు ఒప్పుకోవలసొచ్చింది

ఆమె ఆనందానికి అవధుల్లేవు!

"ప్లీజ్ ఈ కోరిక ఇప్పుడే తీర్చండి!" నాకు దగ్గరగా జరుగుతూ ఆ అడగటంలో ఎంతో ఆతృత కనుపిస్తూంది

"తొందరేముంది?" అన్నాను లేని నవ్వును తెచ్చిపెట్టుకుంటూ

"నేను ఎంతోకాలం. వేచివుండలేను!" ఇందిర కనుకొనలలో కన్నీటిబిందువులు ముత్యాల్లా మెరుస్తూన్నాయి

"జీవితంలో నువ్వేమీ సాధించలేదింకా!. నువ్వు ఆశించిన వాటిని ఇంకా రుచైనా చూడలేదు! అప్పుడే నువ్వీ జీవితం మీద ఇంతటి నైరాశ్య భావాన్ని, విముఖతనూ ఏర్పరుచుకోవటం నీకు తెలీకుండానే నిన్ను మరింత కృంగదీస్తుంది!"

"వీటన్నిటి గురించీ ఆలోచించే శక్తి, జ్ఞానం నాలో ఏనాడో నశించాయి!.. దయచేసి నా కోరిక నెరవేర్చరూ?... మళ్ళీ మనం ఈ జన్మలో కలుసుకోలేమేమోననిపిస్తూంది!" అంటూ ఇందిర నామెడచుట్టూ తనచేతులు చుట్టి నాముఖాన్ని తనవేపు లాక్కొంది!

వాకన్నా తనే నన్ను బలంగా ముద్దుపెట్టుకొంది ఇందిర

వెచ్చని కన్నీటి బిందువులు నా చెంపల మీదుగా జాలువారుతూంటే, ఇందిరకళ్లు తుడిచాను ఓదార్చటానికి ప్రయత్నిస్తూ

నే దిగాల్సిన స్టేషన్ సమీపిస్తూండగా మళ్లీ అంది

''నాతో మద్రాసు రాకూడదూ ?..''

అంతటిదైన్యత ఇందిరలో నేను ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదు

''దయచేసి నన్ను బలవంతం చెయ్యొద్దు' ''

ట్రైన్‌లోనుంచి దిగుబోతూంటే, నేనూ హించనట్లుగా నా కాళ్లమీద పడి ఏడుస్తూ,

''ప్లీజ్. నాతో మద్రాసురండి!... నేనీ వంటరితనాన్ని భరించలేను నన్ను వదిలి వెళ్ళి పోకండి! '' అంటూ నన్ను దిగనివ్వకుండా నాకాళ్లను చుట్టేసింది ఇందిర

ఆమెను విడిపించుకోటం నా సాధ్యం కావటం లేదు

దిగిపోవాలన్న నా ఆతృత తెలీని రైలింజను తన టైమయిందని కూతేసింది

''ఇందిరా!. ప్లీజ్! నేను దిగిపోవాలి! ఎప్పుడైనా మద్రాసొచ్చినప్పుడు నిన్ను తప్పకుండా కలుస్తాను'' అన్నాను, నన్ను విడవమని బ్రతిమాలుతూ

''మీరు నన్ని ట్రైన్‌లోనుంచి బైటకు తోసేసినా నేను బాధపడను కానీ మీరు నావెంట లేకపోతే నేను ప్రాణాలతో మద్రాసు చేరలేను! నా గుండె ఎంత ఆవేదనతో కొట్టుకుంటూందో చూడండి.'' అంటూ నా కుడిచేతిని అందుకొని తన గుండెలకు ఆనించుకుంది

నేను యాక్టర్నే కానీ డాక్టర్ను కాదని తనకూ తెలుసు!

''నీ మొండితనాన్ని నువ్వింకా వదల్లేదు...'' చిరాకు కనుపించనీకుండా మందలించాను, ఇంకేమీ చేయలేక

స్టేషన్ ప్లాట్‌ఫాం అప్పటికే కనుమరుగయ్యింది

''మిమ్మల్ని బాధిస్తున్నానని నాకు తెలుసు కానీ, వేటగాడి బాణానికి గురై రెక్కలు విరిగి నేలవాలబోతూన్న పక్షి, ఎదురుగా ప్రత్యక్షమైన దేవుణ్ణి తనను ఆ వేటగాడి బారినుండి రక్షించమని అర్థించగలదేకానీ మొండితనంతో ఆ దేవుడి మనసును జయించగలదా? తన కోరిక తీర్చమని శాసించగలదా? ''

నిర్మలాకాశంలో హాయిగా స్వేచ్ఛగా విహరిస్తున్న పక్షుల్ని నేలవాల్చడమే వేటగాడి వృత్తని తెలిసీ అతనిచుట్టే తిరిగే ఆ ప్రాణికి రక్షించమని అర్థించే అర్హత లేదని చెప్పాలనిపించింది కానీ ఇప్పటికే ఎంతో గాయపడ్డ హృదయాన్ని మరింత గాయపరిచేంతటి కఠినంగా మారలేకపోయింది నా హృదయం

చాలాసేపటి వరకూ ఇద్దరం నిశ్శబ్దపు తెరల చాటున దాక్కుంటూ కాలం గడిపాం

ఇందిర వైపు చూసానోసారి

సమాజానికో సందేశం

నిద్రపోతోందో, తనలో అలజడి చేస్తున్న ఆవేదనా కెరటాలను జోకొడుతూందో తెలీటం లేదు

''నేనో కథ చెప్పనా? '' కళ్ళుమూసుకునే, తనలో తాను మాట్లాడుకుంటూన్నట్లుగా అంది ఇందిర, ఉన్నట్లుండి

'ఏమిటా కథ?' అన్నట్లుగా చూశాను

కానీ ఇందిర నావైపు చూడటంలేదు

''ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యాభర్తలు భార్య మూర్ఖత్వంవల్ల, విచిత్ర పరిస్థితుల్లో విడిపోతారు భర్త తనను తిరిగి ఆదరించలేని పరిస్థితుల్లో తన తప్పును తెలుసుకున్న ఆ అబల తన భర్తను క్షమాభిక్ష పెట్టమని అర్థించలేక అనుక్షణమూ వేధించే తన దురదృష్టాన్ని భరించలేక, మరో జన్మంటూ వుంటే జీవితాంతమూ తన సర్వస్వాన్ని ఆ భర్తకే అంకితం చేసే భార్యగా నిలిచిపోవాలన్న కోరికతో, ఈ నికృష్టపు జీవితానికి సెలవు చెప్పాలనుకుంటూన్న సమయంలో భర్త ప్రత్యక్షమై, 'తప్పు చేయటం మానవసహజం' అంటూ ఆమెను తిరిగి తన జీవితంలోకి ఆహ్వానించినప్పుడు ఆమె అనుభవించే ఆనందం క్షణకాలమే అయినా, జన్మజన్మలకూ తన అదృష్టాన్ని తల్చుకుంటూ మురిసి పోతుంది! '' అంటూ, నావంక ప్రశ్నార్థకంగా చూస్తూ తన కథను నిలిపేసింది ఇందిర

''నవల రాయాలంటేనో, సినిమా తీయాలంటేనో థీమ్‌ను బాగాఉపయోగించుకోవచ్చును'' నాకు తెలీకుండానే, నామాటల్లో కొంచెం కఠినత్వం చోటు చేసుకుంది

'నిజంగానా? '' అంది ఇందిర, సీరియస్‌గా

తనసలేం చెప్పాలనుకుంటూందో నాకు అర్థం కావటం లేదు

''ఈ కథను సినిమా తీస్తే మీరు నటిస్తారా?..'' అదే సీరియస్‌నెస్!

ఇందిర ఆంతర్యం నాకు ఇప్పుడు అర్థమైంది

తీరని కోరికలను అందమైన రంగులతో అలంకరించి, మధుర స్వప్నాల్లోకి వాటిని ఆహ్వానించి, ఆ ఆనందాన్ని అనుభవించానన్న తృప్తిని పొందాలన్న ఇందిర తపనకు నవ్వొచ్చింది

''సినిమాలో నటించాలన్న కోరిక ఇంకా నీలో బ్రతికేవుందన్నమాట! ''

''ఈ జన్మలో తీరదేమోననుకొన్న నా కోరిక కొద్ది క్షణాల క్రితమే తీరింది ఇక, నాకు కోరికంటూ మిగిలిందేమీలేదు కానీ సినిమా జీవితంమీద వ్యామోహాన్ని పెంచుకుంటూన్న ఎందరో అమాయకురాళ్ల జీవితాలు విషాదాంతం కాకూడదని ఓ సినిమాగానే చూపించాలన్నదే నా తపన! దీనిని మీరు 'కోరిక తీర్చుకోవడం అంటే అలా చేయటం మానేస్తాను!. ''

ఇందిర ఎంత బాధపడుతూ ఇలా అంటూందని ఊహించుకోడానికి నిదర్శనం ఆమె కన్నీళ్లూ వాటివెనుక స్పష్టమవుతూన్న ఆవేదనా!

''సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్న ఆశయాలు లేకపోగా, 'వినోదం' ముసుగులో, చాలావరకూ, ఎన్నో జీవితాలను నాశనం చేస్తూందీ సినిమా రంగం అని బాధపడేవారే? ఈ సినిమా కూడా ఏ జీవితాన్నైనా నాశనం చేస్తుందా?

సినిమాలు చూసేవాళ్లూ, వాటిలో చేరాలని ఉబలాట పడేవాళ్లూ ఎన్నోరకాలుగా చెడిపోతూన్నారేకానీ ఏ విధంగా తమ జీవితాలను సరిద్దిదుకో గలుగుతూన్నారని ప్రశ్నించేవారే? ఈ సినిమా చూసైనా ఏ ఒక్కరూ తమజీవితాన్ని సరిదిద్దుకోలేరా?

ఎక్కడో ఓ సినిమాలో ఏదైనా ఓ సందేశమంటూ వుంటే అది నిజజీవితంలో ఆచరణలో పెట్టడానికి అందుకోలేనంత ఎత్తులో వుంటుందని విమర్శించేవారే? ఈ సినిమాలోనూ ఓ సందేశం అంత ఎత్తులో వుంటుందా?

జీవితాన్ని తీర్చిదిద్దే సినిమాలు తీస్తే, ఆ చిత్రసీమకు ఈ సమాజం ఎంతో ఋణపడి వుంటుందని అనేవారే? ఈ సినిమా ఒక్క జీవితాన్నీ తీర్చిదిద్దలేదా?...''

అంతటి దుఃఖంలోనూ ఉప్పొంగుతూన్న ఇందిర మాటల్లోని ఆవేశం నన్ను మాట్లాడలేని అశక్తుణ్ణి చేసింది!

''ఈ సినిమాలో నటించటానికి నాకెలాంటి అభ్యంతరమూలేదు'' అనటానికి ఎంతోసేపు ఆలోచించాల్సిన అవసరం లేకపోయింది నాకు

ఇందిర సంతోషానికున్న సంకెళ్లు తెగిపోయాయి

'' .'ఇందిర మహానటి!'...'ఆమె చిత్రం తరతరాల యువతులకూ మార్గదర్శి!' 'సమాజానికి కనువిప్పు కలిగించే కళాఖండం!' అంటూ ప్రశంసల వర్షం కురుపించిన పెద్దలకూ, ప్రేక్షకులకూ, పత్రికలకూ హృదయపూర్వక కృతజ్ఞతలు! ఈ 'సమాజానికో సందేశం' ఓ సినిమాగా కాక నిజమైన సందేశంగా కనీసం కొందరి జీవితాలలోనైనా దీపాన్ని వెలిగిస్తే ఇందిర జీవితం ధన్యమైనట్లే!

ఇది కథ కాదు, ఓ కవితా కాదు!.. యదార్థానికో రూపకల్పన! 'నటన' ద్వారా తప్ప మరే పరిస్థితుల్లోనూ పోగొట్టుకొన్న తన భర్త అనురాగాన్నీ, ఆప్యాయతనూ పొందలేనన్న ఆలోచన ఈ చిత్ర నిర్మాణానికి ఓ కారణమైతే, నిజంగానే 'సమాజానికో సందేశం' అందివ్వాలన్న ఇందిర తపన మరో కారణం! రెండింటిలోనూ ఇందిర ఘనవిజయాన్ని సాధించింది!

'ఆ ఇందిర భర్తను నేనే' అని ఈనాడు నా నోటినుండి వింటూ ఎంత సంతోషిస్తూందో ఇందిర దిగంతాల కవతలెక్కడినుంచో ఇదంతా చూస్తూ! ''

ఇందిర సృష్టించిన ఈ సినిమా జరుపుకుంటున్న రజతోత్సవ సభలో ఆమెను తల్చుకుంటూ మాట్లాడుతూంటే నాలో పొంగిపొరలుతూన్న ఆనందం కన్నీటి రూపంలో కట్టలు తెంచుకుంటూండగా, ఉపస్థితుల కరతాళ ధ్వనులు విశ్వమంతా వ్యాపిస్తున్నాయి.. ఇందిర జన్మ ధన్యతకు ప్రతీకగా!

జీవితములో చిన్న సరదాలకి యెట్లా పొదుపు చేయాలి



మీ బిడ్డ కళ్ళలో వెలుగు, మీ కుటుంబము ఎంతో కాలము నుండి అనుకుంటున్న విలాస యాత్రలు మొదలగు చిన్న సంతోషములు మీ జీవితానికి ఒక అర్థమును యిస్తాయి. వాటికోసము మీరు వయస్సులో వున్నప్పుడె కెనరా బ్యాంక్‌నందు **నిరంతర డిపాజిట్‌లో** పొదుపు చేయుటకు ప్రారంభించండి. ఎంత చిన్న మొత్తమునయినా ప్రతినెల సరిగాగాని, లేక పెద్ద మొత్తము ఒక్కసారిగాగాని పొందుపరచిన భవిష్య జీవితమునకు అదనపు ఆదాయము త్వరలోనే ప్రతి సంవత్సరము కెనరా బ్యాంకు మీకు సొమ్మును నిరంతరము తిరిగి నెలవారిగా చెల్లించును

అధిక సుఖ సంతోషములకు ఉద్యోగ విరమణ అనంతరము సుఖ జీవితమునకు డబ్బు తరగని ఆధారము. పైగా మీరు పొదుపు పరచిన మొత్తము మీరు కోరినప్పుడు మీకు యివ్వబడును. జీవితములో అధిక సుఖములను కోరు యువజనుల కొరకే దూరదృష్టితో కెనరా బ్యాంకు వారు **నిరంతర డిపాజిట్టును** యేర్పరచిరి.

మీకు దగ్గిరలో వున్న కెనరా బ్యాంకు శాఖకు వెళ్ళి వివరములను తెలుసుకొనండి

మా ప్రత్యేక ప్రణాళికలు

కామధేను, విద్యానిధి, బాలక్షేమ

నిరంతర డిపాజిట్

కెనరా బ్యాంక్

(జాతీయ బ్యాంక్)

1200 పైగా శాఖలు

దేశమంతటా కలవు

SERVING TO GROW GROWING TO SERVE

CANARA BANK

ఇంటర్వ్యూ

ఇందలి పాత్రలు :–

సావిత్రమ్మ

విమల

శైలజ

లలిత

చిన్నపాప



శ్రీమతి
మాధవపెద్ది ప్రఖ్యాశీలా ప్రసాద్

ఒకటవ అంకం

(తెర లేవంగానే – అదొక మధ్యతరగతి డ్రాయింగు రూము లాంటిది. పాతకుర్చీలు రెండు. ఒక సోఫా పాతది. ఒక పక్కన ఒక మంచం. కింద చాప వుంటాయి. గోడలకి పాత కేలెండర్లు – ఫొటోలు వ్రేలాడుతూంటాయి.)

సావిత్రమ్మ (వయసు సుమారు నలభై అయిదు యాభై మధ్య వుండచ్చు) బూజులు దులుపుతూ వుంటుంది. పక్కన ఒక చిన్నపాప కాగితాలు చింపిపోస్తూ – ఏడుస్తూ వుంటుంది.

సావి : అబ్బబ్బ...బ్బా... ఏడుపాపవే తల్లీ.. ఏ పనీ తోచకుండా వుంది. (పారేసిన కాగితాలు తీస్తూ) ఈ కాయితాలు తియ్యడం ఇప్పటికి పదోసారి... (విసుక్కుంటూ) ఆ తల్లివుందంటే... పిల్లల్ని మానుకోదు కదా... ఆవిడకెక్కడ ? ఆవిడ షోకులూ... ఆవిడ హోష్ సరిపోతుందాయె...

(కుర్చీలు సరిగ్గా వేసి – పక్క దులిపి వేసి... దిండ్లు గోడకానిస్తుంది...)

అబ్బ... నడుం పడిపోతోంది. ఒసేయ్... ఊరుకో నువ్వు... ఊరుకోమన్నానా ?... రెండు తగిలిస్తానంతే... (విసురుగా దగ్గిరికి వెళ్తుంది)

(ఆ పిల్ల అరున్నొక్కరాగం ఇంకా ఎక్కువవుతుంది)

(అంతలో విమల విసురుగా లోపల్నుంచి వస్తుంది. వయసు సుమారు పాతిక సం॥లు ఉండచ్చు. కాస్త ఫాషనుగానే కనిపిస్తుంది.)

విమ : (ఏడుస్తున్న పిల్లని ఎత్తుకుని) ఇదిగో అత్తయ్యా ఇప్పుడే చెప్తున్నా... నా పిల్లని గానీ... నన్నుగానీ... ఏమన్నా అన్నావంటే వూరుకునేది లేదు.

సావి : ఏం బెదిరిస్తున్నావా ? అవ్వ... పిదపకాలం... అత్తననే గౌరవం వుందిటే నీకు ? పెద్దా చిన్నా అంతరమన్నా వుందా ?

విమ : నీకుందా –అంతరం ? నీ విసుగంతా ఈ పసిపిల్లమీదా ?

సావి : లేకపోతే ... అన్నీ ఒక్కదాన్ని సర్దలేక ఛస్తున్నా ... ఇంట్లో ఇంతమంది వున్నా ... తిని కూచుంటారే తప్ప ఒక్కళ్లు ... ఒక్క పనికి రారు ... ఏం ... పిల్లనట్లా వదిలేయకపోతే మానుకోరాదూ ? నేను సర్దిందతా పాడుచేస్తోంది రాక్షసి ...

విమ : అదిగో అదే వద్దన్నాను. ఇంక మళీ ఇట్లాగే అన్నావంటే, అవన్నీ విడతో చెప్పేస్తాను నీ సంగతీ, నీ కూతురు సంగతీను! ఇంతకు ముందు వాటిలాగే ఇదీ వెనక్కి పోగలదు జాగ్రత్త!

సావి : ఏం చేస్తావే... నా సంగతీ, నా కూతురి సంగతీను? అసలు మా వంశ మెట్లాంటిదో నీ మొహానికేం తెలుసే?

విమ : (వ్యంగ్యంగా) ఆ తెలుసు... తెలియకేం? నీ కూతురు పళ్ళు తోముకోకుండానే కాఫీ సేవించడం- నువ్వేమో స్నానం చెయ్యకుండానే వంట చెయ్యడం బాగా తెలుసు!

సావి : నీకెంత పొగరే? మొగుడికి దమ్మిడీ సంపాదన లేకపోయినా- ఎంత ఎగిరెగిరి పడతావే?

విమ : ఏమిటీ? నా మొగుడికి సంపాదన లేదా? మీరు తినేదంతా ఎక్కడనించి వస్తోందో?

సావి : ఎక్కడ్నించా...?

(ఇంకేదో అనబోతుండగా లోపల్నించి శైలజ గొంతు)

శైల : అమ్మా... ఇంక చాల్లేవే ఆపండి. అవతల ఆవిడొచ్చే వేళయింది.

(మూతులు, చేతులు తిప్పుకుంటూ విసురుగా ఇద్దరూ చెరో వైపుకి వెళ్ళారు)

(తెర)

రెండవ అంకం

(అదే రూము ఇంకొంచెం సర్ది వుంటుంది సావిత్రమ్మ, శైలజ (దాదాపు పాతిక సం॥లు) మంచంమీద కూర్చొని వుంటారు సావిత్రమ్మ శైలజకి అలంకరణ చేస్తూ వుంటుంది)

శైల : అబ్బ — ఏమిటమ్మా! ముది పేరక్కలాగ చీర కట్టుకోమంటావ్? చక్కగా పరికిణీ, ఓణీ అయితే ఎంత బావుంటుంది?

సావి : తప్పమ్మా, అట్లా అనగూడదు. నువ్వింకా చిన్నపిల్లవి గావు. కాస్త హుందాగా వుండాలి. ఇప్పుడు చూడు ఎంత బావున్నావో?...

అదిసరేగానీ- మాడూ ఆ వచ్చే ఆవిడా- ఆయన 'సిస్టర్' అన్నారు- సిస్టర్ అంటే అక్కా కావచ్చు, చెల్లెలూ కావచ్చు కదూ?

శైల : అవునే అమ్మా... నీకు ఇంగ్లీషు బాగావచ్చే...?

సావి : అవునే గానీ ... ఆవిడ అక్కే గనక అయితే ఒకరకంగా మాట్లాడాలి — ఆవిడతో నువ్వు, చెల్లెలయితే మరోరకంగా మాట్లాడాలి!

శైల : అంటే ఎట్లాగే? అమ్మో ... నాకు అసలు మాట్లాడాలంటేనే చచ్చే భయమే...!

సావి : ఛీ...భయం ఎందుకే. ఏవిధంగా మాట్లాడాలో నేను చెబుతాగ?

శైల : నువ్వే మాట్లాడరాదూ?...

సావి : నేనా? ఏం బావుంటుంది? పైగా ఆవిడ నిన్ను చూడాలని వస్తోంది. ఆవిడ చూసి సెలెక్ట్ చేస్తే, ఆ తరువాత 'ఆయన' వస్తాట! ఈవిడగనక సరేనంటే మూడొంతులు పెళ్ళి జరిగిపోయినట్టే...

శైల : అదేమిటే? నేను పెళ్ళి చేసుకోబోయేది ఆ అబ్బాయిని కాదా?

సావి : అవున్లేవే! మరీ అంత పిచ్చి మాలోకం లాగా వుండకు- కాస్త పెళ్ళయే వరకన్నా.

శైల : ఆ తరువాత వుండచ్చా?

సావి : అబ్బబ్బ. నీతో చచ్చే చావొచ్చిందే...

శైల : చచ్చే చావేమిటి? అంటే?

సావి : నా తలకాయగానీ- నే చెప్పే మాట విను.

శైల : ఊఁ— వింటూ చెప్పు.

సావి . అవచ్చే ఆవిడ ఆయన అక్కనుకో అప్పుడేమో...

శైల : అనుకోవడ మెట్లా?

సావి : (కసురుతూ) నోరు మూసుకుని విను చెప్పే.

శైల. (చేత్తో నోరు మూసుకుంటుంది)

సావి : ఆవిడ గనక ఆయనకి అక్కే అయితే... ఆవిడకి పెళ్ళయ్యే వుంటుంది. పిల్లలు గూడా వుండి వుండచ్చు బహుశా. అందుకని ఆవిడతో ఎట్లా మాట్లాడాలంటే...


"రండమ్మా! నమస్కారం కూచోండి" అని ఆవిడ కూచున్నాక, నువ్వూ కూచోవాలి ఆ తరువాత, పిల్లల్ని తీసుకురాలేదేం. వాళ్ళ పేరేమిటి... ఇట్లా అడగాలి. పిల్లలు ఆడపిల్లలే అయితే... ఆడపిల్ల లంటే నాకు చాలా ఇష్టం. ఇంట 'లక్ష్మి' అనాలి అట్లాగాక వాళ్ళు మొగపిల్లలే గనక అయితే... వాళ్ళే ఇష్టం- అనాలి ఇద్దరూ గనక వుంటే 'బావుంది. చక్కగా పాప- బాబు ముచ్చటగా వుంటుంది' అనాలి. ఆవిడ కిష్టమైన వాటిని సమర్థించాలి. ఇష్టంలేని వాటిని నిందించాలి తెలిసిందా?

శైల : (నోరు మూసుకునే తలాడిస్తుంది)

సావి · (ఆశ్చర్యంగా) అదేమిటే?

శైల · (చెయ్యి తియ్యకుండానే) నోరు మూసుకోమన్నావుగా?

సావి : చెయ్యి తియ్యి ముందు. (చేతిని



ఇంటర్వ్యూ

లాగేస్తుంది) ఆఁ ఇంక ఆవిడ చెలెలే అయితే

శైల : ఎవరి చెలెలు ?

సావి : అదేనే శివకుమారం చెలెలు.

శైల: ఆయనెవరు ?

సావి : (నెత్తి బాదుకుని) నీకు కాబోయే పెళ్ళికొడుకు.

శైల : ఆఁ... ఆఁ... చెప్పు అర్థమైంది.

సావి : అర్థమయిందా ? బతికాం... ఆవిడ ఈయన చెల్లెలే అయితే ..

శైల : అదెటా తెలుస్తుంది ?

సావి : తెలీదుటే...? పెళ్ళికాని పిల్ల తీరు...!

శైల : అంటే నాలాగా వుంటుందా ?

సావి : ఆఁ... ఇంచుమించు అట్లాగే వుండచ్చు

శైల . (ఉత్సాహంగా) అయితే చెప్పు. తప్పకుండా తెలుసుకోవాలి.

సావి : ఆయన చెల్లెలే అయితే చదువుకుంటూనన్నా వుండాలి లేదా ఉద్యోగం అన్నా చేస్తూ వుండాలి మరి పెళ్ళి కాని పిల్లకదా ? కాస్త మొహమాటంగా సిగ్గు సిగ్గుగా వుండచ్చు. అప్పుడు మన పని సులువు. ఆవిడ మనని ప్రశ్నించే బదులు— మనమే ఆవిణ్ని ప్రశ్నలడగచ్చు

చదువుకుంటున్న పిల్ల అయితే, ఏ కాలేజీ—ఏ గ్రూపు— ఇవి అడగాలి. కొంత ఈ రోజుల సినిమాలగురించీ—పాటల గురించీ మాట్లాడచ్చు ఆ తరువాత ఆవిడకీనాటి ఆధునిక రచయిత్రులలో ఎవరంటే ఇష్టమో - ఎందుకో ... ఈ సంగతులు చర్చించచ్చు

అదే ఆవిడ ఉద్యోగస్థురాలయితే— ఆవిడ పని చేసేది ఎక్కడో తెలుసుకోవాలి ఆ ప్రదేశాన్ని పొగడాలి. ఆవిడ కట్టూ-బొట్టూ తీరుని మెచ్చుకోవాలి ఆవిడ సన్నగా వుంటే-సన్నగా వుంటేనే అందంగా వుంటారు ఎవరైనా—అనాలి. లేదా లావుగా వుంటే లావులోనే అందం వుంది అనాలి...

శైల : అమ్మో ... ఇవన్నీ ఇట్లాగే అమ్మా గుర్తుంచుకోవడం ? ఒక కాయితం మీద రాసుకోని బట్టీ పట్టనా ?

సావి. ఇంకెప్పుడె బట్టీ పట్టేది ? ఆవిడ వచ్చేస్తుంటేనూ! నేనుకొన్నిఅందిస్తాలే... కొన్నన్నా గుర్తుంచుకో చాలు...ఈ సంబంధం కుదిరి తీరాలి (తలుపు చప్పుడు)

అదిగో .. ఆవిడేనేమో! వచ్చినట్లుంది. నువ్వు లోపలికెళ్ళు... (పెద్దగా) ఆఁ... ఆఁ ... వస్తున్నా ... (అంటూ లోపలికెళ్తుంది)

(శైలజ మరోవైపుకి వెళ్తుంది.)

.(తెర)

మూడవ అంకం

(అదే గది ఇంకాస్త అందంగా వుంటుంది సావిత్రమ్మతో లలిత ప్రవేశం.

> ### భూగర్భంలో సముద్రం
>
> రష్యాలోని అరల్ సముద్రం అడుగున 300-500 మీటర్ల లోతున మరో సముద్రం కనుగొనబడింది. ఈ ఉప్పునీటి సముద్రం గురించి అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు ఈ కొత్త సముద్రం ఉనికిని కనుగొన్నారు. అరల్ సముద్రం రెండు అడుగు మట్టాలనూ కలుపుతూవున్న అనేక భూగర్భ జాడలను ఈ పరిశోధకులు కనుగొన్నారు ఈ రెండు సముద్రాలు గూడా ప్రధానంగా పర్వతాలలో పుట్టి భూగర్భంలో ప్రవహిస్తున్న నదుల నుండే నీటి సరఫరాను పొందుతున్నాయి.

లలిత వయసు సుమారు ఇరవై రెండు-ఇరవై మూడు వుండచ్చు)

సావి : రామ్మా— రా— నీ కోసమే చూస్తున్నాం. నాన్నగారి ఉత్తరం నిన్ననే అందింది. కులాసాగా వున్నారా అందరూ? రా కూచో... నీ పేరేమిటన్నావూ?

లలి : (కూచుంటూ) లలితండీ.

సావి : (తనూ కూచుంటూ) లలితా.. చాలా మంచి పేరు. అమ్మవారి పేరు. లక్షణంగా వుంది మా అమ్మాయి పేరూ అమ్మవారి పేరే- శైలజ అమ్మా శైలూ (అని పిల్చి) ఆఁ నువ్వు కాఫీ తాగుతావుగా అమ్మా? ముందు కాఫీతాగి, ఆ తరువాత స్నానం అదీ కానిద్దువుగానీ.

లలి : ఫరవాలేదండీ... తొందర్లేదు. ఆఁ హరిరావుగారు లేరాండీ?

సావి : ఆయనామ్మా? లేరు. ఇప్పుడే ఏదో పనుందంటూ బయటికెళ్ళారు. వచ్చేస్తారు. ఏమన్నా చెప్పాలనుంటే నాతో చెప్పు తల్లీ, సందేహించకు.

లలి : అబ్బే ఏం లేదండీ నాకు ఇక్కడ లేడీస్ కాలేజీలో కొంచెం పనుంది. అక్కడికి వెళ్ళాలి.

సావి : దాందేముందమ్మా ... వెళ్ళువుగానిలే.. మా అమ్మాయి వస్తుందిలే నీకు సాయం. దానికి ఏది చెప్పినా ఇట్టే చేసేస్తుంది అంత చలాకీ- నా కూతురుని నేను పొగుడుకోగూడదు గానీ, పనికి పనీ, పాటకి పాటా అన్నీవచ్చు. నువ్వే చూస్తావుగా ?

లలి : ఇందులో పొగడ్త ఏముందండీ- వున్నమాట చెప్తున్నారు.

సావి : నాతల్లే— మంచి మాటన్నావమ్మా

(శైలజ ట్రేలో కాఫీతో వస్తుంది)

శైల : నమస్కారమండీ—

లలి . నమస్కారమండీ— మీరు శైలజనుకుంటాను ?

శైల . అవునండీ—

(కప్పు అందించి కూచుంటుంది)

సావి . శివకుమారం బాగున్నాడామ్మా ?

లలి. (తెల్లబోయి) శివకుమారమా ? ఆయనెవరండీ ?

సావి : అదేవమ్మా- మీ...అన్నగారా ... తమ్ముడుగారా . ?

లలి : ఓహో . కుమారా ? వాడు మా తమ్ముడండి ... బాగానేవున్నాడు. మొన్ననే మలేరియా వచ్చి తగ్గింది వాడికి-అదికూడా తెలిసేమిటి నాన్నగారు ?

సావి : మీ తమ్ముడా ఆయన ? (అనుమానంగా చూస్తుంది)

లలి : అవునండీ—

శైల (నెమ్మదిగ) అమ్మా మొదలు పెట్టనా మాట్లాడ్డం ?

లలి : (ఆశ్చర్యంగా చూస్తుంది)

సావి: (అది గ్రహించి) మాటావామ్మా దీని హాస్యం? మాట్లాడడానికి కూడా నా అనుమతి కావాలిట!

శైల : అమ్మా చెప్పవే.

లలి : మాట్లాడండి శైలజా. నేనూ మీలాంటిదాన్నేకదా? ఏమిటి మీ సందేహం?

శైల : (సిగ్గుగా) ఆయనకి మీరు— అక్క అన్నారు గదూ?

లలి. (ఆశ్చర్యంగా) అవునా ?

శైల : (నంగినంగిగా) అక్కయితే... అమ్మ... అక్కయితే ఏమనాలే...? మర్చిపోయాను...

సావి : (రహస్యంగా) ఏమిటామాటలు? సరిగ్గా మాట్లాడు. అట్లా అడగ్గూడదు. ఇందాక అన్నీ చెప్పాముగా, గుర్తు తెచ్చుకో.

శైల : నువ్వే చెప్పొచ్చుగా అందిస్తావని?

సావి : (రహస్యంగానే) చాల్లే సంబడం. (పైకి) మీరు మాట్లాడుతూ వుండండమ్మా- ఇప్పుడే వస్తాను...

(లేచి వెళ్తుంది)

శైల : (ఆలోచిస్తూ వుంటుంది)

లలి : (మౌనంగా చూస్తూ వుంటుంది)

శైల (ఆతృతగా) ఆఁ! గుర్తొచ్చింది (లేచి నిలబడి) రండమ్మా-నమస్కారం- కూచోండి.

లలి : (ఎవరన్నా వచ్చారేమోనని గుమ్మం వైపు చూసి ఎవరూ రాకపోవడంతో ఆశ్చర్యంగా చూస్తూంటుంది)

శైల : పిల్లల్ని తీసుకురాలేదేం? వాళ్ళ పేరేమిటి? అసలు మీపిల్లలు ఆడపిల్లలా? మొగపిల్లలా? మీకు ఆడపిల్లలే వున్నారనుకోండి. వాళ్ళంటేనే నాకిష్టం. మొగపిల్లలయితే వాళ్ళే ఇష్టం- అలాగాక ఇద్దరూ వున్నారంటారా? చాలా బాగుంటుంది. ముచ్చటగా- పాప- బాబు- అయితే ... ఎంతో చక్కగా వుంటుంది!

లలి : ఏమిటండీ? ఎవర్ని గురించి మాట్లాడుతున్నారు మీరు? ఏదన్నా డ్రామా రిహార్సిల్సు చేసుకుంటున్నారా?

శైల . డ్రామాకాదూ- పాడాకాదు — మీతోనే నేను మాట్లాడేది. మా అమ్మ చెప్పింది, ఇట్లా మాట్లాడాలని!

లలి : నాతోనా? నాతో అయితే మరేమిటి పిల్లలంటారు? నాకింకా పెళ్ళే కాలేదే?

శైల : (ఆశ్చర్యంగా) పెళ్ళికాలేదా? మరి.. మరి...అక్క అయితే పెళ్ళి అయ్యే వుండాలే? పిల్లలు కూడా వుండాల్సిందే! ఇందులో ఎక్కడో అబద్ధం వుంది. మీకు పెళ్ళన్నా అయివుండాలి — లేదా ఆయన, ఆయన మీ అన్నయ్యన్నా అయివుండాలి.

లలి : ఏమిటండీ చిత్రంగా మాట్లాడు

తారు? నాకు పెళ్ళి కాలేదంటారేం...? మొన్ననే బి.ఏ. పూర్తి చేశాను. ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకునే పుదేశం కూడా లేదునాకు కొన్నాళ్ళయినా ఉద్యోగం చేసి కానీ నేను పెళ్ళి చేసుకోను.

శైల : ఇంత గట్టిగా చెబుతున్నారే- పెళ్ళి కాలేదని. ఆఁ... ఉండండి. కాలేజీ చదువైంది. ఉద్యోగం చేస్తున్నారు అయితే మీరు విప్పందేహంగా ఆయనకి చెల్లెలే... కాదనడానికి వీల్లేదు. నేనంత తెలివితక్కువ దాన్ని కాదులెండి మరీ.

లలి : ఆయనంటే కు రేనా? వాడు మా తమ్ముడేనండీ ముమ్మాటికీ. అయినా మా కుటుంబ విషయాలన్నీ ఇన్ని వివరాలూ అవీ మీకెందుకండీ. వాడు మా తమ్ముడయితే మీకేం? అన్నయితే మీకేం? నాకు పెళ్ళయితేనేం? కాకపోతే ఏం?

శైల: అమ్మ బాబోయ్... అలా అనకండి! ఉన్నదంతా దంతో వే ఉంది అయితే... నా కిప్పుడొకటి అర్ధమయింది. మీరు ఆయనకి అక్కే అయినా మీకింకా పెండ్లి కాలేదు. కాలేజీ చదువులు చదివి ఉద్యోగం చేస్తున్నారు

లలి : ఉద్యోగం ఇంకా చెయ్యడం లేదు. చెయ్యాలి

శైల : సరే అయితే. నేను మీతో మాట్లాడాల్సింది, మీరు ఆయనకి అక్కే అయినా, మా అమ్మ చెప్పిన చెల్లెలి క్వాలిఫికేషన్సు మీలో వున్నాయి. కాబట్టి నేను

ఇంటర్వ్యూ

మీతో ఆయన చెల్లెలితో మాట్లాడినట్లే మాట్లాడాలి అన్నమాట!

లలి : (అర్థం కానట్లు చూస్తుంది)

శైల : (అదేమీ పట్టించుకోకుండా గబగబా) హలో! నమస్కారమండీ! మీ రే కాలేజీలో చదివారు? మీ గ్రూపేమిటి? మీ కిప్పటి సినిమాలు నచ్చుతాయా? లేకపోతే పాతవా? ఎందుకు? నేటి సినిమా పాటల గురించి మీ అభిప్రాయమేమిటి? ఇప్పుడువచ్చే వచన సాహిత్యంలో ఎవరివి నచ్చుతాయి మీకు? మీ అభిమాన రచయిత్రి ఎవరు? ఎందుకు? మీరు ఉద్యోగం చెయ్యబోయేది ఎక్కడ? ఆ వూరి పేర చెబితే దాన్ని పొగుడుతాను.

లలి : (తనలో) పాపం- మెంటల్ కేసు కాబోలు!

శైల : (నవ్వుతూ) మీ చీర చాలా బావుందండీ. అసలా కట్టుకున్న తీరు బావుంది. మీకు నప్పింది చీర! కుంకుమ బొట్టు ఎంత బావుందో మీ మొహానికి! ఆఁ! వుండండి — చూడనివ్వండి సరిగా! మీరు సన్నంకాదు ... ఆఁ ... మరీ లావూ కాదు...చక్కగా వున్నారు. అసలిట్లా వుండే వాళ్ళంటేనే నాకిష్టం...

లలి : (కొంచెం సంతోషంగా) థాంక్సండీ!

శైల : అమ్మయ్య...అంతేనండీ ..నేను మాట్లాడాల్సినవన్నీ అయిపోయాయి నేను మీకు నచ్చానా?

లలి : చాలా నచ్చారు - (భుజంమీద చెయ్యివేస్తుంది)

శైల : థాంక్సండీ- చాలా థాంక్స్-

సావి : (నవ్వుతూ) లేవమ్మా - లలితా స్నానం చేద్దువుగానీ శైలా నవ్వు తయారవు లలిత స్నానం అయ్యాక - లలితని కాలేజీకిట తీసుకువెళ

శైల : సరేనమ్మా! అట్లాగే

(అందరూ నిష్క్రమణ)

(తెర)

నాలుగవ అంకం

(అదే గది. అదే అలంకరణ. సావి తమ్మ అక్కడ వున్న సోఫాలో కూచుని భాగవతం చదువుకుంటూ వుంటుంది)

సావి (చదువుతున్నదల్లా ఆపి) ఏమిటో .. పొద్దున్నగా వెళ్ళిన ఈయన అయిపు లేరు కాలేజీకని వెళ్ళిన శైలజా, లలితా కూడా ఇంకా లేదు వెర్రి పిల్లకి మాట్లాడ్డం కూడా దు అమ్మాయి ఏమనుకుంటోందో దీని గురించి. అక్కడికి వెళ్ళి ఏం చెప్తుందో గూడా! ఏడుకొండలవాడా! ఈ సంబంధమయినా కుదిరితే నీ కొండకొస్తాం (దణ్ణం పెడుతుంది) ఆడపిల్లను కన్నందుకు ఎన్ని పాట్లురా భగవంతుడా!

(విమల ప్రవేశం)

విమ : అత్తయ్యా! ఇక్కడున్నావా? పోయి భోంచేసి రారాదూ? కాసేపు పడుకో వచ్చు. పిల్లలంతా ఎప్పటికి వస్తారో నే మండలేను బాబూ అంత సేపు కని పెట్టుకుని పిల్లకి పెట్టి నేను తినేశా

సావి : ఏం తిండిలేనే ఎప్పుడూ తినే తిండేగా?


విమ : అయినా తప్పుతుందా ఏ పూట కాపూట వండుకోవాల్సిందే- తినాల్సిందే కదా?


సావి : నువ్వన్నదీ నిజమేలే! పిల్లేది- పడుకుందా?

విమ : ఆ పడుకుంది.

(ఇంతలో 'పోస్ట్' అన్న కేక వినబడుతుంది. విమల గబుక్కున లేచి బయటికి వెళ్తుంది. తిరిగి చేతిలో ఉత్తరంతో వస్తుంది)

సావి : ఎక్కణ్ణుంచే ఉత్తరం?








ఎల్లప్పుడు చురుకుగా ఎల్లప్పుడు చైతన్యంగా

మీ బిడ్డ పెరుగుతున్నప్పుడు, ఆ బిడ్డ నిరంతరం అదనంగా శక్తి వినియోగించడం జరుగుతుంది.

బూస్ట్‌ను పాలల్లో కలిపితే, రుచికరమైన మాల్ట్ చాకొలెట్ పానీయం తయారౌతుంది. అది మీ బిడ్డకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది. ఎందుచేతనంటే బూస్ట్, సంపూర్ణమైన మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారైనది.

మీ బిడ్డకు, శక్తినిచ్చే ఈ ఇంధనాన్ని ఇవ్వండి. అది మీ బిడ్డ రోజంతా, ప్రతీ రోజు కూడా చురుగ్గా, చైతన్యవంతంగా ఉండేటట్టు చేస్తుంది.



B 6022 Tel 2

చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం

బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రష్యన్ భాషలో ఆసియా, ఆఫ్రికా రచయితల రచనలు

ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని ఆధునిక రచయితల వచన రచనలు, నాటకాలు, కవితలను పదకొండు సంపుటాలుగ రష్యన్ భాషలోకి అనువదించి ప్రచురించేందుకు రెండు ప్రముఖ సోవియట్ ప్రచురణ సంస్థలు — ప్రగతి ప్రచురణాలయం, ఖుదొజె స్త్వెన్నియా లితరేచరా — గ్రంథాలను ఎంపిక చేశాయి. వలస పరాధీనతా సంకెళ్ళను ఛేదించుకొని, జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న ఆసియా, ఆఫ్రికా ప్రజల సాహిత్యాన్ని సోవియట్ యూనియన్ లోని విస్తృత పాఠకలోకానికి పరిచయం చేయడం, వివిధ దేశాల ప్రజల సహకారంతో సాంస్కృతిక పురోగతికి దోహదం చేయడం లక్ష్యంగా ఈ గ్రంథాల ప్రచురణ జరుగుతూ వుంది.

అనువాద గ్రంథాలను ఎంపిక చేసుకోవడంలో ఈ ప్రచురణ సంస్థలు రచనల సమకాలీనతను, ఉన్నత కళా విలువలను, మానవతా భావాన్నీ పరిగణనలోకి తీసుకున్నాయి.

తొలి రెండు సంపుటాలలో 1940-50 మధ్య కాలంలోని మధ్యప్రాచ్య, ఆఫ్రికా దక్షిణాది రచయితల గ్రంథాలు వున్నాయి. ఈ రెండు సంపుటాలు ప్రస్తుతం వెలువడ్డాయి. 1980 లో విడుదలయ్యే మూడవ సంపుటిలో బంగ్లాదేశ్, భారత్, శ్రీలంక ల్లాంటి ప్రాంతంలోని ఇతరదేశాలరచయితల నవలలు, కథలు వున్నాయి.

భారతీయ రచయితలు — భారతీయ రచయితలలో తకాజి శివశంకర్‌పిళ్ళై (మలయాళం), కృష్ణచందర్ (ఉర్దూ), ఇంకా పంజాబీ, హిందీ, బెంగాలీ రచయితలు. తమిళ రచయితలు ఖిలన్, టి. జానకిరామన్, జయకాంతన్ మున్నగువారి రచనలు ఉన్నవి.

ఇంటర్వ్యూ

విమ : అదే చూస్తున్నా... మామయ్యకి వచ్చింది... పెళ్ళివారి దగ్గర్నించి లాగ వుంది. విప్పి చదవనా ?

సావి : చదువు...ఫరవాలేదు లే...

విమ : (చదువుతుంది)

మహారాజశ్రీ హరిరావుగారికి,

నమస్కారములు. ఉభయకుశలోపరి. మీకీ ఉత్తరం ఎట్లా రాయడమో తెలియడంలేదు. అయినా విషయం రాయక తప్పడంలేదు. మా అబ్బాయి మేమిట్లా సంబంధాలు చూస్తూండగానే, మాతో చెప్పకుండానే — ప్రేమవివాహం చేసుకుని వాకిట్లోకి దిగాడు. అందుకని మా అమ్మాయిని ఇప్పుడు మీ ఇంటికి పంపడం లేదు మేమంతా ! విచిత్ర పరిస్థితిలో ఉన్నాము. నా స్థితిని మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తాను.

ఇట్లు,

సత్యనారాయణ.

సావి . అయ్యో ఎంతపని జరిగింది ! ఈయన మీ మామయ్య బాల్య స్నేహితుడు గదా— ఈ సంబంధం తప్పకుండా అవుతుం దనుకున్నాను ఇదీ తప్పిపోయింది పోనిలే ఏంచేస్తాం — మనకి ఆ గీత లేదు అనుకుందాం.

విమ : ఇంకా నయం, ఆయన పెద్ద మనిషి కాబట్టి ఉత్తరమైనా రాశాడు. రాయని వాళ్ళు ఎంత మంది ? అత్తయ్యా అసలుగానీ, నీ విచారం అట్లా వుంచు ... మరి పిల్లని పంపలేదన్నాడ గదా- ఈ అమ్మాయెవరు ? అది ఆలోచించవే ?

సావి : అవునేవ్ ! నిజమే ఇదెవత్తె ? మనింటికెందుకొచ్చినట్లు ? దీని నాటకం పాడుగాను, సుబ్బరంగా ఇంట్లో మకాం వేసింది. ఇదో ఎత్తుగడ కాదు కదా ? అదేదో పేపర్లో చదివాను. రకరకాలుగా ఇంట్లో కొస్తున్నారుట దొంగలు ! చూడు చూడు. ఇంట్లో వస్తువులన్నీ వున్నాయో లేదో. దాని సూట్ కేస్ తీసికెళ్ళిందా ?

విమ : అసలు నువ్వే- అడ్డమయిన వాళ్ళనీ లోపలికి రానిచ్చి మర్యాదల చేస్తావు. మనకే కాఫీకి గతిలేక ఛస్తుంటే ఒకపక్క వచ్చిన వాళ్ళందరికి కాఫీలు, ఫలహారాలు అందింపులు ! ఇల్లు గుల్ల చేస్తున్నావు.

సావి అనండే. అందరూ నన్నే అనండి. తేరగా దొరికానుగా, అనకేం చేస్తారు?

(అంతలో తలుపు దబదబ ఎవరో బాదుతున్న శబ్దం. విమల తలుపు తీయడానికి విసురుగా వెళ్తుంది.)

(శైలజ ఆయాసంతో ప్రవేశం- వెనకే విమల)

శైల : అమ్మా—అమ్మా- మోసం జరిగిపోయింది. ఆ లలిత మనింటికోసం రాలేదు. కాలేజీలో ఇంటర్వ్యూ కోసం వచ్చింది. పెళ్ళికొడుక్కి అక్కాకాదు-చెల్లెలూకాదు ! ఆ కాలేజీ లెక్చరర్ శ్రీహరిరావుగారు లేరూ ఆయన స్నేహితుడి కూతురుట ! వాళ్ళింటి కోసం వచ్చిందిట. వాళ్ళిల్లే అనుకొని మనింటికొచ్చిందిట. ఈ ఊరు రావడం ఇదే మొదలుట. పొరపాటు జరిగింది క్షమించమంది ఆయన కాలేజీ దగ్గర ఆ అమ్మాయిని వాళ్ళింటికి తీసికెళ్తాడు— తరవాత వచ్చి సామాన్లు తీసుకుంటుందిట.

సావి . తెలిసిందిలే సంగతంతా మాక్కూడా!

శైల : ఎట్లా తెలిసింది ?

విమ . వాళ్ళే ఉత్తరం రాశార్లే... అది సరేగాని, మరి ఆ శివకుమార్ తన అన్నో తమ్ముడో అంది!

శైల : అదా ? వాళ్ళ తమ్ముడి పేరు రఘు కుమార్‌ట ! మనం అడిగేది ఆ అబ్బాయి గురించే అనుకుందిట ! మనం 'ఆయన' 'ఆయన' అంటుంటే, ఆశ్చర్య పోయిందిట ! ఇంతకీ ఆ అబ్బాయి వయసు ఎంతో తెలుసా ? ఏడేళ్ళుట !

సావి, విమ : (నవ్వుతూ) బానేవుంది మొత్తానికి ! మంచి ఇంటర్వ్యూనే !

(అందరూ నవ్వుతుండగా – తెర)

(సమాప్తమ్)

న్యాయం నీకొకటి నాకొకటి

(18వ పేజీ తరువాయి)

వదులుకుని పై సంబంధం చేసుకుంటానికి ఎవరూ ఒప్పుకోలేదు. మీ నాన్న, మా అమ్మ తోబుట్టువులే అయినా, మీరు ఆస్తిపరులు కావటంచేత, ఎక్కడో దూరంగా కలకత్తాలో వుండటంచేత మనమధ్య రాకపోకలుతక్కువ. అయినా బ్యాంక్ ఆఫీసర్‌గా నా హోదా చూసి మామయ్య పాతికవేలు కట్నం యిస్తానన్నారు. డబ్బుకోసం కాకపోయినా, రక్త సంబంధం వదులుకోలేని అమ్మ—సుజాతను మర్చిపొమ్మని ప్రతిమాలాడింది. బుజ్జగించింది. నేను వినలేదు. ఆమె కోపంతో, బాధతో ఆవేశపడటంతో హార్ట్ ఎటాక్ వచ్చింది. మృత్యువు వెంట్రుకవాసిలో తప్పిపోయింది. ఇంటో అంతా నన్ను నేరస్థుణ్ణి చూసినట్టు చూశారు. నిజంగా ఆమె మరణిస్తే దానికి బాధ్యులెవరు? అప్పటికి తలవంచాను. ఎవరికీ యిష్టంలేని పెళ్లి చేసుకుని నేను బావుకునేదేమిటి అనుకున్నాను. నీతో పెళ్లయాక మనసు కుదుటపర్చుకున్నాను. నలరిలో విందుగా తిరగటం నేర్చుకున్నాను నీ కోసం. మన పెళ్లి అయిన ఏడాదికి సుజాతకు కూడా ఎవరో లెక్చరర్‌తో పెళ్లి అయింది. రవి అంటే సుజాత అన్నయ్య స్వయంగావచ్చి శుభలేఖ యిచ్చాడు. ఆడవాళ్ళు సంసార తాపత్రయంలో పడ్డాక గతాన్ని తేలికగా విస్మరిస్తారు. అందుకే యికనేను దిగులుపడనక్కర్లేదు. అయినా ఒంటరిగా కూర్చున్నప్పుడు, యివన్నీ గుర్తొస్తే బాధగా వుంటుంది, ఆమె జీవితాన్ని కళంకం చేసానని." భారంగా నిట్టూర్చాడు వాసు.

బొమ్మలా మౌనంగా కూర్చుండిపోయింది కృష్ణవేణి. వెలిసిపోయిన చిరునవ్వుతో అన్నాడు వాసు, "మాట్లాడవేం కృష్ణా! అంతా తెలిసాక అసహ్యించుకుంటున్నావు కదూ. యిన్నాళ్ళూ జరిగినదేదో జరిగిపోయింది యిక యిప్పుడేం చెయ్యాలా అని ఆలోచిస్తున్నావు కదూ! నువ్వు బి. ఎ. చదివావు. జీవితం ప్రక్కదారి పడితే సరిదిద్దుకోగల వివేకం, సంస్కారం నీకున్నాయి. జరిగినదంతా చెప్పాను. నీ నిర్ణయం ఎటువంటిదైనా, నాకు అభ్యంతరం వుండదు. జీవితంలో ఒకసారి ఓడిపోయాను మరోసారి కూడా దెబ్బతినవలసి వస్తే..." అతని నోటికి చెయ్యి అడ్డుపెట్టింది కృష్ణవేణి. "నా మనసేమిటో నా ఆలోచనలెలా వున్నాయో తెలుసుకోకుండా ఏంమాటలవి? నాకు పెళ్లికిముందే ఈ విషయం తెలిసివుంటే అత్తయ్యను ఒప్పించి మీ పెళ్లి నా చేతుల మీదుగా చేసేదాన్ని. నా దురదృష్టం ఏమిటోగానీ మనమధ్య అసలు బావా మరదళ్ళ కుండవలసిన చనువేలేదు. నాకు ఆరేళ్ళ వయసప్పుడు మిమ్మల్ని చూశాను. మళ్ళీ చూడటం మన పెళ్లిలోనే."

అతనికళ్ళలోకి సూటిగా చూస్తూ అంది, "యిదంతా తెలిసింతని మీకు దూరమవుతానని అనుకుంటే పొరపాటే. బావా, మీ మనసు మెత్తనిది సున్నితహృదయులు కనుకనే యింకా జరిగినది మర్చిపోలేక బాధపడుతున్నారు. పరిస్థితులు అనుకూలించి వుంటే మీ బాధ్యత మీరు నిర్వర్తించేవారు. మనం కాలానికి, పరిస్థితులకు బందీలం. నేను మీ స్థానంలో వుంటే ఎలా ప్రవర్తించి వుండేదాన్ని అని ప్రశ్నించుకుంటే దొరికిన జవాబు యిది." అతని తల ఒడిలోకి చేర్చుకుని మృదువుగా అంది కృష్ణవేణి, "యిక ఈ విషయం మర్చిపోండి. మనం చేయగలిగింది ఏదీ లేనప్పుడు బాధపడటం అనవసరం. ఆమెకూడా పెళ్లి చేసుకున్నది కదా! వివేకవంతులు దొరికినదానితో సంతృప్తిపడి, జీవితాన్ని అందంగా, ఆనందంగా మలుచుకుంటారు"

* * *

అది భారతీ నర్సింగ్‌హోమ్ కన్సల్టింగ్ రూమ్‌లో అడుగుపెట్టాడు వాసు. ఒక ప్రక్కగా టేబిల్ ముందుకూర్చుని, తలవంచి ఏదో పెద్దపుస్తకంలో బరబరా రాస్తున్నది ఒకనర్సు అతను అడిగాడు, "ప్లీజ్. నర్స్! డాక్టరుగారు లేరా?"

ఆమె తలఎత్తకనే చెప్పింది, "ఆపరేషన్ థియేటర్లో వున్నారు. పదినిమిషాలు వెయిట్ చెయ్యండి."

ఆ కంఠస్వరానికి ఉలిక్కిపడి ఆమెను పరికించి చూశాడు వాసు.

"సుజా, నువ్వా?"

ఆశ్చర్యంగా యిటు తిరిగి చూసింది సుజాత. "వాసూ!" ఆమె పెదిమలు విడివడలేదు. పెన్నుమూసి, పుస్తకంమీద పెట్టి యీవతలికి వచ్చింది. "చాలా కాలానికి కన్పించావు? ఇలా వచ్చావేమిటి? మీవాళ్ళు ఎవరైనా వున్నారా?"

చిరునవ్వు నవ్వుతున్న ఆమె వంకే చూస్తూ చెప్పాడు. "ఐదవ నెంబరు గదిలో కృష్ణవేణి అని. ఆమె నా భార్య"

"ఓ, మూడురోజుల్క్రిందటి డెలివరీ అయింది ఆమేనా! అమ్మాయి పుట్టింది. ఈరోజు డిశ్చార్జి అవబోతున్నారు కదూ. నేను నిన్నటివరకూ లీవ్‌లో వున్నాను. అందుకే యిప్పటివరకు తెలియదు ఆమె నీ మిసెస్ అని. లైఫ్‌లో సెటిల్ అయ్యావన్నమాట. కంగ్రాచ్యులేషన్స్" అదే చిరునవ్వు ఆమె పెదిమలపైన

"నా సంగతి సరే! నీవేమిటి యిక్కడున్నావు? నర్స్ ట్రెయినింగ్ ఎప్పుడయ్యావు? మీవారెక్కడ?" వాసు ప్రశ్నలకు ఆమె ముఖం కళతప్పింది "ఏం ప్రశ్న! డైవోర్సీని మీ ఆయన ఎక్కడ అని అడుగుతారా ఎవరైనా?"

షాక్ కొట్టినట్టు అదిరిపడ్డాడు వాసు. "ఏమిటనావు? డైవోర్సీనా!" అఘాతంలో పడ్డవాడిలా చూసాడు.


"నిజమే పెళ్ళయిన ఆర్నెల్లకే విడాకులు యిచ్చారు వారు నా గతం తెలిసి. ఆయన లెక్చరర్ వారి అభ్యుదయభావాలు కేవలం స్టూడెంట్స్‌కి లెక్చర్లు యివ్వటానికి మాత్రమే. నా బతుకులో తొణికిన విషాదం వారిని కదిలించలేదు" పేలవంగా నవ్వి అంది సుజాత. "ఒక స్నేహితురాలి సహాయంతో నర్స్ ట్రెయినింగ్ పూర్తిచేసి, ఇందులో చేరాను."

"ఎంత నష్టపోయావు జీవితంలో. ఇదంతా నావల్లే జరిగింది. అయినా యింత సంకుచితుడా అతను?" చటుక్కున కృష్ణవేణి ప్రవర్తన గుర్తువచ్చింది వాసుకు. "కృష్ణకు నాగురించి అంతాతెలుసు. నేనే చెప్పాను ఏమీ దాచకుండా అయినా ఆమె నాపై కోపగించుకోలేదు. నన్ను దూరం చెయ్యలేదు. ఈ యిద్దరికీ ఎంతతేడా!"

వాసు మాటలకు నవ్వింది సుజాత. ఆ నవ్వులో వెటకారం, బాధ, దుఃఖం, ఆవేశం—ఎన్నో మిళితమయ్యాయి.

"అవును చాలా తేడావుంది. ఎందుకో తెలుసా! అతను మగవాడు. ఆమె స్త్రీ. అంతే కాదు మనది పవిత్రభారత దేశం!"

ఫాల్కే 110వ జయంతి



భారతదేశంలో చలనచిత్ర నిర్మాణానికి నాంది పలికిన శ్రీ దాదా సాహెబ్ ఫాల్కేకి వర్ణచిత్రాలని తొలిసారిగా భారతదేశంలో ముద్రించిన ఘనత కూడా దక్కుతుంది.

1912లో ఆయన జర్మనీ వెళ్ళి, రంగుల చిత్రాలకవసరమైన అచ్చు యంత్రాలని తెచ్చి, దేశంలో వర్ణచిత్రాల ముద్రణకి అంకురార్పణ చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ ఆయన 110వ జయంతి.

ఫాల్కే పూర్తి పేరు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే. నాసిక్‌కి 18 మైళ్ళలో ఉన్న త్రయంబక్ ఆయన జన్మస్థలం. బొంబాయిలోని జె.జె. ఆర్ట్స్ స్కూల్లోనూ, బరోడాలోని కళాభవన్‌లోనూ ఆయన విద్యాభ్యాసం చేశారు.

1910వ సంవత్సరం డిసెంబరులో 'క్రీస్తు జననం' మూకీ చిత్రాన్ని చూసిన ఫాల్కేకి మన దేవతలను, మహాపురుషులైన వారి చరిత్రలను వెండితెర కెక్కించాలన్న తీవ్రమైన కోరిక కలిగింది. ఆయనకి చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ అభిమాన విషయాలు. నాటకాల కంపెనీలకు ఆయన ఎంతో నైపుణ్యంతో సీన్లు పెయింట్ చేసి యిచ్చేవారు. అందుకోసం విదేశీ మూకీ సినిమాలు చూస్తూ ఉండేవారు. అదే క్రమంగా ఆయనకి స్వదేశంలో చిత్రాలు నిర్మించాలన్న ఆసక్తికి దారి తీసింది. అందుకు సంబంధించిన పుస్తకాలను విదేశాల నుంచి తెప్పించుకుని చదివి, చిత్ర నిర్మాణంలోని మెలకువలని తెలుసుకుని, 1912లో 'రాజా హరిశ్చంద్ర' మూకీ చిత్రాన్ని నిర్మించి భారత చలనచిత్ర చరిత్రకి శ్రీకారం చుట్టారు ఫాల్కే.

విదేశాల్లో "భస్మాసుర"

ఫాల్కే 1913లో తమ మకాంని బొంబాయి నుంచి నాసిక్‌కి మార్చారు. 1914లో మోహినీ భస్మాసుర సావిత్రి–సత్యవాన్ మూకీ చిత్రాలని నిర్మించారు. వాటిని విదేశాల్లో ప్రదర్శించి ప్రముఖుల ప్రశంస లందుకున్నారు. వాటిలోని ఛాయాగ్రహణ నైపుణ్యం విదేశీయులని ఎంతగానో ఆకట్టుకుంది. ఫాల్కే అంతర్జాతీయ ఖ్యాతిని అందుకున్నారు. లండన్ ప్రదర్శకులు సావిత్రి–సత్యవాన్ చిత్రం 30 కాపీలను కొనుక్కున్నారంటే అది ఫాల్కే ప్రతిభా విశేషాలకు మచ్చుతునక.



ఈ ఏడాది దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన ప్రఖ్యాత నిర్మాత, ప్రముఖ దర్శకుడు అయిన షోరాబ్ మోడీ.

కుమార్తెకు శిక్షణ

కిరోసిన్ దీపం సహాయంతో డార్క్ రూంలో ఫిల్మ్‌ని తనిఖీ చెయ్యడం, చిల్లులు పొడవడం ఫాల్కే స్వయంగా చేసేవారు. అందువల్ల ఆయనకు ఒక సంవత్సరంపాటు తాత్కాలికంగా అంధత్వం వచ్చింది. అయినా చూపు మెరుగైన వెంటనే ఆయన తన పట్టుదలని విడనాడకుండా కృష్ణ జననం, లంకా దహనం, కాళియ మర్దనం మొదలైన చిత్రాలని నిర్మించారు. "కాళియ మర్దనం"లో నటించిన చిన్నారి మందాకిని బాయి భారతీయ తొలి బాలనటి. ఫాల్కే కుమార్తె కావడం మరొక విశేషం.

ఫాల్కే చిత్రాలలో ఫోటోగ్రఫీ ట్రిక్కులు ఎంతో బాగుండేవని అంతా మెచ్చుకునేవారు.

1918లో ఫాల్కే 'ది హిందుస్తాన్ సినిమా కంపెనీ'ని ఐదుగురు భాగస్వాములతో నాసిక్‌లో స్థాపించారు. మొత్తం 110 మూకీ చిత్రాలు, ముప్ఫయ్యారు నిడివి తక్కువ చిత్రాలు నిర్మించిన భారత చలనచిత్ర పితామహుడు ఆఖరి దశలో ఎన్నో కష్టాలనుభవించి చివరికి 16–2–1944న నాసిక్‌లో తమ అంతిమ శ్వాసను విడిచారు.

ఫాల్కే తనవారికంటూ ఏమీ మిగల్చలేదు కాని ఆయన కృషి, శ్రమఫలంగానే ఈనాడు భారత చలనచిత్ర పరిశ్రమ మూడు పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లుతూ లక్షలాది మందికి జీవనోపాధి కలిగిస్తున్నదనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

[మాస్టర్ రత్నమహేశ్వర్]

ఒకనాటి సాయంత్రం ఆఫీసునుంచి వచ్చి ఒంటరిగా గదిలో కూర్చొని, కాన్సంట్రేషన్‌గా వ్రాసుకొంటున్నాను.

ఉన్నట్టుండి తలుపు మీద ఎవరో మునివేళతో కొట్టిన శబ్దం వినిపించి, తల తిప్పి చూశాను. ఎదురుగా ఓ యువతి! మిలమిలలాడే ఆమె కాటుక కళ్ళు చూశాక నా దృష్టి మరోదిక్కుకు మరలలేదు. మంత్రం వేసినట్టు అలా చూస్తూండి పోయాను!

"నమస్తే" చిరునవ్వుతో ఒక అడుగు ముందుకు వేసింది.

నవ్వినప్పుడే చూడాలి ఆమె అందాన్ని.. ఆ నవ్వు సమ్మోహనాస్త్రంగా పనిచేస్తుంది ఎదుటివాళ్ళమీద.

"నమస్తే... నమస్తే" అన్నాను ఏదో మైకం నుంచి తేరుకున్నట్టు కలవరపడుతూ.

"నా పేరు నళిని..." అంటూ తన వివరాలు కూడా కొన్ని చెప్పింది.

నళిని మా మేడ క్రింది వాటాల్లో ఒక దానిలో ఉంటున్న విశాలమ్మ టీచరుగారి కూతురు... కాలేజీలో చదువుతోంది ... నేను ఈ యింట్లోకి అద్దెకువచ్చి పిండా నాలుగు రోజులు కూడా కాలేదు ... అదీ కాకుండా నేను నా ఆలోచనలు తప్పించి ఎదుటివాళ్ళ గురించి అంతగా పట్టించుకోను.

"మీరు మేడమెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు మిమ్మల్ని చూస్తూనే ఉన్నాను..." అంది.

"అలాగా!... రండి... కూర్చోండి..." అన్నాను వేరే కుర్చీ చూపించి.

"కూర్చోటానికేం లెండి.. వెళ్ళిపోతాను ...ఇంతకూ మీరిప్పుడు రాస్తున్నది కథా, నవలా?"

ఆమె మాటలకు ఆశ్చర్యపోయాను తనకు నచ్చిన ఓ పుస్తకం తీసుకొని, "రేపు మా యింటికి 'టీ' తీసుకోవటానికి రావాలి మీరు. నామాటే మా అమ్మగారి మాటాను" అనిచెప్పి వెళ్ళిపోయింది.

* * *


ఆఫీసునుంచి ముందు నా గదికి వచ్చి, టాయ్‌లెట్ అయి, మామూలుగానే, నళిని వాళ్ళ యింటికి వెళ్ళాను ఆ సాయంత్రం. ఖాళీగా ఉన్నాయి అక్కడే గడపటం అలవాటైంది ఈ మధ్య.

వాళ్ళలో పంకి అడుగు పెట్టేసరికి, ముందు గదిలో ఓ అపరిచితవ్యక్తి కనిపించాడు. అతన్ని గురించి ఊహించుకుంటూ వెళ్ళి మరోకుర్చీలో కూర్చున్నాను.

ఈలోగ లోపలినుంచి నళిని కాఫీతెచ్చి, 'మీరు వచ్చారా' అంటూ తిరిగి వెనక్కి వెళ్ళి నాకూ కాఫీ తీసుకొచ్చింది.

"ఇతను మా బావండీ! పేరు రమణ కావి, ఇప్పుడు ఆడవ మాటలే ఏజ మయ్యాయి.

నేను నళినిని మనస్ఫూర్తిగా ప్రేమించాను. ఆమె మనసులోనూ నాకు అనుకూలమైన భావాలు ఉన్నట్టు తెలుస్తోంది. అవే లేకపోతే నా గదికి వచ్చి గంటల తరబడి కూర్చుని కబుర్లు చెబుతుందా? నా వెంట సినిమాలకనీ, షికార్లకనీ తిరుగుతుందా? మా అనుబంధం పట్ల విశాలమ్మగారూ సుముఖంగానే కనిపిస్తున్నారు. లేకపోతే మా కనువుకు చూపి కూతుర్ని పంపించేది కాదా, నన్ను ప్రోత్సహించేది కాదా? మా యిద్దరి పెళ్ళి విషయం డైరెక్ట్‌గా నేను కదిలించుకోవడం కంటే మా తల్లిదండ్రులను పిలిపించి వాళ్ళతో 'మంచం' అనిపిస్తే హుందాతనంగా ఉంటుందని పించి- వివరంగా ఉత్తరం వ్రాశాను. నేనే



ఆనందం, తృప్తితో వస్తేను మీకు. ఎంతో మంది కన్నెలను పెళ్ళి చూపులు వెళ్ళి చూశారు. ఎంతసేపూ మీ గురించి మీరు ఆలోచించుకొన్నారేగాని వాళ్ళలో ఒక్కర్ని కూడా అవునని అనలేక పోయారు. చివరికి నేను నచ్చానన్నారు. నా కంటే కూడా నా కాటుక కళ్ళు, నవ్వు అమితంగా నచ్చాయి అన్నారు. దీనిబట్టి అర్థమయ్యేది మీకు కావలసింది బాహ్యాపరమైన అందం మాత్రమే. మీరనలేని ఎక్కడనో ధ్వనించే ఆత్మ సౌందర్యం మాట వట్టి బూటకం అన్న మాట.

తర్వాత మీరు నన్ను సినిమాలకు రమ్మన్నారు నేను కాదనకుండానే వచ్చాను. చిన్నతనం నుంచీ మా మమ్మీ నాకు ఎంతో స్వేచ్ఛ ఇచ్చింది దాంతో పాటు నా హద్దులేమిటో కూడా నాకు నేర్పింది. నేను మీతో కొంచెం సోషల్‌గా ఉండేసరికి- ఆ చనువును వేరేగా అర్థం చేసుకొని నన్ను ప్రేమిస్తున్నాను అంటూ మీ అభిప్రాయం ప్రకటించారు. అప్పుడే నా అభిప్రాయమేమిటి అని ఎదుటివాళ్ళు చెప్పేవరకు అడగలేదు. మీమీదగల గౌరవం కొద్దీ నిర్మొహమాటంగా నా భావం చెప్పలేక పోయాను. 'మౌనం అంగీకారం' అన్న సెంటిమెంట్‌కు లొంగి- నాతో పెళ్ళి జరిపించమని మీ పెద్దవాళ్ళకు చెప్పినప్పుడు నాకు నచ్చలేదు మీ పద్ధతి. మా బావ రమణ మీకు భిన్నమైన వ్యక్తి. మీ అంతటి హోదాగల ఉద్యోగం అతడికి లేదు. మీలా రచనల పేరుతో ప్రచారం అమ్ముకోవటమూ అతడికి చేతకాదు ఏది లేకపోయినా మా

నేను రచనలు చేస్తానని అప్పుడే ఈమెకు ఎలా తెలిసింది ?

"నాకు తెలుసులెండి ... మీరు కథలు రాస్తారు ... పేరు మురళి ... మీ మిగతా వివరాలు కావాలన్నా చెప్పేస్తాను" అంది పెద్ద జ్యోతిష్కురాలిలా ఫోజుపెట్టి.

సమాధానానికి బదులు నవ్వుగవ్వి ఊరుకున్నాను.

"ఇదుగోండి...ఆ మధ్య పత్రికలో వచ్చిన మీ ఫోటో. ప్రొద్దున వెచ్చాల పొట్లంతో వచ్చింది" అంటూ ఓ నలిగిన కాగితాన్ని నా టేబిలుమీద పెట్టింది.

ఆ కాగితంలో కొంతకాలం క్రితం పత్రికవాళ్ళు వేసిన నా ఫోటో — వివరాలు ఉన్నాయ్.

నా ఫోటోకు పట్టిన దుర్గతికి కించిత్ విచారపడి, 'ఇదన్నమాట సంగతి' అన్నాను.

"మీ రచనలు చాలా చదివానండీ. పత్రికలో సీరియల్‌గా వచ్చింది చూడండి, 'బ్రతుకుపంజరం' అనవల చాలా వాస్తవంగా ఉందండీ. ఇకముందు కూడా మీరు అలాంటి రచనలే చెయ్యండి. మా అమ్మగారు కూడా మీ రచనలు చదువుతారు. ఆమె కూడా మీ అభిమాన పాఠకురాలేనండీ!" అంటూ చాలా కలుపుగోలుగా మాట్లాడింది.

ఏదో కొంచెం చెయ్యితిరిగిన రచయితనను కొంటే, నా కేసులకపోలు ఇవ్వగలిస్థితిలో ఉంది ఈమె! దీన్నిబట్టి నళినికి సాహిత్య జిజ్ఞాస బాగానే ఉన్నట్టు తోస్తోంది. ఇటువంటి వాళ్ళతో పరిచయం అవసరమే కాకుండా అవశ్యంకూడా.

"అలాగ! మీరిచ్చిన సలహాకు కృతజ్ఞతలండీ" అన్నాను.

తర్వాత నాతో ఆ మాటా, ఈ మాట మాట్లాడి నా పుస్తకాల షెల్ఫులోంచి గుంటూరులో ఉద్యోగం చేస్తున్నాడు" అంటూ పరిచయం చేసింది.

మర్యాదపూర్వక అభివాదాలయ్యాక — నేను రచయితనని తెలిసి సంతోషం వ్యక్తం చేశాడు.

తర్వాత అతడి మరికొన్ని వివరాలు తెలిశాయి. చేస్తున్నది చిడుగు బోదుగు లేని గుమాస్తాగిరి. నాకంటే ఆర్థికంగా చింతో వెనకబడి వున్నట్టు అతడి వాలకమే చెబుతోంది. ఉద్యోగపరంగా తీసుకొంటే, నాది పెద్ద రేంక్. డబ్బు కొరత అనేది నేను పుట్టి బుద్ధెరిగాక ఎరుగను.

దాని కూడా ఆతణ్ణి పట్టించుకోకుండా ఫ్రీగా మూవ్ అవుతూ నాతోనే మాట్లాడటం మొదలు పెట్టింది.

* * *

"ఏ పిల్లా నచ్చదు నీకు ఈ జన్మలో. ఒకతేమో నలుపంటావ్, ఒకతేమో తెలుపు అంటావ్, ఓతి చదువుకోలేదంటావ్, ఓతి చదువుకున్నా నిన్ను అర్థం చేసుకోలేదంటావ్. ఎందుకిలా మా ప్రాణాలుతీస్తావ్? నీ కెలాంటి పిల్లయితే నచ్చుతుందో ఆ భగవంతుడికే తెలియాలిరా. అసలీ డొంక తిరుగుడు ఎందుకుకాని, నువ్వెవరినైనా ప్రేమించావేమో అది చెప్పు కాని కట్నం లేకపోయినా, మన కులం కాకపోయినా దాన్ని మా కోడలిగా తెచ్చుకుంటాం..." ఇవి ప్రతిసారీ మా వూరు వెళ్ళినప్పుడు మా నాన్న అనే మాటలు. ఆయన అభిప్రాయపడుతున్నట్టు ఇంతకుముందు జరగలేదు మావూరు వెళ్ళి వచ్చాను. ఈ ఘటన నళినికి చెప్పాను.

* * *

మూడు రోజులు ఆఫీసు పనిమీద హైదరాబాద్ వెళ్ళి తిరిగి వచ్చాను. వస్తూ క్రింది వాటాలో చూస్తే నళిని వాళ్ళుండే భాగం తాళం పెట్టివుంది 'ఊరు వెళ్ళి వుంటారులే' అనుకొని, అమ్మానాన్న వచ్చేది రేపేనన్న సంగతి గుర్తు వచ్చి— ఇల్లంతా నీటుగా సర్ది వుంచాలని త్వర త్వరగా గదికెళ్ళాను.

తలుపు తీసి చూస్తే — క్రింద ఓ కవరు కనిపించింది. ఎవరో కిటికీలోంచి లోపలికి విసిరేసినట్టుంది.

'ఎవరు రాసి వుంటారా' అని ఆత్రుతగా దాన్ని విప్పి చూస్తే—

"మురళి గారికి,

ఈ ఉత్తరం మీలో అలజడిని రేకెత్తిస్తుంది. నాకు కావలసిందీ అదే. ఎంత రచయితలైనా విజ్ఞాన జాలు గుర్తించాలన్నదే నా తపన

మురళిగారూ! మీ మనస్తత్వం నాకు బాగా తెలుసు. మీరు పట్టి స్వార్థపరులు. వ్యక్తిగతంగా మీరు సాధించిన ఘనకార్యాలు, చేసిన పనులు— అన్నీ నాకు చెప్పారు. వాటినిబట్టి మిమ్మల్ని అలా అంచనా వేయగలిగాను.

మీ తల్లిదండ్రులు మిమ్మల్నొక ఇంటివాడిగా చూడాలని ఎంత మనసుపడుతున్నా కాదంటూనే వచ్చారు ఇంతకాలం. వాళ్ళ భావాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే భావ అంటే నేను ఇష్టపడుతున్నాను. నా అభిప్రాయాన్ని అమ్మకు చెప్పాను ఆవిడ నా మాటను వివ్వడా కాదనదు నేను ఆర్థికంగా లేనివాళ్ళం కాబట్టి, మా బావ కోరిక ప్రకారం మా వివాహం రేపు గుంటూరు రిజిస్ట్రార్ ఆఫీసులో జరగటానికి ఏర్పాట్లైనాయ్.

నావల్లేమైనా తప్పుజరిగివుంటే, నా మాటలు మీ మనస్సును నొప్పించి వుంటే క్షమించండి. నలుగురికీ చెప్పేముందుకీ ముందుమీరు ఆచరించగలిగి వుండాలి. అప్పుడే మీరు రచయితగానే కాకుండా— సంపూర్ణవ్యక్తిగా గుర్తింపబడతారు

మా వివాహాన్ని మీరు ఆమోదించకపోవచ్చు. నా పెళ్ళికి రాకపోవచ్చు కానీ, మా పెళ్ళి అయ్యాక మీ ఆశీర్వాదంకోసం మేం తప్పకుండా వస్తాం.

ఇట్లు, మీ హితైషి
నళిని"

ఆ ఉత్తరం చదివినాక భూమిఅంతా గుండ్రంగా తిరుగుతున్నట్లనిపించింది. 'ఆడది అంటే ఏమిటో, ఆమె కోరుకొనేది ఏమిటో అంతుచిక్కని విషయం రా బడుద్దాయ్' అంటూ నాలోని రచయిత వెన్నుమీద చరిచాడు.

అందిన వస్తువును పోగొట్టుకున్నట్లు ఫీలవుతూ మంచంమీద కూలబడ్డాను.

రేపు అమ్మ నాన్న వస్తారు. జరిగింది వాళ్ళకు ఏమని చెప్పాలి ? ఆ పెద్దలను ఎలా సమాధానపరచాలి ? అవమాన జ్వాలలో రగులుతున్నా ఆలోచించక తప్పటంలేదు నా మనసుకు. ●

త్వరలో! జీవిత గమ్యం సీరియల్!

ధర్మపథం

ఉపవాస ప్రయోజనం

ఆహారం ఏమీ తీసుకోకుండా నిరాహారిగా ఉండడం ఉపవాసమని యిప్పుడు బాగా వాడుకలోకి వచ్చిన అర్థం. కాని దానికి నిజమైన అర్థం అది కాదు. వాసం అంటే నివాసం. 'ఉప' అనే ఉపసర్గకు ఎన్నో అర్థాలున్నవి. ఆత్మలో నివసించడం ఉపవాసం. అంటే ఆత్మానుసంధానం చెయ్యడమన్న మాట! జీవాత్మను పరమాత్మలో సంధానం చేసే పద్ధతి ననుసరించే ఉపవాసానికి ఆహారం తీసుకోకుండా ఉండడమనే అర్థం వచ్చింది.

మానవుని మనస్సులో ఎన్నో కోరికలు కలుగుతాయి. అవి ఇంద్రియాలను అనుసరించినవే! ఆయా ఇంద్రియాలకు సంబంధించిన విషయాలపై అభిలాష లేకుండా ఉన్నప్పుడు మనస్సు నిర్మలంగా ఉంటుంది. అది ఏకాగ్రమై ఉంటుంది. ఏకాగ్రమైన ఆ మనస్సును ఆత్మయందు నిలపడం కోసం నిరాహార పద్ధతి కొంత ఉపయోగపడుతుంది. ఇంద్రియ విషయాల నుండి ఇంద్రియాలను మళ్ళించి స్వాధీనంలో ఉంచుకోవాలంటే వాటిని కొంతవరకూ శుష్కింపజేయాలి. క్రూర మృగాలను స్వాధీనం చేసుకుని, తమ చెప్పు చేతలలో ఉంచుకోడానికి — మొదట వాటిని పట్టుకొన్న తర్వాత తిండి పెట్టక బలహీనాలనుగా చేస్తారు. అప్పుడవి చెప్పినట్లు వింటాయి. మన ఇంద్రియాలు కూడా అట్లాంటివే! వాటిని వాటి విషయాల నుండి మళ్ళించినట్లయితే వాటివల్ల మనస్సులో ఏటువంటి కోరికా పుట్టదు. కోరికలేని మనస్సు చంచలం కాకుండా వుండి మనం చెప్పినట్లు వింటుంది. అప్పుడు దానిని, అసలు వస్తువైన ఆత్మపైన లగ్నం చెయ్యడం సాధ్యపడుతుంది. సంకల్పాలే మనస్సుకు ఆహారం. ఆ సంకల్పాలు లేకుంటే అది శుష్కించి స్వాధీనంలోనికి వస్తుంది.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కబీర్ – కొడ్నూర్

ఉపన్యాసాలు, రచనల ద్వారా స్త్రీలను పరోక్షంగానే ఉద్ధరించేబదులు, రాజకీయాల్లో ప్రవేశించి ఆ పనేదో డైరెక్టరుగానే చేయవచ్చు కదా?

అబ్బే, అప్పుడెలా కుదురుతుంది? నన్ను నేను ఉద్ధరించుకోడానికే టైము సరిపోదు!

ఎన్ ఎస్ ఎన్ ర్. గోపాల

సెన్సారుబోర్డు మెంబరుగా ఎన్నో సినిమాలు చూస్తుండే మీకు, ఆరుద్రగారితో వోడ్యూయెట్ పాడాలనే కోరిక ఎప్పుడూ కల్గలేదా?

కలక్కేం? ఎన్. టి. ఆర్., జయప్రదలకి వేటూరి పాటా, చక్రవర్తి సంగీతం జోడించి మజా కల్గిస్తూంటే, ఎప్పుడూ అనుకుంటూంటాను ఆహా నేను . . . కాని వాస్తవం నెత్తిన వో మొట్టికాయ వేసి కళ్ళు తెరిపిస్తూంది! తీరేనా యీ కోరికా, విషాద గీతం ఆలపింప చేయడానికి వాత్సల్య కవి కృష్ణశాస్త్రి లేరు కదా అని వూరుకుంటూ ఉంటాను!

ఎ ఎన్ ఆర్. – మిట పల్లి

నేటి రాజకీయనాయకులపై మీఅభిప్రాయం?

అవకాశవాదానికి సజీవ ఉదాహరణలుగా నిలబడుతున్నారు.

ఆహారం తీసుకోనని ఏ బాహ్యోపవాసం మానసికోపవాసానికి సహాయ పడుతుందనే అభిప్రాయంతోనే ఉపవాసాలు ఏర్పడ్డాయి. మనస్సును నిగ్రహించే శక్తి కలవారికి బాహ్యోపవాసాలతో పని లేదని శ్రీ రమణ మహర్షుల అభిప్రాయం. అందువల్ల ఆశ్రమంలోని అందరికీ ఉదయం ప్రార్థనానంతరం ఇడ్లీ, కాఫీ తీసుకోవడం, మధ్యాహ్న భోజనం వగైరాలు జరుగుతాయి. మానసికోపవాసం చేసి, మనస్సును స్థిరంగా నిలుపలేనప్పుడు బాహ్యంగా జరిగే ఉపవాసం వల్ల ప్రయోజనం లేదని వారి అభిప్రాయం.

ఉపవాస తత్వాన్ని అర్థం చేసుకోలేక– ఆడంబరం కోసం ఉపవాసాలు చేసి, వాటి వల్ల ఏర్పడిన బలహీనతవల్ల కోపతాపాలకు గురి అయినవారిని ఎందరినో చూస్తున్నాం.

ఉపవాసం ఉండి, యాగాలు, అభిషేకాలు, పూజలు మున్నగునవి జరపకూడదని కాదు. అది రెండవ పక్షం. మానసికోపవాసం చెయ్యలేని వారికి చిత్తశుద్ధి కోసం అవి యేర్పడినవి. వాటి మూలంగా చిత్తశుద్ధిని కలిగించుకోవాలి. అలా కలిగించుకోలేని పక్షంలో వాటివల్ల– ఆశించిన ప్రయోజనం కలుగదు.

బులుసు వేంకటరమణయ్య

ప్రభాకర్ – జనగామ

పచ్చగా బ్రతుకుతుంటే వోర్వలేరు. అదే దుర్భర స్థితిలో ఉంటే ఆదుకోందుకు ముందు వెనుకాడతారు ఎందుచేత?

మానవసహజమైన ఈర్ష్య, అసూయలచేత, అదే జంతు ప్రపంచంలో చూడండి. కలిసి కట్టుగా బ్రతకడం, సహజ పద్ధతి! అందుకే అప్పుడప్పుడూ అంటూ ఉంటారు, మనిషికంటేజంతువు నయం అని.

వి. దయానంద్ - జహుసాన్ గారు

గుప్పెడు మనసు చిత్రంలో సుజాత పాత్రలో మిమ్మల్నిచూసుకొని తెగమురిశామంటే నమ్మండి.

అయ్యో పాపం! నిన్న మొన్నటిదాకా నాలాంటి మనిషి ఉందని శ్రీ బాలచందర్ గారికి తెలియనేలేదు. చూశారా వాస్తవం కంటే వూహకి ఎంత శక్తి ఉందో?!

జి ఎన్. - హైదరాబాదు

ఒప్పించడానికేది మంచి మార్గం?

మాటలు బెటర్ బ్రదర్, తన్నులకంటె!

ఎస్ వి ఆర్. – హైదరాబాదు

దరిద్రానికి పట్టంకట్టడమేనా సోషలిజమ్ అంటే?

గొప్పదరిద్రం, గొప్ప ఐశ్వర్యం కూడా ఎవరు చెప్పినమాటవినవురావుగారూ! అంచేత అటూయిటూ కానివాళ్ళనే యీ సోషలిజాలూ, కమ్యూనిజాలూ మధ్య పెడుతూ ఉంటాయి.

వి. యు. వి - ఎమ్మిగనూరు

లోకంలో గల శక్తులన్నిటిలో గొప్పది ఏది?

ఆలోచించగల మెదడు.

ఆర్. బి. ఎస్. – గుడివాడ

మీ జీవితంలో ఎదురైన సంఘటన మనసులో ఉండిపోయిందేమన్నా ఉందా?

ఆ— రెండున్నాయి. ఒకటి, నా మనవడి వచ్చి రాని మాట— రెండు, రంగ నాపై వేసిన దావా!! ప్రస్తుతానికివే.

జి వి ఆర్. - విశాఖపట్నం

వాళ్ళకు తెలిస్తే మా పెళ్ళికి అంగీకరించరని భయంగా ఉంది. పెద్దవాళ్ళు ఒప్పుకోకపోతే ఏం చేయాలి?

రాగల బ్రిడ్జి ఎలా దాటడం అని ఇప్పుడా ఆలోచించడం? సంపాదన ఉండి— భార్యను పోషించ కలననుకున్న ధైర్యం ఉంటే— అమ్మాయికి నిజంగా ఇష్టం ఉండి మైనరు కాకుండా ఉంటే— హాయిగా పెళ్ళిచేసుకోండి. [పిరికిదైతే రేపు వాళ్ళ వాళ్ళు మా అమ్మాయిని ఎత్తుకుపోయాడని కేసు బనాయిస్తే— ఏడుస్తూ అవునంటే మీ పని గోవిందా!!]

ఆర్. బి. ఎస్. - గుడివాడ

ఇంట్లో పనులతో సతమతమవుతూ సంసారంలో స్త్రీ బాధపడుతుంది. దానికి మీరిచ్చే సానుభూతి ఎటువంటిది?

సంసారం అన్నాక కష్టసుఖాలు తప్పవు. అవి భర్త పంచుకుంటూ ఉంటే— బాధ అనిపించదు. సుఖం ఎక్కువా, బాధ తక్కువా అయినట్టుంటుంది. అంచేత సతమతమయిపోకుండా భర్తలు కాస్త కనిపెట్టాలి.

ప్రశ్నావళి

డి జె ఆర్ — సికింద్రాబాద్

తెలివికి నిదర్శనం ఏమిటి ?

విమర్శను సహృదయంతో పరిశీలించుకోవడం— అవసరమైతే మార్చుకోవడం— మొదటి మెట్టు.

డి ఎన్. ఆర్. — గంపలగూడెం

నా స్నేహితుడు బి. కాం. పాసయ్యాడు. నిరుద్యోగి వ్యాపారం చేశాడు కలిసిరాలేదు.

ఎక్కడో ఒకచోట — ప్రారంభించాలి— పని కోర్టు దగ్గర స్టాంపులమ్మినా, పోస్టాఫీసు దగ్గర ఉత్తరాలు రాసి పెట్టినా తప్పులేదు ఆత్మవిశ్వాసంతో ముందుకే చూడాలి ఏ పనీ తక్కువ అనుకోకూడదు. వినలేదా ఓ పిట్ట కథ — దారే పోయే ఓ బిచ్చకత్తుడి కాలికి నాడా తగిలిందట— కాలుతో లోపలికి తన్నేట్ట అది చూసిన ఓ తెలివైనవాడు తీసి, శుభ్రంగా తలగుడ్డతో పాలిష్ చేసి ఓ చెట్టు కింద కూర్చున్నాట్ట కాస్సేపటికి ఓ జట్కావాడు పరుగున పోతుంటే, నా దగ్గర నాడా ఉంది కొంటావా? అని బేరం చేశాడు. గుర్రం నడవలేకపోతుంటే బండివాడు ఆత్రంగా దాన్ని అర్ధ రూపాయికి కొన్నాట్ట! ఆడర్ధ రూపాయిపెట్టి— అదే వ్యాపారి లక్షణం. బుద్ధిమంతుడి లక్షణం.

వేణి — విజయవాడ

ఏ సర్టిఫికేటు చిత్రాలు పెద్దలకే కాని ఆ చిత్రాలోని ఎబ్బెట్టుగా ఉండే సెక్స్ దృశ్యాలు కళ్ళకు కట్టినట్లుగా పత్రికల్లోను, రోడ్ల మీద పోస్టర్లలోను చూపిస్తున్నారు ఒహూతా ఈ బొమ్మలు పిల్లల్ని చూడవునా ?

తొలగించిన దృశ్యాలు పబ్లిసిటీకి ఘనంగా వాడుకొంటూ ఉంటారు— వ్యాపారమే ప్రధానం అయినవాళ్ళు. ఇలాంటి జుగుప్సాకరమయిన పోస్టర్లకు సహితం పోలీసు పర్మిషన్ కావాలి అసభ్యకరమైన పోస్టర్లపై మహిళలే దాడి ప్రారంభించాలి నాటిలో పరువు తీసేది వాళ్ళనే కాబట్టి. కలిసికట్టుగా మహిళలు వీటిని పోలీసు అధికారుల దృష్టికీ, వినకపోతే మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవాలి. ఇవేకాదు అసహ్యంగా ఉంటున్న మలయాళ చిత్రాల తెలుగు పేర్లని కూడా ఓ పట్టు పట్టండి. శిరోజాలంకరణలూ, వంటల పోటీలూ, అందాల పోటీలూ శుద్ధ దండుగ పసివాళ్ళ మనస్సులు కలుషితం చేస్తున్న ఈ ప్రచార సాధనాల్పై మహిళలు— తమ శక్తి చూపడం — చాలా అవసరం.

జి వి. వి. — విజయవాడ

అవకాశం రావాలే గాని — నేనూ విూలాగా...

అయ్యా మూర్తిగారూ, అవకాశాలు అని లేబుల్ అంటించి రావు! మీకు తెలుసోతెలియదో!

హైదరాబాదు నోట్‌బుక్

నమూనా శాసనసభ :

దేశంలో జరుగుతున్న సంఘటన వల్ల ప్రజలకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నదేమోనని భావం కలుగుతూంది. ఇలాటి భావం యువజనులకు కలుగరాదు. ప్రజాస్వామ్యంపట్ల యువజనులకు విశ్వాసం కలిగించడానికి కళా సాహితి నమూనా విధాన సభను ప్రశంసించక తప్పదు. మార్చి 28న జరిగిన ఈ నమూనా విధాన సభ కార్యక్రమంలో ఇరవై కళాశాలల వరద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లం సాంబశివరావు ప్రారంభిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ పని తలపెట్టినా, లాభాలు అందరికీ ఉపయోగపడేలా ఉండాలని, భవిష్యత్తులో ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత నేటి యువకులపై ఉన్నదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాస్త్ర విధాన సభ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. శర్మ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించదలచామని కళాసమితి అధ్యక్షుడు శ్రీ కపిల లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారికి సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి డాక్టర్ అంతటి నరసింహం యోగ్యతా పత్రాలు ఇచ్చారు.

నమూనా విధానసభ చూస్తున్నప్పుడు నాకు చిన్నవాడు ఫైరెక్స్ మెథడ్ రీడర్సులో చదివిన ఒక కథ జ్ఞాపకం వచ్చింది. ఒక అరబ్ వ్యాపారస్తుడు విదేశాలకు పోతూ, తన దగ్గర ఉన్న బంగారు నాణాలు ఒక జాడీలో వేసి, ఆలివ్ పండ్లు కూడా దానిలో పెట్టి ఒక మిత్రునికి భద్రపరచమని అప్పగిస్తాడు. అతను తిరిగి వచ్చి ఆ జాడీ తీసుకుపోయి, ఇంటికి వెళ్ళి చూసుకొంటాడు. బంగారు నాణాలు లేవు. పళ్ళు మాత్రమున్నాయి. కాజీ దగ్గర ఫిర్యాదు చేస్తాడు. కాజీ విచారణ చేస్తాడు. [illegible] జాడీ తీయలేదు. దానిలో ఏముందో నాకు తెలియదు. ఉన్నదున్నట్టుగా అప్పగించానని అన్నాడు మిత్రుడు. అతను దీనిలో బంగారు నాణాలు ఉన్నాయని ఈ ప్రభోపే అన్నాడు వ్యాపారస్తుడు. కాజీకి ఏమీ పాలుపోలేదు. విషయం ఊరంతా వ్యాపించింది. ఒక సాయంకాలం కాజీ వాహ్యాళి వెళ్తాడు. ఒక చోట పిల్లలు దొంగాట ఆడుకుంటున్నారు. కాజీ ఉత్సాహంతో చూశాడు, తనకేసు ఆటే అది. ఒక పిల్ల వచ్చాడు. కాజీగా వ్యవహరిస్తున్న పిల్లవాడు దిండితుని, అభియోగిని విచారిస్తున్నాడు. ఏమిటిది? ఇదే పండ్ల జాడీ ఇచ్చావన్నావుగదా. ఆలివ్ పండ్లు చెడిపోకుండా ఎంత కాలం ఉంటాయి? నీవు జాడీ మూత తీశావు. బంగారు నాణాలు అపహరించి, పాత పండ్లు పారేసి కొత్త పండ్లు నింపావు అని ఆ బాల కాజీ ఒక పండు నోటిలో వేసుకుని, అక్కడున్న వారికి కొన్ని ఇచ్చాడు. పండు చాలా కొంగొత్త అని తీర్పు చెప్పాడు. కాజీ ఆ తీర్పును అంది పుచ్చుకున్నాడు. ఆ పిల్లవాడిని అభినందించాడు. మరునాడు తన న్యాయస్థానంలో అదే విధంగా చేశాడు. సత్యం బయట పడింది. ఆ విధంగా మన నాయకులకు ఈ నమూనా విధాన సభ కను విప్పు కాగలదని నమ్ముతున్నాను.

సరోజినీ నాయుడు విగ్రహం :

భారత కోకిల, స్వాతంత్ర్య సమరసేనానులలో ఒకరయిన శ్రీమతి సరోజినీనాయుడుకు జన్మస్థలంలో, హైదరాబాదు నగరం నడిబొడ్డున, స్మారకచిహ్నం ఏర్పడడం గర్వకారణం. ఆమె జన్మించిన అబిడ్‌రోడ్డులోని సరోజినీనాయుడు హాస్టల్ పక్కన వున్న ఇంటిని స్మారకమ్యూజియంగా చేస్తున్నారు. ఈ ఇంటిని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఫిబ్రవరి 14వ తేదీన జాతికి అంకితం చేశారు. సరోజినీనాయుడు శతజయంత్యుత్సవం సమాప్తి సూచకంగా జరిగిన సభలో ఈ అంకితోత్సవం జరిగింది. సరోజినీనాయుడు గాంధీజీ ద్వారా ప్రజాసేవకురాలుగా పేరుపొందినదని, ఆమెకు ఒక విధంగా ఉత్తర ప్రదేశ్ గవర్నర్ కావడంలో తాను పాలుపంచుకున్నానని అయన అన్నారు. ప్రారంభంలో ఆయన సరోజినీనాయుడు బస్సులు [illegible] పూలమాలలు వేసి వందనం అర్పించారు. ఉన్నారు

సంఘం అధ్యక్షుడు, మాజీ గవర్నర్ మీరా అక్బర్ అలీఖాన్, సరోజినీనాయుడు హైదరాబాద్‌లో జన్మించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమన్నారు. తరంవారికి ఆమె త్యాగనిర్ణయాలు తెలుపడానికి సంవత్సరం పాటు ఉత్సవం జరిపామని ఆయన అన్నారు. మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ఈ స్మారకమ్యూజియం వచ్చే తరాల వారికి మార్గదర్శకంగాను, ప్రేరకంగాను ఉంటుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి మాసూమాబేగం నగరంలో శ్రీమతి సరోజినీనాయుడు పేరుతో ఎన్నో సంస్థలున్నవని, కాని, శాశ్వత స్మారకం ఏర్పడడం గొప్పదని అన్నారు. తన కుటుంబం పట్ల ఆమెకు అపార ప్రేమ వుండేదని, తనను ఆమె అక్కా! అని పిలిచేవారని మాసూమా బేగం తెలిపారు. ఈ సందర్భంలో ప్రముఖ రచయిత శ్రీ కె. ఎ. అబ్బాస్ శ్రీమతి నాయుడుపై రచించిన సరోజినీ నాయుడు, అనే గ్రంథాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. శత జయంత్యుత్సవ సంఘం కార్యదర్శి డా. ఎం. చట్టోపాధ్యాయ వందన సమర్పణ చేశారు. కుమారి శ్రీమతి అరవిందా ప్రసాద్ మహాకవి రాష్ట్ర గానం చేశారు. 'హమ్ ఏ ముల్క్ కో ఖరీ నాహి' [సరోజినీదేవి, నిన్ను మరువడం నిన్నటికీ సాధ్యం కాదు] అని ఆయన గానం చేశారు.

ఉపముఖ్యమంత్రి :

ధరలు తగ్గక ముఖం చిట్లించాడని నాయకుడు అంటా అంటున్నారే, మరి సంఘదారు ఏమి మాపాయయమ్ముతుందో అన్నారు ఒకరు. ముఖం మారి పోలేదు. అంతా చరిత్రలో ఒక స్వామకుంది. ఉపముఖ్యమంత్రి ముఖం, సింహం ఏకం. మనుష్యుని ముఖము కదా అని పోలే తినకుండి అన్నారు మరొకరు.



విజయవాడలో జరిగిన 1980 విగ్నవిజన్‌లో "ఒకరి కొరకు ఒకరు" దంపతుల పోటీలో విజేతలయిన భార్యాభర్తలు, మధ్యనున్నది ప్రథమబహుమతి పొందిన శ్రీ కె. వి రావు - సుచరితల జంట. ద్వితీయ బహుమతి పొందిన శ్రీ వీరరాఘవయ్య చౌదరి శ్రీమతి [illegible] జంట. (కుడిపక్కన) మూడవ బహుమతి పొందిన డా|| గంది సంపత్ కుమార్ గంది రాజకుమారి జంటలను చూడవచ్చును.

అవీ...ఇవీ...అన్నీ

శ్రీ తులసీ రామాయణం

తులసీదాస విరచిత రామచరిత మ్యాన్ హిందూ స్థానీ వారికి భక్తిగ్రంథం, సాహిత్య వికాస గ్రంథం కూడా. దానిని తెనుగులో వచనగ్రంథంగా శ్రీ మిట్ట పల్లి ఆదినారాయణ శ్రీ కరుణశ్రీ పర్యవేక్షణలో చాలా సరళంగా,మృదువైన స్టైలిలో చేశారు. 480పుటలు గల యీ బవుండు అట్టపుస్తకం ధరకూడా సరసంగా ఉన్నది, 12 రూపాయిలు. దీనిలో మూడు త్రివర్ణ చిత్రాలుకూడా విడిగా ఆర్టు కాగితం మీద వేసినవి ఉన్నాయి—మంచిగెటప్.దీనిని శ్రీ మిట్టపల్లి ఆది నారాయణ అండు సన్సు,తులసీనికేతన్,సంగడిగుంట, గుంటూరు—3 వారు ప్రచురించారు.

"సాహితి"

నూజివీడు సాహితీ సమితి ప్రథమ వార్షిక సంచికను శ్రీ దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రికి అంకితం చేశారు. ఇందులో సర్వశ్రీ దుర్గా నంద్, ఎర్రోజు మాధవాచార్యులు, అత్రి వెంకటరమణ, శాంతిప్రియ, సవ్యశ్రీ, ఎమ్వియల్ మున్నగువారల రచనలున్నాయి. వెల : 5 రూపాయలు. కావాలనుకున్నవారు సాహితీ సమితి,నూజివీడు [కృష్ణాజిల్లా]కి వ్రాయవచ్చును.

ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

సీరియల్

కాంచన గంగ సీరియల్‌లోని కొన్ని వాక్యాలు మా దృష్టికి మచ్చు తునకల్లా కన్పిస్తున్నాయి. డబ్బు సంపాదించి నమ్మకున్నవార్నుద్ధరించాలని చదువుకునే వారూ, డబ్బుల్తో చదువును కొనేవారూ రెండు రకాలవారూ ఉన్నారక్కడ. నేటి చదువులను ఈ వాక్యం రామబాణంలా కొట్టేస్తుంది. పోతే ఇంకొక వాక్యం—మనుషులు ఇతరులను గురించికావలసినంత మాట్లాడగలరుకానీ, వారిమనసులను మానవత్వంతో అర్థం చేసుకోలేరు. ఇది నూటికి నూరు కాదు,నూట యాభైపాళ్లు వాస్తవం. ఇటువంటి పచ్చి నిజాలను మేము పదేపదే అంగీకరిస్తాము.

ఆరవీటి లక్ష్మినారాయణ [జమ్మలమడుగు]

• • •


నటి రతీదేవి ముఖచిత్రంతో వెలువడిన4.4.80 నాటి ఆంధ్రసచిత్రవారపత్రికలో సరికొత్త సీరియల్ నవల కాంచనగంగ ప్రారంభంలో ఒక మాదిరిగాఉంది. ముందుముందు ఉత్సాహపరచగల దని ఆశిస్తున్నాము.


క్రిందటి వారమే ముగింపబడిన సీరియల్ దిగిరావి వ్వర్గాలు ముగింపు మాకు చాలాబాగానచ్చినది. రచయితలకు మా అభినందనలు.

పి. నరేంద్ర, ప్రసాద్ [ఖర్గపూర్]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

[illegible]


SARASWATA NIKETANAM
NO
VETAPALEM



ఆనందప్రదమైన రోజులు తిరిగి వచ్చేయి...
నలుగురూ కలిసి
ఆనందించే సమయము ఇదే !
Thums Up
Thums Up
థమ్స్ అప్
కోలాయొక్క ఉల్లాసము
తాజాదనమునకు